

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 18-9-2025 పేజీలు : 27


# గ్లోబల్ హబ్‌గా భారత్...

●విశాఖలో సీఐఐ సమ్మిట్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు, ●మరో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ హాజరు




2వ పేజీలో

●జీసీసీ బిజినెస్ సమ్మిట్ లో పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం ●జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారబోతున్నాయి●ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉంది

●2028 నాటికి మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది ●2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం ●వచ్చే నెలలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుంది.

# వికసిత్ భారత్‌కు జీఎస్టీ సంస్కరణలు

● ప్రజల పై భారం తగ్గించడమే ధ్యేయం
● జీఎస్టీ అవగాహన సదస్సులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా

6వ పేజీలో







## జైపూర్ కార్పొరేషన్ ను సందర్శించిన కార్పొరేటర్లు

6వ పేజీలో

# ప్లాన్లు నిల్..కలెక్షన్స్ ఫుల్..!

●జీవీఎంసీ జోన్2 ఏసిపి కనుసన్నల్లోనే అక్రమాల జాతర..!
●టీపీఓ అండదండలతో భారీ కమర్షియల్..! ●అవినీతి ఆరోపణలు ఉన్న ఏసీపీ మళ్ళీ జోన్ టూ లో పట్టం..?
●జీవీఎంసీ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ విధులు
●టౌన్ ప్లానింగ్ సెక్రటరీ లే కలెక్షన్ కింగ్
●రాజకీయ పలుకుబడి తో అధికారులు బరితెగింపు ●లక్షల్లో అవినీతి సంపాదన!
● ఏసీబీ దృష్టి సారిస్తే వెలుగు చూడనున్న అక్రమాలు





2వ పేజీలో

# గ్లోబల్ హబ్‌గా భారత్..

- 19-24 మధ్య రాజకీయ పాలనా కారణాల వల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయింది.
- డబల్ ఇంజిన్ సర్కార్ డబల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుంది
- పీపీపీ విధానంలో ప్రాజెక్టుల అభివృద్ధి
- విశాఖకు గూగుల్ డేటా సెంటర్

**మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి**

ఏపీలో ఒక బాధ్యతా యుతమైన ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.విశాఖలో సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ కు కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. సీఐఐ నివేదికను సీఎం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ విడుదల చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విభజన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇబ్బందులను అధిగమించామని అన్నారు. 2019-24 మధ్య రాజకీయ పరిస్థితులు, పాలనా కారణాల వల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏపీలో ఒక రెస్పాన్సిబుల్ ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారని .. దేశానికి ఆయన పెద్ద ఆస్తి అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉందని అన్నారు. 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని స్పష్టం చేశారు. ఏపీ కూడా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారి శ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటంతో పాటు ..రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను,ఆలోచనలను ప్రోత్సహిస్తామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం..**

పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని సీఎం అన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందని అన్నారు. వచ్చే ఆగస్టుకు భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధంఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని అన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని, విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు.

**విశాఖలో గూగుల్ సెంటర్ ఏర్పాటు...**

వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

**అదే వికసిత్ భారత్..**

140 కోట్ల మంది భారతీయులతో వికసిత్ భారత్ కోసం సంకల్పం చేశామని పేర్కొన్నారు.మహిళలు, యువత, పేదలు, రైతులు వికసిత్ భారత్ కు నాలుగు స్తంభాలు వంటి వారిని తెలిపారు.మహిళల కోసం ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన అమలు చేస్తోందన్నారు.గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్, ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు చేసి చికిత్స అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.దేశ వ్యాప్తంగా 5 కోట్ల మందికి ఇప్పటి వరకూ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు.ఆరోగ్య వంతమైన బిడ్డలు పుడ్తేనే దేశం ఆరోగ్యం గా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

**పేదరికం లేని సమాజం నిర్మాణానికే ప్రధాని వికసిత్ భారత్ ..**
**సీఎం చంద్రబాబు నాయుడు**

పేదరికం లేని సమాజం నిర్మాణానికే ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ రూపోందించారని చెప్పారు.ఆరోగ్య వంతమైన మహిళలే కుటుంబానికి పునాదని,ఆ లక్ష్యంతోనే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వెల్తీ హెల్తీ హ్యాపీ సొసైటీగా ఆంధ్రప్రదేశ్ మారాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం విశాఖ నగరమని పేర్కొన్నారు.త్వరలోనే గూగుల్ లాంటి సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. టెక్నాలజీ హబ్ గా అత్యుత్తమ నగరంగా విశాఖ తయారవుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య పరీక్షలు ప్రతీ మహిళా చేయించుకోవాలని, తద్వారా వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని,చక్కెర,నూనె,ఉప్పు తగ్గించమని వైద్య నిపుణులు చెబుతున్నారని,ఒక్కోవ్యక్తీ 750 మిల్లీ లీటర్ల లీటరు నూనె ,300 గ్రాముల చక్కెర, 150 గ్రాముల సాల్ట్ వినియోగిస్తే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.ఈ మూడింటినీ సరైన మోతాదులో మాత్రమే వాడితే ఆరోగ్యం మన సొంతం అవుతుందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాయన్నారు.కేవలం ప్రజారోగ్యం కోసం రూ.20 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో పెట్టింది యూనివర్సల్ హెల్త్ కార్డు ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ రూ.2.5 లక్షల భీమా అందిస్తున్నామని వెల్లడించారు.పేద వాళ్లందరికీ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స లభిస్తుందన్నారు.రాష్ట్రీయ పోషణా మాసంలో భాగంగా థీమ్స్ లో భాగంగా ఊబకాయం నియంత్రణ, బ్రెస్ట్ ఫీడింగ్ లాంటి కార్యక్రమాలు అంగన్వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషణపై తల్లితో పాటు తండ్రులనూ ఆహ్వానించి సమాచారం ఇస్తున్నామని,సంజీవని ద్వారా టెక్నాలజీ వినియోగించి వైద్య సేవలు అందించేలా పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయ్యిందన్నారు.ఐదు కోట్ల మందికి ఆరోగ్య రికార్డులు తయారు చేస్తున్నామని చెప్పారు.

# ప్లాన్లు నిల్..కలెక్షన్స్ ఫుల్..!

**మధురవాడ:సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్**

మధురవాడ జీవీఎంసీ జోన్ టూ లో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది. నిబంధనల కు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తుంటే అడిగే నాథుడు కరువయ్యాడు. అధికారులు నిర్మాణదారులతో లాలూచీ పడటం తో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు ఏడా పెడా పెరిగిపోతున్నాయి. సంబందిత అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు.లంచాలకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. జీవీఎంసీ జోన్ టూ లో టౌన్ ప్లానింగ్ లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని బవంతలులైతే,రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్ లు కట్టే వారితో పాటు ప్లాన్లు లేకుండా నిర్మించే వాళ్ళు ఇక్కడ ఎక్కువగా వున్నారు.ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు మత్తులో జీవీఎంసీ నియమ నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ భవన నిర్మాణ దారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్,టిపిఓ జీవీఎంసీ ఆదాయానికి స్వయంగా గండి కొడుతున్నారు.ఉన్నతాధికారులు,రాజకీయ పార్టీల సహకారంతో వీరు మరింత రెచ్చిపోతున్నారు.వీరు ఆడిందే ఆట, పాడిందే పాట గా మారింది .పరిస్థితి. జోన్ టూ లో ప్రస్తుతం వీరి హవా నడుస్తోంది.ఎవరిని లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులు నింపుకుంటున్నారు. బయటకు అడుగుపెడితే జేబులు నిండందే వెనక్కి తిరిగి వెళ్లే వ్యక్తులు కాదని వీరి పై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

వీరి అవినీతి అక్రమాలకు జోన్ వన్ అడ్డాగా మారింది. రెసిడెన్షియల్ ప్లాన్లు మంజూరు చేసి కమర్షియల్ గా కడుతున్న అక్రమ నిర్మాణ భవన యజమానుల దగ్గర లక్షల్లో లంచాలు మింగేస్తున్నారు. తిరిగి ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతూ మరింత నగదును డిమాండ్ చేస్తున్నారు.వీరి భారిన పడిన పలువురు భాదితులు తమకు జరిగిన అన్యాయం పై ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో వున్నారు.జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో భారీగా అవినీతి నడుస్తున్న జీవీఎంసీ కమిషనర్ దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అవినీతి రహితం అని చెబుతుంటే, మరోపక్క అధికారులు దానికి భిన్నం గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఏసీపీ,టిపిఓ వ్యవహారం చూస్తుంటే ముఖ్యమంత్రి మంత్రి ఆదేశాలకే తూట్లు పొడుస్తున్నట్లు కనిపిస్తుంది.కంచె చేను మేసిందన్న చందంగా తయారైంది ఇక్కడ అధికారుల తీరు. ఎవరికి సరిగా సమాధానం చెప్పరు.తమ వద్దకు వచ్చే ప్రజలను చులకన భావనతో చుస్తూ,వారిని కించపరిచే విధంగా పరుష పదజాలంతోఅమర్యాధగా మాట్లాడం వీరికి పరిపాటిగా మారిపోయింది.ఎవరైతే మాకేంటి అన్నట్లుగా వీరు వ్యవహరిస్తున్నారు.మరోపక్క తాము చేయవలిసిన అడ్డగోలు పనులన్నీ చల్లగా చక్కబెట్టేస్తున్నారు.జోన్ టూ లో ఇంత జరుగుతున్నా ఏ ఒక్క ఉన్నతాధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు.పైగా వారిద్దరికి మద్దతుగా మాట్లాడుతూ వారు చేసే అడ్డమైన పనులకు వంత పాడుతున్నారు.ఇప్పటికే విశాఖ నగరంలో ఎక్కువగా అవినీతి జరిగేది జోన్ టూ లో మాత్రమేనని మీడియాలో వరుస కథనాలు కూడా వస్తున్నాయు.ఏ స్థాయిలో,ఎంతమేరకు అవినీతి పేరుకు పోయిందనే విషయం సంబంధిత అధికారుల దృష్టికి వచ్చిన చర్యలు మాత్రం చేపట్టలేదు. ఇప్పటికైనా జివిఎంసి కమిషనర్ ఆరోపణలు ఎదుర్కొంటున్న జోన్ టూ అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**డిమార్ట్ పక్కన అక్రమ నిర్మాణానికి టిపిఓ అండదండలు?**

ఎటువంటి టీడీఆర్,ప్లానింగ్ లేకుండా దర్జాగా అదనపు అంతస్తు కట్టుకోడానికి జీవీఎంసీ జోన్ టూ టౌన్ ప్లానింగ్ పూర్తిగా సహకరిచినట్లు తెలుస్తోంది. ఆ అక్రమ నిర్మాణానికి ప్లానింగ్ లేదు అంటూ దర్జాగా ఏసీపీ వివరణ ఇచ్చారు. నెల రోజులు గా కడుతున్న వదిలేసి,ఏమి తెలియనట్లు నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము అని అసిస్టెంట్ సిటీ ప్లానర్ చెప్పడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.వాస్తవానికి మధురవాడ లో అక్రమ అనధికార అదనపు అంతస్తుల నిర్మాణాలతో జోన్ టూ టౌన్ ప్లానింగ్ కి కాసుల వర్షం కురుపిస్తున్నాయి.మీడియాలో కథనాలు వస్తే నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటూన్నాము అంటూ తప్పించు కొనే ప్రయత్నం ఈనాటిది కాదు.జోన్ టూ లో టౌన్ ప్లానింగ్ లో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగిన ఏసిపి స్థాయి అధికారి ఇలాంటి వివరణ ఇవ్వడం ఇక్కడ ఆనవాయితీగా మారింది.ఇప్పటికే పదుల సంఖ్యలో నోటీసులు జారీ చేసిన ఘనత జోన్ టూ సిటీ ప్లానింగ్ కె ఉంది.ఇప్పటి వరకు ఒక్క చర్యలు తీసుకొనే పాపం లేదు.

**ఏసీబీ దృష్టి పెడితే అధికారుల అవినీతి వెలుగులోకి**

అవినీతి నిరోధక శాఖ అధికారులు జోన్ టూ టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో అనేకసార్లు తనిఖీలు చేశారు.కోకొల్లలు గా అవినీతి జరిగినట్లు అనేక మార్లు నివేదికలు ఇచ్చారు.కొందరు అధికారుల పై చర్యలు చేపట్టారు.అయిన జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మారడం లేదు.చివరకి ఏసీబీ అధికారులకే సవాల్ విసురుతూ తమ పని చాప కింద నీరు లాగా కనిచేస్తున్నారు.ప్రస్తుతం మధురవాడ లో అక్రమ నిర్మాణాల జోరుతో అధికారులకు కాసుల వర్షం కురుస్తుంది.ప్రతి పనికిరేట్ ఫిక్స్ చేస్తూ దోపిడికి తెగబడుతున్నారని బహిరంగంగా స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర స్థాయిలో ఇక్కడ అధికారల అవినీతి పనితీరు పై దృష్టి సరిస్తే అనేక అవినీతి బాగోతలు వెలుగు చూసే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

## స్వస్థ్ నారీ-సశక్త పరివార్ అభియాన్ ప్రారంభంభించిన ప్రధాని

**విశాఖ సిటీ, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మధ్యప్రదేశ్ నుంచి స్వస్థ్ నారీ-సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు,ప్రధాని మోదీ సందేశాన్ని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు, అధికారులతో కలిసి విశాఖలో హాజరయై వీక్షించారు. ఈ సందర్బంగా మోడీ మాట్లాడుతూ నిజాంపాలన నుంచి హైదరాబాద్ కు సెప్టెంబరు 17న విమోచన దినమని ఉద్ఘాటించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, యువత, పేదలు, రైతులు వికసిత్ భారత్ కు నాలుగు స్తంభాలుగా నిలుస్తారని తెలిపారు.140 కోట్ల మంది భారతీయులతో వికసిత్ భారత్ కోసం సంకల్పం చేశామన్నారు. శత్రు దేశం చేస్తున్న అణు బెదిరింపులకు భారత్ భయపడదన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పామన్నారు. మహిళల కోసం ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన అమలు చేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు చేసి చికిత్స అందించాలని నిర్ణయం చేశామన్నారు. దేశ వ్యాప్తంగా 5 కోట్ల మందికి ఇప్పటి వరకూ స్క్రీనింగ్ పరీక్షలు జరిగాయి. ఆరోగ్య వంతమైన బిడ్డలు పుడ్తేనే దేశం ఆరోగ్యం గా ఉంటుందని ప్రధాని అన్నారు.




## ఏపీఐఐసి భూములను పరిశీలించిన ఎన్.యువరాజ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**మాకవరపాలెం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామంలో ఉన్న 737 సర్వే నంబర్లు గల ఏపీఐఐసి ప్రభుత్వ భూములను బుధవారం పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తో కలిసి పరిశీలించారు. ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న 290 ఎకరాలకు సంబంధించిన భూములు మరియు 737 సర్వే నంబర్ లో ఉన్న 400 ఎకరాల భూమి మ్యాపును పరిశీలించారు. అనంతరం మాకవరపాలెం నుంచి ఎలమంచిలి నియోజకవర్గం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎమ్ఎస్ఎమ్ఇ)పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఏపీఐసీసీ భూముల్లో భారీ పారిశ్రామిక కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కంపెనీలకు సరిపడేంత వాటర్ సోర్స్ కూడా ఈ ప్రాంతంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం రైతులకు సంబంధించిన జిరాయితీ భూములు ఏవైతే ఏపీఐఐసీ రికార్డులో నమోదయి ఉన్నాయో వాటిని నెల రోజుల్లో తొలగించి రైతుల పేరున ఆన్లైన్ చేయాలని ఆయ న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.విరమణ, జోనల్ మేనేజర్ ఎపిఐఐసి నరసింహం, తహసీల్దారు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సేవలు ఆదర్శనీయం : జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** విరాట్ విశ్వకర్మ వెనుకబడిన తరగతుల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయ మని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి అన్నారు. బుధవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాయింట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. ప్రధానంగా కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప కంచరీ తదితర వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేలా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా పేరుగాంచిన విరాట్ విశ్వకర్మను పూజించడం ద్వారా ప్రజలు విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని వివరించారు. విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ



వై.సత్యనారాయణ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కె.శ్రీదేవి, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు, కలక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, సూపరింటెండెంట్లు, పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో 8 ఏళ్ల తర్వాత దొరికినా నిందితుడు



**రావికమతం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** గంజాయి కేసులో నిందితుడు 8 ఏళ్ల తర్వాత తమ సిబ్బందికి పట్టుపట్టారని కొత్తకోట సిఐ జి. కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. రావికమతం కొత్తకోట పోలీస్ స్టేషన్లో 2017 సంవత్సరంలో గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి నాలుగు కేసుల్లో నిందితుడైన కాకినాడ కు చెందిన కొరపకాల కుమారస్వామి నివాస స్థలాలు మారుతూ తమ నుంచి తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి హైదరాబాద్ భవాని నగర్ లో పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న కుమారస్వామిని తమ సిబ్బంది అదుపులోకి తీసుకొని ఇక్కడ తీసుకొచ్చారని చెప్పారు. తక్షణం అతనిని రిమాండ్ కు తరలించమన్నారు.

## వరి పంటకు అగ్గి తెగులు..!

**- పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారిణి కాంతమ్మ**

**దేవరాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని వరి పంటలో అగ్గి తెగులు(ఆకుల పై ఎరుపు చుట్టుతో మధ్యలో తెల్ల మచ్చలు) కనిపిస్తున్నాయి. నివారణకు ట్రైసైక్లోజోల్ 100-120 గ్రా, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని ఏవో ఎల్. వై. కాంతమ్మ తెలిపారు. సంతతోటలో వరి పొలాలను ఆమె పరిశీలించారు. పొటాషియం లోపం వలన వరి ఆకులకు ఎలాంటి సమస్య వస్తుందన్నారు. పొటాష్ 15-20 కేజీలు లేదా మల్టీ-కె 1 కేజీ 1 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులందరూ వ్యవసాయ అధికారులు చెప్పిన సూచనలు సలహాలు తప్పక పాటించాలని ఆమె కోరారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.



# మహిళలకు అందుబాటులో వైద్యం

**- ఎమ్మెల్యే సుందరపు**



**మునగపాక, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన శిబిరం లో పాల్గొన్న ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రభుత్వం ఆస్పటల్ లో17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకురక్తపోటు

**మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగండి అభియాన్లో చేరండి!**

మధుమేహం,పోషణ అభియాన్ నోటి క్యాన్సర్,ఈట్ రైట్ (సరైన ఆహారం తీసుకోవాలి) వి.రొమ్ము క్యాన్సర్, తల్లి బిడ్డ సేవలుగర్భాశయ క్యాన్సర్.వయోవృద్ధుల కిడ్నీ. ఆరోగ్య పరీక్షలు మండలంలో ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజయకుమార్ సూచించారు ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ విమలగిరి,నాగలక్ష్మి, సిహెచ్ఓ దేవకాంత, సూపర్వైజర్ నాగేశ్వరరావు, సర్పంచ్ దిమ్మల అప్పారావు,ఆశా వర్కర్లు కూటమి నాయకులు టెక్కలి పరశురాం, ఏవి సత్యనారాయణ, ఎల్లపు భాస్కరరావు, ఆడారి శ్రీకాంత్, మొల్లేటి ఆనంద్,కాండ్రేగుల పరదేశి రావు, సుందరపు ధనలక్ష్మి ,తదిరులు పాల్గొన్నారు

# సహజీవనం చేస్తున్న వ్యక్తి చేతిలో హతమైన మహిళ

**- మహిళ కుటుంబ సభ్యులు తమను సంప్రదించాలని పరవాడ పోలీసుల విజ్ఞప్తి**



**పరవాడ ,సెప్టెంబరు 17, మేజర్‌న్యూస్:** ఒక వ్యక్తితో సహజీవనం చేస్తున్న మహిళను అతి దారుణంగా హింసించి చంపిన సంఘటన పరవాడ మండలంలో గల జాలరిపేట లో బుధవారం జరిగింది. సహజీవనం చేస్తున్న వ్యక్తి చేతిలో హత్య గావించ బడిన మహిళ ను లక్ష్మి గా గుర్తించగా, వయసు సుమారు 45 సం॥లు, తెలకల కులానికి చెందినది అని చెబుతున్నారు. ఈమె స్వంత వూరు ఆముదాలవలస లేదా పాలకొండ పరిసర ప్రాంతంగా తెలియుచున్నదనీ తెలిపారు. ఈమె పూర్తి వివరాలు సహజీవనం చేస్తున్న వ్యక్తి తెలపకపోవడంతో ఈమె కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం పరవాడ పోలీసులు ప్రకటన చేశారు. ఈమె వివరాలు, స్వస్థలం, కుటుంబ సభ్యులు లేదా ఇతర సంబంధిత వివరాలు తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో కానీ పరవాడ సీఐ ఫోన్ నెంబర్ (9440796038) కు గానీ తెలియపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహిళను హింసించి చంపిన అనుమానితుడు స్థానిక పోలీసులు అదుపులో ఉన్నాడు. హత్య జరిగిన ప్రదేశంలో సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రత్యేక క్లూస్ టీం హత్యకు గల కారణాలను ఉపయోగించిన వస్తువులను సేకరించారు. మృతదాహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## వసతిగృహాలను పరిశుభ్రంగా నిర్వహించాలి : జిల్లా జడ్జి భవిత



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాలను సంబంధిత సంక్షేమాధికారులు పరిశుభ్రంగా నిర్వహించాలని జిల్లా జడ్జి ఎ.భవిత ఆదేశించారు. నెల్లిమర్ల పట్టణం లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిబా పూలే మత్స్యకార బాలుర పాఠశాల వసతి గృహాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, మెనూ అమలుపై ఆరాతీశారు. కార్యక్రమంలో భోగాపురం సిఐ రామకృష్ణ, తహసీల్దార్ శ్రీకాంత్, మండల పరిషత్ కార్యాలయ ఏఓ సుదర్శనం పాల్గొన్నారు.

## 19న ఎంప్లాయిస్ గ్రీవెన్స్

### జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి



**విజయనగరం, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యలపై ఈ గ్రీవెన్స్‌లో ధరఖాస్తులను అందజేయవచ్చునని సూచించారు. ఇకనుంచీ ప్రతీనెలా 3వ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామ తీర్థంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక హెూమాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి, సంక్షేమం శాంతి సౌభాగ్యాలు కలగాలని రామస్వామిని ప్రార్థించారు. ప్రాంతీయ అభివృఅభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగేందుకు ప్రజల అశీస్సులు, దేవుని దీవెనలు తోడ్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు, జనసేన నాయకులు లోకం ప్రసాద్ చనమల్లు వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు, ఎంఎం నాయుడు, కరుమజ్జి గోవిందరావు పాల్గొన్నారు.

## రామభద్రపురంలో ఆటో కార్మికుల ఆటో బంద్




**రాంబద్రపురం, మేజర్ న్యూస్ :** సాలూరు జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఫ్రీ బస్సుల కారణంగా రోడ్డును పడ్డ ఆటో డ్రైవర్స్‌కు ప్రత్యామ్నాయం కల్పించి 25000 ఇవ్వాలని జీవో నెంబర్ 21, ఈ చలానా, ఆర్టీవో వేధింపులు, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బలస. శ్రీను డిమాండ్ చేశారు. నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక సొంత ఉపాధితో బతుకుతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వ విధానాలు కారణంగా వాళ్ల బ్రతుకులు మరింత ధుర్భరంగా మారనున్నాయన్నారు. కేరళ తరహాలో ఆటో కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వమే అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేష్, కె.సంజీవ్, ఎస్.గంగయ్య, కె.వెంకటరమణ, సోములు, ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు.

# వ్యర్థాలతో సముద్రానికి అనర్థం

– సముద్రం తీరంలో ప్లాస్టిక్ వినియోగం వలన జీవరాసులకు ముప్పు – చింతపల్లి సాగర్ తీరంలో అవగాహన కల్పించిన ఇంకోసిస్ శాస్త్రవేత్త సునీత



**పూసపాటిరేగ, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రంలో విచ్చలవిడిగా వినియోగించడం వలన సకల జీవకోటి రాశులకు ముప్పు తప్పదని ఇంకోసిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్ సెంటర్) శాస్త్రవేత్త డాక్టర్ పి సునీత అన్నారు. మండలంలోని చింతపల్లి సాగర్ తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలవడం వలన కలిగే అనర్థాలను మెరైన్ పోలీసులు, మత్స్య శాఖ అధికారి సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని శాస్త్రవేత్త డాక్టర్ సునీత బుధవారం నిర్వహించారు. ముందుగా శాస్త్రవేత్త సునీత గ్రామస్తులతో పాటు మెరైన్, మత్స్యశాఖ అధికారి సిబ్బందితో కలిసి సముద్ర తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వ్యర్థాలు వలన కలిగే అనర్థాలపై మత్స్యకారులకు అవగాహన శాస్త్రవేత్త సునీత కల్పించారు. గ్రామాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటారో,, మత్స్యకారులు సముద్ర తీరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పర్యాటకులు సాగర్ తీరానికి వచ్చేటప్పుడు ప్లాస్టిక్ సంచులతో పాటు ప్లాస్టిక్ డ్రింక్ బాటిల్ వంటివి తీసుకువచ్చి సాగర గర్భంలో కలిపి వేయడం వలన సముద్రంలో ఉన్న అనంత కోటి జీవరాసులకు ఎంతో ముప్పు వాటిల్లుతోందని ఫలితంగా మత్స్య సంపద కూడా తరిగిపోయే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ శ్రీనివాస్, ఎఫ్డిఓ ఎ .శ్రీనివాస్, సర్పంచు బర్రి మురలి, మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్పన్న, వివిఫ్‌ఏ లలిత, సాగర్ మిత్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీయం సహాయ నిధి రూ.10.86 లక్షల చెక్కులు పంపిణీ



**చీపురుపల్లి సెప్టెంబర్17 మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి సుమారు రూ. 10.86 లక్షల చెక్కులను లబ్ధిదారులకి అందజేశారు. పట్టణంలోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు రూ. 10.86 లక్షలు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు రిఫరెన్స్ లెటర్ మీద వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగా నిలుస్తుందన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి, పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## చీకటి పేటలో విజయవంతంగా వైద్య శిబిరం

**తెర్లాం, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** స్వస్థ నారి .. స్వశక్తి పరివార్ అభియాన్ పథకం లో భాగంగా బుధవారం చీకటిపేట గ్రామ ఆయుష్మాన్ భారత్ హెల్త్ క్లినిక్ లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సామంతుల వెంకటేష్ మహిళలకు సాధారణ చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్త్రీ శక్తివంతంగా ఉండాలంటే బలమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. కుటుంబానికి స్త్రీ మూల ఆధారమని ఆ స్త్రీ శక్తివంతంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆనందంగా ఉంటారని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని అందుకు ముఖ్యంగా మహిళలు ఈ పథకాన్ని సద్విని చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ మూడడ్ల పార్వతి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ స్వస్ట్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. అనంతరం బాడంగి ఐసిడిఎస్ పెరు మాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ స్త్రీలకు పోషకాలు అందించే పదార్థాలు స్టాలుగా ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రి వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



## సృష్టికర్త బ్రహ్మకు సమమైన స్థానం పొందిన దేవశిల్పి విశ్వకర్మ

### - శాసనసభ్యులు గొండు శంకర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . శాసనసభ సభ్యులు గుండు శంకర్ జిల్లా సంయుక్త కలెక్టర్ తో కలసి విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ సృష్టికర్త బ్రహ్మకు సమమైన స్థానం పొందిన దేవశిల్పి విశ్వకర్మ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారకంగా ప్రకటించి ఈనాటికి మూడు సంవత్సరాలయిందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. విశ్వకర్మ ప్రాముఖ్యతను ఇప్పుడున్న తరాలు లేదా భావితరాలు ఇతరులకు తెలియజేయడంతో పాటు పరంపరంగా కొనసాగించాలన్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 17వ తేదీన ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ జయంతిని పండగ జరుపుకుంటామన్నారు. విశ్వానికి శిల్పి, ప్రపంచ సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ జయంతిని ముఖ్యంగా చేతి చేతివృత్తుల వారు అందరూ కూడా విశ్వకర్మ ని ఆరాధ్య దైవంగా భావిస్తారన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ విశ్వకర్మ గురించి మొదటిసారిగా సీరియల్ చూడడం ద్వారా తెలుసుకున్నానని అన్నారు. విశ్వకర్మ జయంతి శుభ సందర్భంగా విశ్వకర్మతో పాటు ఆయుధాలను కూడా పూజిస్తారు.విశ్వకర్మ జయంతి ప్రతి సంవత్సరం సెప్టెంబర్17న భారతీయ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగను జరుపుకుందామన్నారు. ముఖ్యంగా శిల్పులు, కమ్మరి, వడ్రంగి, కంసాలి, స్వర్ణకారులు ఇతర చేతివృత్తుల వారు ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.నార్త్ ఇండియా వైపు విశ్వకర్మ జయంతి రోజున సెలవు రోజుగా ప్రకటిస్తారనన్నారని, విశ్వకర్మ జయంతి రోజున తమ వృత్తికి సంబంధించిన యంత్రాలు, పనిముట్లు పరికరాలను శుభ్రం చేసి పూజిస్తారని ఆయన అన్నారు. పిల్లలకు విశ్వకర్మ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. వాస్తు శాస్త్రానికి, శిల్పకళకు అధిపతి. భారతీయ సంస్కృతిలో కళలు, చేతివృత్తులు, నిర్మాణాలకు విశ్వకర్మ ఆది గురువు అన్నారు. విశ్వకర్మ సంఘ సభ్యులు అయినటువంటి జి.గణపతి ఆచారి, యం.హరినాధరావు, సింహాద్రి ధనుంజయరావు, పి. రమణమూర్తి, పి పార్వతీశం, డి. వెంకటరావు, పి వెంకటరమణ విశ్వకర్మ జయంతి సందర్భంగా పలు అభిప్రాయాలతో కొనియాడారు.




# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### - జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ రహిత జిల్లాగా మారే దిశగా శ్రీకాకుళం జిల్లా ముందుండాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో “మన ఊరు – మన బాధ్యత” అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుండి సూర్యమహాల్ కూడలి వరకు స్వచ్ఛతాహి సేవ ఉత్సవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం (సెప్టెంబర్ 17) నుండి గాంధీ జయంతి (అక్టోబర్ 2) వరకు స్వచ్ఛత ఉత్సవాలు కొనసాగుతాయని, ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.

కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు జూట్ సంచులు, గుడ్డ సంచులు పంపిణీ చేశారు.

తాజాగా జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లయన్ పొన్నాడ రవికుమార్‌ను జాయింట్ కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు వచ్చి ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి, పర్యావరణహితమైన గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సుదీర్ కుమార్, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

# బోరుభద్ర పెట్రోల్ బంక్‌లో కల్తీ

**సంతబొమ్మాలి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలం బోరుభద్ర పెట్రోల్ బంక్ లో నీరు కల్తీ అయిందంటూ బాధితుడు గొదలాం గ్రామానికి చెందిన పాలిన శ్రీనివాసరావు ఆరోపించారు.



వివరాల్లోకి వెళ్తే ఈనెల 14వ తేదీన బోరుభద్ర పెట్రోల్ బంక్ లో 100 రూపాయలు పెట్రోల్ ను తన ద్విచక్ర వాహనంలో బాధితులు శ్రీనివాసరావు వేయించారు. అక్కడినుంచి వెళ్లి తన ఇంటి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఉంచి వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. రెండు రోజులపాటు వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత ఈ నెల 16వ తేదీన క్యాంప్ వెళ్లడానికి తన ద్విచక్ర వాహనాన్ని స్టార్ట్ చేశారు. చాలాసేపు ప్రయత్నించిన స్టార్ట్ కాకపోవడంతో బైక్ మెకానిక్ కి ఫోన్ చేసి రావాలని శ్రీనివాసరావు కోరారు. నేను షాపు వద్ద లేనని రేపు నీ బైక్ ను షాపు వద్దకు తీసుకుని రావాలని బైక్ మెకానిక్ సమాధానం ఇచ్చారు. దీంతో బుధవారం తన ద్విచక్ర వాహనాన్ని మెకానిక్ షాప్ కి తీసుకొని వెళ్లగా ట్యాంక్ లో పెట్రోల్ తో పాటు నీరు ఉందని అందుకే స్టార్ట్ కాలేదని బైక్ మెకానిక్ చెప్పారు. దీంతో పెట్రోల్ లో నీరు కలిసి ఉన్నదాన్ని ఒక బాటిల్ ఉంచి పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి బంకులో పెట్రోల్ కల్తీ అయిందని నీరు చేరిందని, ఇలాంటి పెట్రోలు అమ్ముతారా అంటూ సిబ్బందిని బాధితులు శ్రీనివాసరావు నిలదీశారు. పెట్రోల్ లో నీరు చేర్చడం వలన నా ద్విచక్ర వాహనం మరమ్మతులు గురైందని దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. దీంతో పెట్రోల్ బంక్ యజమాని దురుసుగా సమాధానం ఇవ్వడంతో బాధితులు శ్రీనివాసరావు తాసిల్దార్ హేమ సుందర్ రావుకు పెట్రోల్ కల్తీ పై ఫిర్యాదు చేశారు. గతంలో కూడా పెట్రోల్లో నీరు కల్తీ అయిందని పలువురు ద్విచక్ర వాహనదారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక భరోసా



**కొత్తూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒండ్రుజోల గ్రామానికి చెందిన గొర్రెల వరలక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన యాభై మూడు వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే మామిడి గోవిందరావుబుధవారం అందజేశారు. వరలక్ష్మి భర్త కూర్మారావు తీవ్ర అనారోగ్యం మరణించాడు.అనారోగ్యం బారిన పడడం తో తగిన ఆర్థిక స్తోమత లేకపోవడం వలన చికిత్స కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒండ్రుజోల నివాసి ప్రముఖ సామాజిక వేత్త ఎంపిహెచ్ డవలపర్స్ బామిడి రాజు ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే గోవింద రావు దృష్టి కి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే కు కూర్మారావు ఆర్థిక పరిస్థితి బామిడి రాజు వివరించారు. రాజు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే గోవిందరావు ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రతిపాదనలు పంపించారు. ముఖ్యమంత్రి కార్యాలయం మంజూరు చేసిన యాభై మూడు వేల రూపాయలు మృతుని భార్య కొత్తూరు నేతల మధ్య అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు వర్గాల ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, గెడ్డవలస కమలాకరరావు, ఆగతముడి అరుణ్ కుమార్, చింతాడ కోటేశ్వరరావు,టోంపల తిరుపతిరావు, కోపరేటివ్ డైరక్టర్ అరుబోలు దశరదరావు, వెంకటరమణ , బామిడి సుందరరావు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా పీఎం మోడీ జన్మదినోత్సవ వేడుకలు




**మెలియాపుట్టి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భముగా మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం బిజెపి ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మెలియాపుట్టి పీహెచ్సీ వైద్య అధికా గ్రీష్మ రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి, పి మురళి, ఎం వెంకటరమణ ,ఎస్ సుబ్బారావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత మోడీ..

### - రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సంఘర్షణలతో ముందుకు సాగుతూ, సేవతో జీవితం గడుపుతూ, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ భారత్‌ను మహా శక్తిగా నిలిపిన మహానేత నరేంద్ర మోడీ దేశానికి వరప్రసాదం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన అసమాన నాయకత్వాన్ని కొనియాడారు. మోడీ దూరదృష్టి వలన భారత్ నేడు ప్రపంచ వేదికపై గర్వంగా నిలుస్తోంది. గర్వకారణమైన ఆర్థిక సంస్కరణలు, పేదల సంక్షేమం, శక్తివంతమైన రక్షణ వ్యవస్థ, పారదర్శక పాలన %–% ప్రతి రంగంలోనూ మోడీ ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారు అని ప్రశంసించారు. దేశం కోసం జీవించేవారు, ప్రజల కోసం నిద్రలేని రాత్రులు గడిపేవారు, భారతమాత పట్ల అచంచల భక్తితో పనిచేసే మహానుభావుడు నరేంద్ర మోడీ గారు. ఆయన చేతుల్లో భారత్



సురక్షితం, శక్తివంతం, సమగ్రాభివృద్ధి వైపు దూసుకుపోతుంది అని అన్నారు. భారత్‌ను విశ్వగురుగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న మోడీకి మరింత ఆయురారోగ్యాలు కలగాలని, దేశాన్ని ఇంకా ఎన్నో శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మోడీ కేవలం నాయకుడు మాత్రమే కాదు%ొ% ప్రతి భారతీయుడి గుండెల్లో ఒక స్ఫూర్తి, ఒక ఆరాధ్యుడు, ఒక జాతిపిత స్థాయి నాయకుడు. ఆయన నాయకత్వంలోనే భారత్ ప్రపంచానికే మార్గదర్శకత్వం వహిస్తుందని నమ్ముతున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు గర్వంగా పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ కు జీఎస్టీ సంస్కరణలు



**విశాఖ సిటీ,, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్ :** దేశం వికసిత్ భారత్ గా రూపాంతరం చెందుటకు 4శ్లాబ్ల జీఎస్టీ రెండు స్లాబ్ లు ఉపకరిస్తుందని దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధురవాడ వి కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జరిగిన జీఎస్టీపై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు.తొలుత పలు వాణిజ్య సంస్థల ప్రతినిధుల సందేహాలకు, ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. జి ఎస్ టి 4స్లాబ్ లు నుండి 2స్లాబ్ లుగా తగ్గించడం వలన దేశంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. జీఎస్టీ స్లాబ్ రేట్లు మారడం వల్ల దేశ ప్రజల కోనుగోలు శక్తి పెరుగుతుందని తద్వారా వికసిత భారత్ కు దోహదపడుతుందన్నారు. ప్రజలుపై ప్రభావం చూపేది జి.ఎస్.టి మాత్రమేనని అందుకే ప్రజలందరికీ భారం తగ్గించేలా అందరికి ఆమోదయోగ్యమైన సంస్కరణలను చేపట్టడం జరిగిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రధాని ఆశయసాధనకు తోడ్పాటును అందిస్తామని , వికసిత్ భారత్ కు పునాదులు వేస్తామని తెలిపారు. అనంతరం జి.ఎస్.టి పై గత స్లాబ్ లు ప్రస్తుత స్లాబ్ లు, ఏయే వస్తువుల పై ఎంతెంత పన్ను తగ్గిందో వివరించారు. పన్ను నుండి పూర్తిగా మినహాయింపు పొందిన వస్తువులు తదితర అంశాల పై సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. గతంలో 5,12,18,28 శాతంగా ఉండే పన్నులు ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ నెల 22 నుండి కొత్త జి.ఎస్.టి అమలులోకి వస్తుందని, 12 శాతం జి.ఎస్.టి ఉండే వస్తువులు 99 శాతం వరకు 5 శాతం జి.ఎస్.టి లోకి వెళ్లాయని, అలాగే 28 శాతం ఉన్న వస్తువులు 90 శాతం వరకు 18 శాతం పన్నులోకి వెళ్తాయని, దీనివలన పేద, మధ్య తరగతి వారి ఖర్చు తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా వైద్య, ఆరోగ్యానికి సంబంధిన ఎక్విప్మెంట్, మందులపై ఎటువంటి జి.ఎస్.టి లేదని తెలిపారు. రైతులకు సంబంధించిన పరికరాలు, ఎం.ఎస్.ఎం.ఈ తదితర రంగాల పై జి.ఎస్.టి ని తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలు చెల్లించే పన్నులను సక్రమంగా ఖర్చు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉండాలని, జి.ఎస్.టి నుండి దేశానికి వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకే అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో అందించడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్ లు, పోర్ట్ లు, తదితర మౌలిక వసతుల కల్పనకు ఈ పన్నులు ఉపయోగ పడతాయన్నారు. వినియోగదారులు, వాణిజ్య వేత్తలు, తయారీ దారు, ఎగుమతిదారులు, ప్రభుత్వం కూడా లబ్ది పొందడమే సంస్కరణల ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జి.ఎస్.టి సంస్కరణలు అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, అంతకు ముందు కౌన్సిల్ సమావేశం లో అన్ని రాష్ట్రాల సమక్షం లో మేధో మధనం చేసి, ప్రజల కోసం, దేశం కోసం తీసుకున్న నిర్ణయమన్నారు. కోవిడ్ కాలంలో కూడా ఆర్థిక సంక్షోభం తలెత్తకుండా దేశాన్ని నడిపిన ప్రధాని మోడీ ఐ.సి.యు లో ఉన్న మన రాష్ట్రానికి ఆక్సిజన్ అందించారని పేర్కొన్నారు.రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖామంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక శాఖను పటిష్ఠంగా నిర్వహించిన మంత్రి నిర్మలా సీతారామన్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎం.ఎల్.ఏ మరియు ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ్, జి.ఎస్.టి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బి.ఎన్.ఐ, టెక్స్టైల్స్, పాప్సి, హోటల్స్, స్టీల్, క్రెడాయ్, టాక్స్ పేయర్స్ తదితర వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైపూర్ కార్పొరేషన్ ను సందర్శించిన కార్పొరేటర్లు





**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్ల బృందం అధ్యయన యాత్రలో భాగంగా బుధవారం జైపూర్ కార్పొరేషన్ ను సందర్శించారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి. రమణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ల బృందం జైపూర్ (రెడ్ సిటీ) ని సందర్శించి జైపూర్ అభివృద్ధి కార్యక్రమాలు వారసత్వ సంరక్షణ, ఘన - ద్రవ వ్యర్థాల నిర్వహణ , ప్రజాహిత పాలన వంటి అంశాలపై అధ్యయనం చేశారని అలాగే స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ యొక్క ప్రణాళికలు పురాతన వారసత్వ భవనాల సంరక్షణ, సుస్థిర పట్టణ అభివృద్ధి మొదలైనవి అమలవుతున్న నూతన పద్ధతులను మేయర్ కార్పొరేటర్ల బంధం పరిశీలించారని జీవీఎంసీ కార్యదర్శి తెలిపారు.ఈ సందర్భంగా జైపూర్ నగర నిగమ్ మేయర్ సోనమ్ గుర్జార్ , ఇంజనీర్ ఓమన్ కార్గ్ జీవీఎంసీ మేయర్ కార్పొరేటర్ల బృందానికి సాదర స్వాగతం పలికి జైపూర్ నగర అభివృద్ధి తో పాటు సాధించిన ప్రగతిని వివరించి, విశాఖపట్నం జీవీఎంసీ సాధిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ లో ర్యాంకులు అన్ని నగరాలకు ఆదర్శంగా ఉంటున్నాయని, విశాఖ నగరం చాలా సుందరీకరణ తో అందరినీ ఆకర్షించుకుంటుందని కొనియాడుతూ జ్ఞాపికను జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు జైపూర్ నగర్ నిగమ్ మేయర్ అందించారు. అనంతరం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు , జి వి ఎం సి అధికారులు జైపూర్ మేయర్, అధికారులకు విశాఖ నగర అభివృద్ధి ,చేపడుతున్న ప్రాజెక్టులు, పారిశుద్ధ్య నిర్వహణ, రెవెన్యూ, ప్రజా పాలన తదితర అంశాలను వివరించి జి వి ఎం సి తరపున జ్ఞాపిక ను బహుకరించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి



**విశాఖ సిటీ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బీసీ సంఘాల నాయకులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, పట్టణ వాసులు పాల్గొన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు పి. శివప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షులు సీతామహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్రావు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విశ్వకర్మ మహర్షి భారతీయ సాంకేతిక విద్యకు, వాస్తుశాస్త్రానికి, శిల్పకళకు మార్గదర్శకుడని కొనియాడారు. ఆయన ఆవిష్కరించిన నిర్మాణ సూత్రాలు, వాస్తు విధానాలు నేటికీ ఆధునిక ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ రంగాలలో ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

**విశ్వకర్మ మహర్షి జీవిత విశేషాలు:** విశ్వకర్మ మహర్షి హిందూ పురాణాలలో దివ్య శిల్పి గా ఇంద్రప్రస్థ నగరం, ద్వారకా వంటి అద్భుత నిర్మాణాలను సృష్టించారు. సకల శిల్ప కళల ఆది గురువుగా పూజించబడతారు. వేదకాలం నుంచే ఆయన నిర్మాణ శాస్త్రం, లోహ శిల్పం, ఆభరణాల తయారీ, యంత్రాంగ రూపకల్పన వంటి అనేక రంగాలకు పునాది వేశారని వక్తలు వివరించారు.

## సేవా పక్వాడ్ కార్యక్రమాలు

# విజయవంతం చేయండి

● బిజెపి నాయకులు



**ఆరిలోవ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్:** విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సేవా పక్వాడ్ కార్యక్రమం పై జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురాం రాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మాట్లాడుతూ బుధవారం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి సేవా పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంతో మొదలవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కి శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించి పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకోవడం జరిగిందని రక్తదాన శిబిరం లో యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అలాగే ఖాదిసంతను కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు, తనను సేవా పక్వాడకార్యక్రమానికి కో కన్వీనర్ గా జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు తనను నియమించడం చాలా ఆనందంగా వుందని లెంక శ్రీ రామ్ తెలిపారు.

# వైద్య ఖర్చులకు వాసుపల్లి ఆర్థిక సాయం

**విశాఖపట్నం సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ఎస్ ఎల్ ఈ సిస్టమిక్ ల్యూపస్ ఎరిథెమాటసస్ బ్లడ్ ఇన్ఫెక్షన్ సమస్యతో బాధపడుతున్న దౌలపిల్లి పావని కి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 మెడికల్ ఖర్చులకు అందజేశారు.లి 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ద్వారా విషయం తెలుసుకొని 34వ వార్డు కొబ్బరి తోటలో ఉంటున్న ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. డెలివరీ అయినప్పటినుండి భరించలేని బాడీపెయిన్స్ తో మంచాన పడింది. భర్త కూడా విడిచి వెళ్లిపోవడంతో ఆమె తల్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మెడికల్ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉండగా గతంలో వాసుపల్లి సాయం అందించారు. మరోసారి ఆమె ఇంటికి వెళ్లి సొంత నిధులతో రూ. 5000 సహాయం చేశారు.చిన్న వయసులోనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఆమెకు ప్రభుత్వం చేయూత అందించాలన్నారు. మెడిసిన్ ఖర్చులకు నెలకు 12000 ఖర్చు అవుతుందని, ఈ మందులను కేజీహెచ్ ద్వారా ఉచితంగా అందజేయాలని వాసుపల్లి కోరారు. ఈ తరహా అరుదైన వ్యాధులకు మంజూరు చేసిన విధంగా ఈమెకు నెలకు 10,000 పెన్షన్ మంజూరు చేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు . కార్యక్రమంలో 34వ వార్డ్ కార్పొరేటర్ తోటపద్మావతి,లింగం శ్రీను, లండ రమణ, జిల్లా వాలంటీ విభాగం వైస్ ప్రెసిడెంట్ దూడ అప్పారావు, జిల్లా స్టూడెంట్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గరికిన వెంకటేష్,అంబతి అప్పలరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబత్తులరమేష్,రామరాజు, సూర్య వార్డ్ నాయకులు పాల్గున్నారు.

# దుర్గ నవరాత్రుల ఉత్సవ రాట

## - ఇంచార్జ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 9వ వార్డు, సింహగిరి కాలనీ లో శ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రులు సందర్భంగా పందిరి రాట ను బుధవారం వేశారు. కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ పాల్గొని ఆయన చేతులు మీదుగా అమ్మవారి ఊడుపురాటను వేశారు. స్థానిక ప్రజలందరూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకొని ఆనందాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటరావు, ఐ టి డి పి అధ్యక్షులు బాదురు బాలరాజు, రాయి అప్పాజీ, సియ్యాద్రి శ్రీను మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయాలి

- పాత పెంఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఐఎన్ సీ మజ్దూర్ సంఘ్ వినతి



**మేజర్ న్యూస్ విశాఖపట్నం :** 8వ వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఐఎన్ సీ మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం విశాఖ విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆ సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. బీఎంఎస్, బీపీఎంఎస్ అనుబంధ ఐఎన్ సీ సంఘం గౌరవాధ్యక్షులు పైలా దేముడు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్, కోశాధికారి పి.సురేష్ తదితరులు మంత్రిని కలిసి పలు సమస్యల్ని విన్నవించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్ల తరపున తాము ఈ లేఖ అందజేశామన్నారు. పదేళ్లకోమారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు,ఇతర ప్రయోజనాల్ని సమీక్షించేందుకే వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయమని కోరుతున్నామన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాలుండేలా చూడాలన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం వల్ల ఉద్యోగులకు మరింత భద్రత ఉంటుందని లేఖలో స్పష్టం చేశామన్నారు. 2004లో ప్రవేశ పెట్టిన ఎన్ పీ ఎస్ వల్ల ఉద్యోగుల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొందన్నారు. ఈ రెండు కీలక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## భీమిలి అన్నవరం భూ సమస్యను పరిశీలించిన

# భీమిలి జనసేన అధ్యక్షులు శ్రీధర్



భీమిలి రూరల్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ : బుధవారం భీమిలి మండలం అన్నవరం పంచాయతీ పరిధిలో ఆక్రమణలకు గురి అవుతున్న 14 ఎకరాల డి పట్టా భూమిని మండల ప్రెసిడెంట్ నక్కా శ్రీధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు అందరూ సందర్శించి సాగులో ఉన్న స్థానికుల నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరిరెడ్డి, గిడిజాల పాపారావు, జనరల్ సెక్రెటరీ కొయ్య శీను,సెక్రెటరీ బొడ్డు రాజు, జాయింట్ సెక్రెటరీ మునకాల అనిల్, ఎర్రి నాయుడు అలాగే అన్నవరం జనసేన పార్టీ పంచాయతీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మోడీ జన్మదినోత్సవ వేడుకలు



అక్కయ్యపాలెం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ : 140 కోట్ల భారతీయుల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో అహర్నిశలు కృషి చేస్తున్న నిస్వార్థ యోగి, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా శ్యామల దీపిక,సునీల్ అగర్వాల్ దంపతులు 49వ వార్డు, పట్టాభి రెడ్డి గార్డెన్స్ వనప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు యాపిల్ పండ్లు , టవల్స్ పంపిణీ చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు శంకర్రావు, రామకృష్ణ, ఒమ్మీ నారాయణ రావు కి తదితరులను శ్రీమతి శ్యామల దీపిక గారు సునీల్ అగర్వాల్ గౌరవంగా శాలువాలతో సన్మానించారు. అలాగే 47వ వార్డు, కప్పరాడ స్కూల్ లో పిల్లలకు యాపిల్ పండ్లు పంచిపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో అరుణ్ బాబు, పద్మజా, లోహిత్ రావు, కోరాడ వెంకటరమణ, కూన వెంకట్రావు, శంకర్రావు, ప్రసాదు, వాసు, అరుణ, కళ్యాణి, కృష్ణవేణి, మోసేషు తదితర బీజేపీ, టిడిపి,జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు.మోడీ జన్మదినం సందర్భంగా ప్రజాసేవా కార్యక్రమాలు ఉత్తర నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి.

# మన డబ్బులు - మన లెక్కలు యాప్ తో సభ్యుల లెక్కలు భద్రం



**ఆనందపురం, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు ర్యాలీ నిర్వహిస్తూ "సంఘం మనదే.. డబ్బు మనదే... విజయం మనదే..లెక్కలు మనవే" అంటూ నినాదాలు చేశారు.సమావేశంలో జిల్లా ప్రాజెక్టు అధికారి వైదేహి మన డబ్బులు – మన లెక్కలు యాప్ ప్రాధాన్యతను వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రతి సభ్యురాలు తమ పొదుపులు, అప్పులు, చెల్లింపులు వంటి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. వాయిస్ రికార్డింగ్ రూపంలో కూడా ఈ వివరాలు అందుబాటులో ఉంటాయని లైవ్ డెమో చూపించారు.అలాగే గత ఏడాది సాధించిన ప్రగతిని సమీక్షించి, రాబోయే సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికను సభలో ఆమోదించారు. మహిళా సంఘాల నిర్వహణ, జీవనోపాధి అవకాశాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, జెండర్ సమానత్వం, ఎం సి పి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వైదేహి, డిపిఎం (ఎల్ హెచ్ )సత్యం నాయుడు, ఏపిఎం ( హెచ్డి) రేణుక, మండల ఏపిఎం ఎస్తేరు రాణి, ఎఫ్ పి ఓ ప్రభ పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**ఆనందపురం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీ లో ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఇళ్ల స్థలాలలో లబ్దిదారులకు అందించిన స్థలాలలో బోరు ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సదుపాయం లేక లబ్దిదారులు ఎటువంటి పనులు చేయలేకపోతున్నారు ప్రధానంగా రోడ్డు సమస్య కూడా ఉందని లబ్దిదారులు చెప్పున్నారు స్థలం కేటాయించి సుమారుగా మూడు సంవత్స రాలు కావస్తున్న ఇంటి నిర్మాణాలు చేపాడదాం అను కున్న నిరుపేదలు సొంతింటి నిర్మాణం కలగానే మిగిలిపోయినట్టు ఉందని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం కేటాయించిన 86 మంది లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు మొద లుపెట్ట దానికి సిద్ధంగా ఉన్నారు కానీ నీరు విద్యు త్ సదుపాయం లేక ముందుకు వెళ్ళలేపోతు న్నారు వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లయితే ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకుని వారి సొంతింటి కల ను సాకారం చేసుకోవడానికి అవకాశం ఉందని లబ్దిదారులు వేడుకుంటున్నారు.



## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రారంభించిన

# స్వస్థ నారీ శక్తి పరివార్ అభియాన్



మధురవాడ, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ : వాంబే కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన స్వస్థ నారీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగముగా 7వార్డు టీడీపీ వార్డు సెక్రటరీ కానూరి అచ్యుత్ మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు, పిల్లలు వైద్య నిపుణులు మరియు మెడికల్ ఆఫీసర్ డా,, మోహన్ కృష్ణ మండ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ యా నోటి, రొమ్ము, గర్భాశయం పరీక్షలు, ఇమ్యూనైజేషన్ సేవలు, క్షయ (టీబీ ) పరీక్షలు, సికల్ సెల్ అనీమియా నిర్వహించారు. వైద్య సిబ్బంది. ఈ క్యాంపులో మహిళలకు ,గర్భిణీలకు స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగ్గట్ట గా రక్త పరీక్షలు మరియు టీబీ స్క్రీనింగ్ మరియు కఫం టెస్టులు నిర్వహించి మహిళలకు ప్రత్యేకంగా పోషకాహార విలువలు కోసం పోషకాహార పదార్థాలు ఏవేవి తింటే వాటి యొక్క బలం వాటికోసం డాక్టర్ మోహన్ కృష్ణ వివరించడం జరిగింది, ఎం. రాధ ఎంపీహెచ్ఎస్ (ఎఫ్), టీబీ ల్యాబ్ సూపర్వైజర్ వి. వీరబ్రహ్మం యూపీహెచ్సి సిబ్బంది, ఏఎన్ఎమ్ మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు బీమాపై అవగాహన సదస్సు



పద్మనాభం, సెప్టెంబర్ 17,మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నేరెళ్లవలస గ్రామంలో ఎస్ బి ఐ ఖాతాదారులకు బీమాపై సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ ఏవో బషీర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈకేవైసీ, నామిని, సైబర్ క్రైమ్ లపై అవగాహన జన్ ధన్ ఖాతాల నవీకరణ దిశగా చర్యలు గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయికి ఎస్ బిఐ సేవలు వంటి అంశాలపై ఖాతాదారులకు ఎస్.బి.ఐ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో, ఎస్ బిఐ డిజిఎం రాహుల్ శంక్రిత్యా, ఆర్ఎం అభిషేక్ కుమార్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ ,సిఎమ్ ఎఫ్ఐ, ఎఫ్ ఐ మేనేజర్ వేణుగోపాల్ రాఘవేంద్ర,రెడ్డిపల్లి శాఖ మేనేజర్ వెంకటేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీ పై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**మేజర్ న్యూస్, విశాఖపట్నం**

కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఓట్ల అవకతవకల పై ఏఐసీసీ ఆదేశానుసారం నగరంలో వార్డు పరిధిలో ఓటర్ల నుండి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బుధవారం నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అద్దాల వర్మ రాజు ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులకు,వార్డు ప్రెసిడెంట్లకు సంతకాల సేకరణపై దిశ నిర్దేశం చేశారు.దక్షిణ నియోజకవర్గం 31వ వార్డు నుండి సంతకాల సేకరణ ఉద్యమం డీసీసీ అధ్యక్షులు సారధ్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, స్పోర్ట్స్ సెల్ ఛైర్మన్ కమలాకర్, దక్షిణ ఇంచార్జి కే వి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంకర ఆనంద కుమార్ ఎస్సీ సెల్ కస్తూరి వెంకటరావు, బాషా, జగన్, అప్పలనాయుడు, ఆలీ, రాజేష్, ప్రసాద్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.






## బలిజిపేట మండల ఎంపీడీవోగా వాణిశ్రీ



**బలిజిపేట సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** మండలం నూతన ఎంపీడీవో గా వాణిశ్రీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో దత్తరేజర్ గా పనిచేస్తూ ఇటీవల జరిగిన ఎంపీడీవో బదిలీలలో వాణిశ్రీ బలిజిపేట మండలం ఎంపీడీవోగా ప్రభుత్వం నియమించింది.

అనంతరం వాణిశ్రీ మాట్లాడుతూ మండలంలో అందరు సహకారంతో ఎంపీడీవో సమస్యలు పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆమె తెలియజేశారు.

# జిల్లాలో డోలీ మోతలు ఉండరాదు

## వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి : జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి



**పార్వతీపురం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడా డోలీ మోతలు ఉండరాదని, వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖను సమీక్షిస్తూ అంబులెన్సు సర్వీస్ సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. కేపీఐ డాష్ బోర్డు తరచూ మోనటరింగ్ చేయాలని, గర్భిణీ స్త్రీల నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. బాల్య వివాహాలను నివారించాలని, వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయి పర్యటనలకు తరచూ వెళ్ళాలని ఆదేశించారు. గిరి శిఖర గ్రామాల్లోకి వైద్య సేవలు అందివ్వాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో డోలీ మోతలు ఉండకూడదని, రక్తహీనతను తగ్గించాలని సూచించారు. మలేరియా కేసులు తగ్గించాలని, వైద్య పరికరాలు, మెడిసిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థల లక్ష్యాలు, ప్రగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ నిర్దేశించిన గడువులోగా ప్రగతిని సాధించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నాగ శివ జ్యోతి, ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, పి.జగన్మోహనరావు, డిఆర్డిఏ, డ్వామా పీడీలు ఎం. సుధారాణి, కె.రామచంద్రరావు, డ్రగ్ కంట్రోల్ అధికారి, జిల్లా మెడికల్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సమీక్ష



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఆరాధ్య దైవం శ్రీ కోట దుర్గ అమ్మావారి ఆలయం లో దసరా ఏర్పాట్లు పై సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాద్ సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆలయం లో క్యూ లైన్, మంచి నీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాట్లు పై ఆయన పలు సూచనలు చేశారు.ఆలయం లో భక్తులకు అమ్మవారి దర్శనం విషయం లో రద్దీ దృష్ట్యా క్యూ లైన్ ఏర్పాట్లు పై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈయన తో పాటు డి ఏ స్పీ ఎం. రాంబాబు, తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి,సిఐ ప్రసాద రావు, ఎస్సై ప్రయెగా మూర్తి, కమీషనర్ రతన్ రాజు,ఆలయ ఇఓ వివి సూర్యనారాయణ, వేమకోటి శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

## గర్భిణీలు,బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు
- పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం ప్రదర్శన
- నాగూరు,పెదగుడబ, గరుగుబిల్లి సెక్టార్ల పరిధిలో కార్యక్రమాలు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రావివలస,పెద గుడబ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు అన్నారు. సంపూర్ణ పోషణ అభియాన్ కార్య క్రమంలో భాగంగా మండల పరిధి లోని రావివలస ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని నాగూరు, పెదగుడబ సెక్టార్ పరిధిలోని చినగుడబ, గరుగుబిల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి.బంగార మ్మలు పౌష్టికాహారం గురించి వివరిం చారు.అనంతరం జరిగిన సమా వేశంలో సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, బంగారమ్మలు మాట్లాడుతూ పౌష్టి కాహార నిర్వ హణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు.రక్తహీనత వంటి సమస్య లపై సూచనలు చేయాలని అంగ న్వాడీ వర్కర్లకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు కె అచ్చియమ్మ, వి సత్యవతి, పి పద్మావతి, వి పాపమ్మ ,ఎం కవిత, డి గౌరీశ్వరి, బి భవాని, ఎస్ రోహిణి, బి భారతి, ఎస్.అరుణకుమారి,పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణముఖినదిలో నీటి ఉధృతికి కొట్టుకు పోయిన నాటుబండి



**సీతానగరం, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** మండలంలోని సీతానగరం కమలాతోటకు చెందిన సామంతుల సత్యంనాయుడు తనరెండు ఎడ్లును పొలానికి తోలుకొని వెళ్లేందుకు సువర్ణముఖినదిని దాటుతుండగా ఒక్కసారి వచ్చిన వరదనీటిఉధృతికి నాటుబండి, జతఎడ్లు కొట్టుకు పోయాయి. వెంటనే సత్యంనాయుడు ప్రమాదంనుండి బయటపడ్డారు. నాటుబండి, జతఎడ్లును నీటిప్రవాహం కొంతదూరం కొట్టుకొని వెళ్ళిపోయింది.విషయం తెలుసుకున్న వెంటనే స్థానికులు పెద్దఎత్తున నది వద్దకు చేరుకొని గాలించగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయంరేవుకు కొద్దిదూరంలో అవురు గడ్డిపక్కన మృతిచెందిన రెండు ఎడ్లు కనిపించాయి ఉన్నాయి. స్థానికుల మృతి చెందిన ఎడ్లను, విరిగిన నాటు బండిని ట్రాక్టర్ల సాయంతో వాటిని ఒడ్డుకు చేర్చారు. కుటుంబాన్ని పోషిస్తున్న లక్షా 80వేల రూపాయల విలువచేసే ఎడ్లు కళ్ళముందే మృతి చెందటంతో రైతును, ఆయన కుటుంబాన్ని ఓదార్చడం ఎవరితరం కాలేదు.సీతానగరంకు చెందిన నాయకులు, రైతులు, తోటి రైతులు,బంధువులు పెద్ద ఎత్తున పరామర్శ చేశారు.మృతిచెందిన పశువులను, నీటిలో మునిగిన నాటుబండిని స్థానికులు ట్రాక్టర్లు ద్వారా బయటకు తీశారు.సమాచారాన్ని తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ వైద్యులు ఎస్ రామారావు,సిబ్బందివిచ్చేసి పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం నదికి ప్రక్కనే జెసిబితో గుమ్మలను త్రవ్వి ఉప్పు వేసి పాతిపెట్టారు. రైతుకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం పరిశీలించి మానవతా దృక్పథంతో ఆదుకునే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ వైశాలికు, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత దృష్టికి స్థానిక పత్రిక ప్రతినిధులు కోరారు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులు సంఘటన స్థలంను పరిశీలించారు. నివేదికను జిల్లా అధికారులకు నివేదిస్తామని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రమాదవశాత్తు రెండు ఎడ్లు మరణించడంతో రైతును ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర కూడా స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులు, ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## దసరా నవరాత్రుల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రులు సందర్భంగా పట్టణం లో శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయం నందు జరిగే కార్యక్రమల యొక్క పోస్టర్ ను పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సమాన్వయం తో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇఓ వివి సూర్యనారాయణ, కూటమి నాయుకులు గంట సంతోష్, గర్భన సత్తిబాబు, కోరికాన గంగునాయుడు, కొండదాడి రాజేష్, కొంచడ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తు నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం

## పలు గ్రామాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్యశాఖ శిబిరాలు ఏర్పాటు



**తెర్లాం సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలలో భాగంగా నారీ స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంగా ఉంటేనే బాగుంటుందన్న ఆలోచనతో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని బుధవారం కూనాయ వలస జన్ని వలస చీకటి పేట గ్రామ సచివాలయ పరిధిలోగల ఆయుష్మాన్ భారత్ హెల్త్ క్లినిక్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళలకు రక్తహీనత పౌష్టికాహారం లాభం శరీర ఆరోగ్య సమస్యలు వాటన్నింటినీ కలగలిపి ఈ శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలు పోషకాహారం అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు కాబడిన శిబిరాలను విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి రేగి రాంబాబు విద్యా శాఖ అధికారి జే. త్రినాధ రావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాడంగి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ పెరుమాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ అందరూ పిలుపునిచ్చారు.. ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వాములై స్వస్తు నారీ స్వశక్తి పరివార అభియాన్ పథకం ద్వారా పలు రకాల ఆరోగ్య సమస్యలు నివృత్తి చేసుకోవడానికి చక్కనైన మార్గమని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్త్రీ ఇంటిని కుటుంబాన్ని తీర్చిదిద్ది మహిళకు సరైన బలమైన శక్తిగా ఉండి ఆ కుటుంబాన్ని నడిపించగల శక్తి ఆమెకు ఉండాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు వారు వెల్లడించారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు స్త్రీలకు అధికంగా రొమ్ము క్యాన్సరు వైట్ డిశ్చార్జ్ 14 రకాల వ్యాధుల నుంచి బయటపడేందుకు ప్రాథమిక చికిత్సల కోసం హాజరై వారి సమస్యలు నివృత్తి చేసుకోవడానికి చక్కనైన అవకాశం మని తెలియజేశారు చీకటిపేట లో జరిగిన కార్యక్రమాల్లో పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ సామంతల వెంకటేష్ వారితోపాటు ఐసిడిఎస్ పెరు మాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ లు కార్యక్రమాలు పాల్గొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్త్రీలు తీసుకోవలసిన పోషక పదార్థాలను స్థాలుగా చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు మూడడ్ల పార్వతి బోడెల విజయబాబు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మహిళ పక్షపాతి

### - ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళ పక్షపాతి అని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జన్మదినోత్సవం సందర్భంగా స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. మేనరికం, బాల్య వివాహాల వల్ల అనారోగ్యంగా ఉన్న పిల్లలు పుడుతున్నారని చెప్పారు. పంటలకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని సూచించారు. బిపి, షుగర్, కేన్సర్, గుండె తదితర జబ్బులు మనం తినే ఆహారం వల్ల వస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ మిల్లిట్స్ ఆహారం పెంచి రైస్ తగ్గిస్తే రోగాలను నివారించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తిరుమలదేవి, చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ జయరాం, ఎంపీడీఓ శంకర్ జగన్నాథం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మజ్జి రాంబాబు, దుర్గాశి శేఖర్, ఆల్తి విజయశాంతి, కౌన్సిలర్ జనా సంధ్యారాణి, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, జనా ప్రసాద్, అప్పికొండ రవికుమార్, కరిమజ్జి గోవిందరావు, ఎంఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కనిమెళ్ల లో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

### 122 మందికి ఆరోగ్య పరిరక్షణ సేవలను అందించిన వైద్య బృందాలు





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని కనిమేళ్ల పంచాయతీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పంచాయతీ సర్పంచ్ నడిపేన రమణ వైద్యాధికారులు ప్రమీలదేవి, కృష్ణ చైతన్య లతో కలిసి బుధవారం ప్రారంభించారు. మహిళలు నారీ శక్తిమనులుగా భావించి, మరింత ఆరోగ్యమంతంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రమణ ఈ సందర్భంగా అన్నారు. ఈ శిబిరంలో రక్త పోటు, చక్కెర వ్యాధితో పాటు రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్లను స్క్రీనింగ్ టెస్ట్ ల ద్వారా పరీక్షలను నిర్వహించారు. కూడా అంతకుముందు వైద్యాధికారులు, సిబ్బంది, గ్రామస్తులతో కలిసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించడంతోపాటు కనిమెల్ల పంచాయితీని స్వచ్ఛ పరివార్ పంచాయితీగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తామంటూ గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. 23 మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది



**బాడంగి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలమైన పునాది మీద నిలుస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.కె. గౌరమ్మ, వై.వి. నాగమణి పేర్కొన్నారు. బుధవారం వారి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ లో భాగంగా 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని కోడూరు వన్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వాడాడ పీహెచ్సీ వైద్యులు డాక్టర్ నరేష్, డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించగా, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పోషకాహారం ప్రాధాన్యం గురించి బెనిఫిషియరీలకు వివరించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేసి పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు."మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగండి %-% అభియాన్‌లో చేరండి" అనే నినాదంతో అధికారులు మహిళలకు పౌష్టికాహారం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సూచించారు. గర్భిణీలకు సాంప్రదాయంగా సీమంతాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిపిసి కమల, హెచ్‌వి నిర్మలాదేవి, అప్పలమ్మతో పాటు మహిళలు, చిన్నారులు, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విశ్వకర్మ జయంతోత్సవాలు



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** విశ్వ మానవాళి ఆశాజ్యోతి, భవిష్యవాణిని ముందే ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వ కర్ముడు, వీరబ్రహ్మేంద్రస్వామి జయంతోత్సవాలు పూసపాటిరేగలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వీర బ్రహ్మంగారి విగ్రహాన్ని మేళ తాళాలు, భాజా భజంత్రీలతో మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణులంతా కలిసి జాతీయ రహదారి గుండా బ్రహ్మంగారి మఠానికి తీసుకువచ్చారు. బ్రహ్మంగారి విగ్రహాన్ని శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ పెరుమాళ్ళ మణికంఠ శాస్త్రి చే పున ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రోక్తంగా విశ్వ కర్మడికి పూజలను నిర్వహించారు అనంతరం గాయత్రి సామూహిక కుంకుమ పూజలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నల్లబండ రవికుమార్, ప్రధాన కార్యదర్శి సబ్బవరపు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కలిగట్ల కూర్మారావు, కోశాధికారి గురజాపు శ్రీను, ఉపాధ్యక్షులు దంతినాడ ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి వీరిని శ్రీను, జిల్లా కార్యదర్శి నల్లబంద చిట్టిబాబు పాల్గొన్నారు.

# స్వస్తు నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం



**బాడంగి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** రేజేరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్తు నారీ స్వశక్తి పరివార్ అభియాన్" ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సుఖసంతోషాలతో నిలుస్తుందని, ఆ లక్ష్యంతోనే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ అభియాన్ దేశవ్యాప్తంగా కొనసాగుతుందని, గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు.అంతేకాక, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వాడాడ టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా రామస్వామికి పవిత్రోత్సవాలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో రామచంద్ర స్వామి వారికి పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి బాలభోగం, తీర్థగోష్టి, యాగశాలలో విష్వక్సేనారాధన నిర్వహించారు. శ్రీమద్రాయణ పారాయణం, సుందరకాండ పారాయణం, దివ్య ప్రబంధ సేవాకాలం నిర్వహించారు. అనంతరం స్వావారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. తదుపరి రామచంద్ర ప్రభువుని విశేషంగా పుష్పాలతో అలంకరించి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై శ్రీనువాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు సాయిరాం ఆచార్యులు, అర్చకులు కిరణ్, సీనియర్ అసిస్టెంట్ రామారావు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌కు ఎంపికైన వారికి బహుమతులు అందజేత





**రామభద్రపురం, సెప్టెంబరు 16 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని పాతరేగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న మంగతుత్తి రాధ, కసినబోను కావ్యలకు వికే ఫౌం డేషన్ ద్వారా గ్రాడ్యుయేట్ డ్రీమ్స్ స్కాలర్షిప్కు ఎంపికయ్యారు. డిగ్రీ వరకు నెలకు వెయ్యి రూపాయలు చెల్లించి డిగ్రీ పూర్తయ్యేవరకు ఈ ఉపకార వేతనాలు అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, హరిప్రసన్నల నాయకత్వంలో వికే ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ షాలర్షిప్కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం చప్ప రవణ, ఉపాధ్యాయులు సింహాచలంలు అభినందించారు.

## ఉత్తరాంధ్ర జిల్లాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వి.కె.ఫౌండేషన్

**రామభద్రపురం.మేజర్ న్యూస్ :** గ్రాడ్యుయేషన్ డ్రీమ్స్ లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-పాతరేగ విద్యార్థులు మంగతుత్తి రాధ, కసినిబోను కావ్య లను వి.కె ఫౌండేషన్ వారి గ్రాడ్యుయేట్ డ్రీమ్స్ స్కాలర్షిప్ నకు సెలెక్ట్ చేసి వారి డిగ్రీ వరకు నెలకు 1000 రూపాయలు (సంవత్సరానికి 12000) అందించి వారి డిగ్రీ పూర్తయినంత వరకు చేయోత అందిస్తారు. వి.కె.ఫౌండేషన్ స్కాలర్‌కు ఎంపికయిన విద్యార్థులను పాతరేగ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చప్ప రమణ మాష్టారు మరియు వి.కె ఫౌండేషన్కు విద్యార్థులను సెలెక్ట్ చేసి పంపుతున్న కె.సింహాచలం మాస్టారు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ఆటో కార్మిక కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**- కార్మిక సంఘాల నాయకులు డిమాండ్**



**చీపురుపల్లి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కారణంగా వీధిన పడ్డ ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారు లలో ఆటో కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల నిరసనకు సిఐటియు జిల్లా నాయకులు అంబల్ల గౌరి నాయుడు, వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిల అనంతం సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు రూ. 15 వేలు చెల్లిస్తామంటూ చేస్తున్న ప్రకటనలు మానుకొని ప్రతి ఒక్క ఆటో కుటుంబానికి రూ. 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు . ఉచిత బస్సు పథకం కారణంగా ఆటోలతో పాటు మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల బ్రతుకులు కూడా వీధిన పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఫిట్నెస్ సెంటర్ల పేరుతో ఆటో కార్మికులతో ప్రభుత్వం ఆటలాడుతుందని వారు విమర్శించారు. ఆటో కార్మికుల పై పోలీస్, ఆర్టీవో అధికారుల దాడులను నియంత్రించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# పలు గ్రామాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్యశాఖ శిబిరాలు ఏర్పాటు



**తెర్లాం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలలో భాగంగా నారీ స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంగా ఉంటేనే బాగుంటుందన్న ఆలోచనతో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని బుధవారం కూనాయ వలస జన్ని వలస చీకటి పేట గ్రామ సచివాలయ పరిధిలోగల ఆయుష్మాన్ భారత్ హెల్త్ క్లినిక్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళలకు రక్తహీనత పౌష్టికాహారం లాభం శరీర ఆరోగ్య సమస్యలు వాటన్నింటినీ కలగలిపి ఈ శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలు పోషకాహారం అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు కాబడిన శిబిరాలను విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి రేగి రాంబాబు విద్యా శాఖ అధికారి జే. త్రినాధ రావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాడంగి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ పెరుమాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ అందరూ పిలుపునిచ్చారు.. ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వాములై స్వస్తు నారీ స్వశక్తి పరివార అభియాన్ పథకం ద్వారా పలు రకాల ఆరోగ్య సమస్యలు నివృత్తి చేసుకోవడానికి చక్కనైన మార్గమని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్త్రీ ఇంటిని కుటుంబాన్ని తీర్చిదిద్ది మహిళకు సరైన బలమైన శక్తిగా ఉండి ఆ కుటుంబాన్ని నడిపించగల శక్తి ఆమెకు ఉండాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు వారు వెల్లడించారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు స్త్రీలకు అధికంగా రొమ్ము క్యాన్సరు వైట్ డిశ్చార్జ్ 14 రకాల వ్యాధుల నుంచి బయటపడేందుకు ప్రాథమిక చికిత్సల కోసం హాజరై వారి సమస్యలు నివృత్తి చేసుకోవడానికి చక్కనైన అవకాశం మని తెలియజేశారు చీకటిపేట లో జరిగిన కార్యక్రమాల్లో పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ సామంతల వెంకటేష్ వారితోపాటు ఐసిడిఎస్ పెరు మాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ లు కార్యక్రమాలు పాల్గొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్త్రీలు తీసుకోవలసిన పోషక పదార్థాలను స్థాలుగా చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు మూడడ్ల పార్వతి బోడెల విజయబాబు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ శరత్**





**బొబ్బిలి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** మేనరికం, బాల్య వివాహాల పై తల్లి తండ్రులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళ పక్షపాతి అని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జన్మదినోత్సవం సందర్భంగా స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రి లో మున్సిపల్ చైర్మన్ శరత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. మేనరికం, బాల్య వివాహాల వల్ల అనారోగ్యంగా ఉన్న పిల్లలు పుడుతున్నారని చెప్పారు. పంటలకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని సూచించారు. బిపి, షుగర్, కేన్సర్, గుండె తదితర జబ్బులు మనం తినే ఆహారం వల్ల వస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సలహా తీసుకోవడం ద్వారా మించి ఆహార అలవాట్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సిఐటియు




**బొబ్బిలి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.శంకరరావు డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల బంద్ లో భాగంగా బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ లో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకంతో బేరాలు లేకపోవడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటోలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్, భీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు వలన ప్రభుత్వానికి రూ. వేల కోట్లలో ఆదాయం వస్తున్న వారి సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పట్టించుకొక పోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఫిజిక్స్ విభాగంలో ఉపాధ్యాయునిగా ఎంపిక



**చీపురుపల్లి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** మండలంలోని బెవరపేట గ్రామానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యాశాఖ వెల్లడించిన తుది జాబితాలో పిజిక్స్ సబ్జెక్టులో మహిళా విభాగంలో 75.5 మార్కులతో ఐదో స్థానం సాధించి ఉపాధ్యాయ పోస్టును దక్కించుకుంది. వివరాల్లోకి వెళ్తే ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న ఈమె డిగ్రీని ఎం.ఆర్. ఉమెన్స్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం బీఈడీని చీపురుపల్లిలో పూర్తి చేశారు. వివాహం జరిగిన తర్వాత ఉపాధ్యాయ పోస్టును దక్కించుకోవాలన్న తపనతో ప్రయత్నాలు చేసింది. చివరిగా ఇటీవల కూటమి ప్రభుత్వం జారీ చేసిన మెగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసినప్పటి నుంచి ఒకవైపు తన ఇద్దరి సంతానం అలనాపాలన. మరోవైపు డీఎస్సీ పై ఏకాగ్రతతో ముందుకు సాగింది. తన భర్త లూకలాపు శ్రీనివాసరావు తన సబ్జెక్టు కాకపోయిన్పటికీ తన కోసం సబ్జెక్టును నేర్చుకొని పాఠాలు చెప్పారని, ఆ పాఠాలే తనను పోస్టును దక్కించుకునేలా చేసాయని కృష్ణవేణి తెలిపారు. తన విజయం తన భర్తదేనని వినమ్రంగా చెప్పింది. రాబోయే రోజుల్లో మంచి బోధన చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతానన్నారు.

## స్వస్తి నారి సశక్తి పరివార్ అభిమాన్ కార్యక్రమం



**మెంటాడ, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం భాగంగా మెంటాడ మండలం చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జయతి గ్రామంలో డాక్టర్ ఉషారాణి మరియు డాక్టర్ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో మహిళలు ఆరోగ్యం ఉంటే కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందని ప్రధాన నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు రక్తహీనత క్యాన్సర్స్ లాంటి జబ్బులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి ఇవ్వడం ఈ క్యాంప్ ద్వారా మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ ఉషారాణి తెలియపరిచారు . జిల్లా అధికారులు డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో బుధవారం 17 నుండి అక్టోబర్ 02 తేదీ గాంధీ జయంతి రోజు వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించి మహిళకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని ఆమె అన్నారు సీజన్ వ్యాధుల వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వేడి నీళ్లు ఎక్కువ తాగాలని డాక్టర్ ఉషారాణి అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొట్టింగి దుర్గ, గ్రామ సర్పంచ్ బెవర మహేశ్వరి ఈవో అప్పలనాయుడు, హెచ్.వి.భవాని, హెల్త్ అసిస్టెంట్ సుధ నాయుడు సిహెచ్ఓలు, ఏఎన్ఎం కృష్ణవేణి ఆశా కార్యకర్తలు సచివాలయ వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా రైల్వే ఇంజనీరింగ్ విభాగంలో విశ్వకర్మ పూజ



**బొబ్బిలి, మేజర్ న్యూస్ :** ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ పరిధిలో ప్రతీ ఏటా నిర్వహించే శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ పూజ ఈసారి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బొబ్బిలి పట్టణం లో రైల్వే ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొదటి రోజు పూజలో ముఖ్య అతిథులుగా కుమార్ కౌశల్ (ఎస్.ఎస్.ఈ. ఇన్‌చార్జ్) హాజరై పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. గేలం కిరణ్‌కుమార్ (సెక్షనల్ ఇన్‌చార్జ్), చిన్నారావు (పార్వతీపురం సెక్షనల్), శంకర్‌రావు (జూనియర్ ఇంజనీర్) పాల్గొని విశ్వకర్మ భగవాన్ ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు బి.వి. రమణ (సి.ఓ.బి)తో పాటు పలువురు సిబ్బంది, కార్మికులు కూడా హాజరై భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమం సందర్భంగా భగవాన్ విశ్వకర్మను సకల శ్రామికుల ఆరాధ్యదేవతగా భావిస్తూ, ఆయన కృపతో భవిష్యత్తులో పనులు సాఫీగా సాగాలని, అందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని ప్రార్ధనలు చేశారు. రైల్వే డిపార్ట్మెంట్ పరిధిలో ప్రతి ఏడాది సంప్రదాయంగా నిర్వహించే ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.విశ్వకర్మ పూజలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు ఈ సందర్భంగా సహకారం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి పల్లె ఆరోగ్యవంతంగా ఉండాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి





**భోగాపురం, సెప్టెంబర్ 17: మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. బుధవారం సుందరపేట ఆసుపత్రిలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి దంత వైద్యురాలు రమ్య వినిపించిన ప్రతిజ్ఞలో అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి కార్యక్రమానికి నాంది పలకడం ఎంతో శుభదాయకమని, ఆరోగ్యమే మహాభాగ్యంగా మహిళా మణుల చేతుల్లోనే కుటుంబ ఆరోగ్యం ఉంటుందని గుర్తుచేసే ఈ నారీ శక్తి దోహదపడు తుందన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవణమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీవో భాగ్యలక్ష్మి, వైద్యాధికారులు వెంకటరమణ, అలేఖ్య, శాలిని, పోలిపల్లి వైద్యాధికారులు లక్ష్మణ, దివ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, సిహెచ్సి అభివృద్ధి కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, మాతా నవీన్, వరుపుల గిరి, కర్రోతు శ్రీనివాసరావు తదితర నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ : వైసీపీ



**చీపురుపల్లిసెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** కూటమి సూపర్ సిక్స్ హామీలు అమలు అట్టర్ ఫ్లాప్ అయ్యిందని వైస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు విమర్శించారు. పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో దేవర పొదిలాం, నిమ్మలవలస, పత్తికాయవలస పంచాయతీ లకు సంబందించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కమిటీలు, మండలం స్థాయి అనుభంద విభాగాలు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కళా వెంకటరావు నుంచి చంద్రబాబు నాయుడు వరకు కూటమి నాయకులు అందరూ సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని మీటింగులో వాళ్లకు వాళ్లే భజన చేసుకుంటున్నారంటూ ఎద్దేవా చేసారు. సూపర్ సిక్స్ లో వున్న హామీల్లో కొన్ని హామీ ఏమయ్యాయని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. ఇవన్నీ అమలుచేయని సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. రైతు సోదరులు యూరియా కోసం పడిగాపులు కాస్తూ, రోజులు తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్నారని, వారి మొర ఈ చంద్రబాబుకి వినిపించడం లేదా ప్రశ్నించారు. ఇది దృతరాష్ట్ర పాలన అని, ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సూపర్ సిక్స్ హిట్ అయ్యిందని సంబరాలు ఎలా చేసుకుంటారని నిలదీసారు. వైసీపీ లో గ్రామ, బూత్ స్థాయి కమిటీలు కీలక భూమిక పోషించాలని కార్యకర్తలకు సూచించారు. జగన్మోహన్ రెడ్డి 2.0 ప్రభుత్వం లో ఎవరు అయితే ఈ గ్రామ స్థాయి, బూత్ స్థాయిలో బాగా కష్టపడి పార్టీ కోసం పనిచేస్తారో పార్టీ వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గా చేసుకోవడమే మన లక్ష్యం గా అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని నాయకులకు, కార్యకర్తలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారుల శ్రీనుబాబు, జనార్ధన, చింతాడ లక్ష్మణరావు, చింతాడ చందరావు, బొల్లు గురునాయుడు, పెద్ది గోవింద, తమ్మిన కృష్ణ, ప్రభాత్ కుమార్, బంక రామకృష్ణ, నీలంనాయుడు, బాషా పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పెట్టుకున్న రెవెన్యూ అధికారులు



**బొబ్బిలి, సెప్టెంబర్ 17: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో గల,వివిధ నదీ ప్రాంతాల నుంచి ఇసుక ట్రాక్టర్లను బుధవారం రెవిన్యూ సిబ్బంది ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక తహసీల్దార్ ఎం శ్రీను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### సముద్రపు వేటకు వెళ్లి

## గంగమ్మ మృత్యు ఒడికి మృతికి చేరిన రాము

**– శోకసంద్రంగా మారిన చింతపల్లి**



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** పొట్టకూటి కోసమని గుజరాత్‌లో ఉన్న హీరావాలి సముద్రపు వేటకు పక్షం రోజుల కిందట వెళ్లిన చింతపల్లి మత్స్యకారుడు గంగమ్మ ఒడిలోనే మృత్యు ఒడిలోకి చేరుకున్న ఘటన మా కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నింపింది. మండలం లోని చింతపల్లి మధుర బర్రిపేట మత్స్యకార గ్రామానికి చెందిన బర్రి రాము (44) స్థానిక సాగర తీరంలో మత్స్య సంపదకు కావలసిన సరైన సదు పాయాలు లేకపోవడంతో పక్షం రోజుల కిందట భార్య పిల్లలను విడిచిపెట్టి గుజరాత్ సాగర తీరానికి సముద్రపు వేటకు వెళ్లాడు. వేటకు వెళ్లిన రాము హేరావలిలో వేటాడిన మత్స్య సంపదను అమ్ముకొని తిరిగి వస్తున్న సమ యంలో సముద్రపు ఆటుపోటులకు లోనై సముద్రంలోనే మృత్యువడిలోకి జారుకున్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. స్థానికంగా చింతపల్లి సాగర తీరంలో మత్స్యకారులు కావలసిన జెట్టి గాని, కనీస సదుపాయాలు గాని లేకపోవడంతో సముద్రపు వేట కోసమని గుజరాత్ వెళ్ళవలసిన పరిస్థితి మత్స్యకారులకు ఏర్పడుతోందని, సుధీర ప్రాంతాలకు వెళ్లిన వేటకారులు తిరిగి ఇంటి ముఖం పట్టకుండానే సముద్ర గర్భంలోనే మృత్యుడిలోకి చేరుకుంటున్నారంటూ మత్స్యకారులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా చింతపల్లిలో మంజూరైన జట్టిని ఏర్పాటు చేసి ఉంటే ఇటువంటి ఘటనలు జరిగి ఉండేది కావని జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న పేర్కొన్నారు. ఇప్పటికైనా జట్టి నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని మృత్యు ప్రమాదాల నివారించాలని ఈ సంద ర్భంగా చిన్నప్పన్న తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## భైరిపురంలో 'నారీ సశక్త' వైద్య శిబిరం

### 152మందికి ఉచిత వైద్యపరీక్షలు.

### డాక్టర్ అజయ్ కుమార్, అనిల్ రామ్ కుమార్ రెడ్డి



**మెరకముడిదాం సెప్టెంబరు 17 మేజర్ న్యూస్ :** మండలంలోని భైరిపురం గ్రామంలో బుధవారం స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామం లో డాక్టర్ ఎ . అజయ్ కుమార్ , డాక్టర్ ఎన్.అనిల్ రామ్ కుమార్ రెడ్డి ఆద్వర్యం లో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అలాగే మెరక ముడిదాం పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అజిత్ కుమార్ సోమలింగాపురం లో క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో 152 మందికి తనిఖీలుచేసి ఉచితంగా మందులు ఇచ్చారు. ఈ 152 మందిలో 42 మంది కౌమారదశలో ఉన్న పిల్లలుకాగా, 110 మందికి మహిళలు. వీరికి వైద్యపరమైన తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కౌమరదశ పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, కొన్ని సూచనలు అందజేశారు. మహిళలకు పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసువలసిన ముందు జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బైరిపురం మెడికల్ క్యాంపులో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి స్థానిక సర్పంచ్ పి. విజయకుమారి, సోమలింగాపురం మెడికల్ క్యాంప్ లో డాక్టర్ అజిత్ కుమార్, మండల రెవెన్యూ అధికారి ఎ.సులోచన రాణి పాల్గొన్నారు. ఎంపీటీసీ పి. కృష్ణమూర్తి, స్థానిక నేతలు మాజీ సర్పంచ్ కె. ధనుంజయ్, డాక్టర్ ఎ. మురళీకృష్ణ, ఎంపీహెచ్ఈఓ, పీహెచ్ఎన్ వి.రాధాభాయ్, స్థానిక జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్. రాంబాబు, ఎమ్ఐహెచ్ పి గాయత్రి, ఏఎన్ఎం ఎమ్. రామలక్ష్మి, ఆశ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఎమ్ఎల్ హెచ్ పీ ఎస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.సోమలింగాపురం మెడికల్ క్యాంప్ లో డాక్టర్ అజిత్ కుమార్, మండల రెవెన్యూ అధికారి ఎ.సులోచన రాణి స్థానిక సర్పంచ్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# నాడు మావోయిస్టుల అడ్డా పంచాయతీలల్లో ఆకస్మిక సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే నిమ్మక







**సీతంపేట సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీ లో ఒకప్పుడు మావోయిస్టులకు అడ్డాగా ఉన్న పూతికవలస, మర్రిపాడు, చినబగ్గ, కీసర జోడు పంచాయతీ ల్లో పాలకొండ కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పర్యటించారు. ప్రస్తుతం మావోయిస్టు లు ఉనికి లేకపోవడం తో ఎస్ ఐ అమ్మన్న రావు నేతృ త్వంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. కొండబారేడు, పాలకొండ దళాలు ఆ ప్రాంతంల్లో కార్యకలాపాలు నిర్వహించే వారు. అప్పట్లో ఎమ్మెల్యే జయకృష్ణ తండ్రి గారు స్వర్గీయ నిమ్మక గోపాల్ రావు ఆ ప్రాంతంలో పర్యటించే వారు.ప్రస్తుతం ఉనికి లేదు. సీతంపేట మండలం చిన్నబగ్గ గ్రామ సచివాలయాని ఆకస్మికంగా సందర్శిన పాలకొండ నియోజక వర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సంబంధిత సమస్యల పై ఎక్కడికక్కడే సచివాలయ సిబ్బంది కి సూచనలు ఇచ్చారు. గ్రామం లో మంచినీటి సమస్య పై గ్రామీణ నీటి సరఫరా విభాగం వాటికి ఫోన్ చేసి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించియున్నారు. అలాగే పూతికవలస గ్రామ సచివాలయాని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామాలలో కావలసిన సౌకర్యాల కోసం ఆరా తీయగా, తుంబలి లో ఒక సి.సి రోడ్డు, కరెంట్ పోల్స్, తుంబలి గూడలో సి.సి రోడ్లు, కొత్తగూడ కు సి.సి రోడ్లు మరియు బెనారాయ్ గెడ్డకు రిటైనింగ్ వాల్ మరియు మర్రిపాడు నుండి పూతికవలస కు గల బి.టి రోడ్డు మరమ్మతులు కూడా మంజూరు చేయమని గ్రామస్తులు కోరగా, సదరు పనులు మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పూతికవలస గ్రామం లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ నిమ్మక జయకృష్ణ తనిఖీ చేశారు. బాలికలతో ముచ్చటించి మెనూ అమలు జరుగుచున్నదా లేదా అని ఆరా తీసి తెలుసుకున్నారు. పిల్లల చదువులపై ఆరా తీశారు. ప్రభుత్వం బాల బాలికలకు కల్పిస్తున్న మౌలిక వసతులు పై వారికి అవగాహన కల్పించారు. ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించ వలసిందిగా సూచించియన్నారు. మర్రిపాడు గ్రామ సచివాలయాని సందర్శించారు. గ్రామస్తులు మంచినీటి పథకం గల మోటార్ విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుల వలన తరచూ పడవుతుందని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు అదనపు పాఠశాల భవనం మంజూరు చెయ్యమని, కొత్తూరు నుండి చిన్నబగ్గ, మర్రిపాడు మీదుగా పూతికవలస గ్రామానికి బస్సు వేయించాలని, కొరియండగా, సమస్యలు పరిష్కరిస్తామని గౌరవ ఎమ్మెల్యే హామీనిచ్చారు. కీసరజోడు గ్రామ సచివాలయాన్ని పరిశీలించిన గ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ. అన్నదాత సుఖీభవ పథకం లో అర్హులుగా ఉండి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందని వారికి వెంటనే చర్యలు తీసుకొని మంజూరు చేయించమని సిబ్బందిని ఆదేశించి తున్నారు. యూరియా సరఫరా తక్కువ వచ్చిందని, రైతులకు సరఫరా పెంచాలని కోరుతున్నారు. తల్లికివందనం పథకం మరియు వితంతు పింఛనుల అర్హత ఉండి రానివారికి వెంటనే ప్రభుత్వం నుండి మంజూరు అయ్యేట్టు చర్యలు తీసుకోవలసించిగా ఆదేశించియున్నారు. కీసరజోడు నుండి పెద్దదిమిలి రోడ్డు లో గెడ్డ పై ఉన్న బ్రిడ్జి కుంగిపోయింది అని, వెంటనే నూతన బ్రిడ్జి మంజూరు చేయమని, అంగన్వాడీ బిల్డింగ్, జి.సి.సి. డిపో భవనం మంజూరు చేయమని గ్రామస్తులు కోరుయుండగా, మంజూరుకు చర్యలు తీసుకుంటామని గౌరవ ఎమ్మెల్యే జయ కృష్ణ హామీ ఇచ్చారు. ఆయన తో పాటు ఏ ఎం సి చైర్మన్ సంధ్యారాణి, ఐటీ డి ఏ టీడీపీ కోర్డినేటర్ ఐ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా వైద్య శిబిరాలు

### – పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్‌ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, సెప్టెంబర్17, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మంను విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు.ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాల పరిధిలోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.

ఈనెల గురువారం గొట్టి వలస, పెద్దూరు గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగు తుందన్నారు.అదే విధంగా 22వ తేదీన ఉల్లిభద్ర, 23వ తేదీన ఉద్దవోలు,24వ తేదీన సన్యాసి రాజుపేట గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగు తుందన్నారు.వైద్య శిబిరంలో దీర్ఘ కాలిక వ్యాదులు బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,మహి ళలు,కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు,పోషకాహార ఆవశ్యకత, ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్,క్షయ నిర్ధారణ పరీక్షలు, నిక్షయ్ మిత్రల నమోదు,సికిల్ అనీమియా పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, బహిష్టు పరిశుభ్రతపై అవగాహన, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అంద జేయడంతో పాటు పలు వైద్య సేవలు అందించడం జరుగుతుంద న్నారు.ఈమేరకు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అక్టోబర్ 1వ తేదీన ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

## మెగా డిఎస్‌సిలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా నరేంద్ర

### – 19వ తేదీన నియామక పత్రం అందుకోనున్న నరేంద్ర – అభినందించిన గుంట్రెడ్డి శంకర్రావు,రాంబాబు తదితరులు

గరుగుబిల్లి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్:ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని రావివలస గ్రామానికి చెందిన తెర్లాపు నరేంద్ర (నాని) ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ గా ఎంపిక కావడంతో గురువారం అమరావతిలో నిర్వహించనున్న అభినందన సభలో నియామక పత్రం అందుకోనున్నారు.రావివలస గ్రామానికి చెందిన తెర్లాపు నరేంద్ర ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ లో 17 ర్యాంకు సాధించారు. గ్రామానికి చెందిన తెర్లాపు నరేంద్ర ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా గురువారం నియామక పత్రం అందుకోనున్న నేపథ్యంలో గుంట్రెడ్డి శంకర్రావు, గుంట్రేడ్డి రాంబాబు, తదితరులు అభినందనలు తెలియజేశారు.



## అన్యాయమైపోతున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు

### గత 20 ఏళ్ల సర్వీసు వృధా అయ్యిందంటున్న వైనం – తమను ఆదుకొని ఉద్యోగ భద్రత కల్పించాలి

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 17 :** మెగా డీఎస్సీ వారి పీక మీద కత్తిలాగా పడింది. తాము గత 2003వ సంవత్సరం నుండి గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలో మొట్టమొదట అప్పట్లో గెస్ట్ ప్రాతిపదికన ఉపాధ్యాయులుగా వృత్తిని ప్రారంభించి తదనంతరం కొన్ని ఏళ్ల తర్వాత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం వీళ్లందరినీ ఆప్కోస్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుడిగా నామకరణం చేసి కంటి తూర్పు చర్యగా జీతాలను ఇస్తుండేది. అదే ప్రస్తుతానికి కంటిన్యూ అవుతుంది. అయితే వీళ్ళందరూ తమకు కాంట్రాక్టు రెసిడెంట్ ఉపాధ్యాయులు గానో, మినిమం టైం స్కేలు ప్రాతిపదికన తమకు ఉద్యోగ భద్రత దక్కుతుందతో ఎదురు చూస్తున్న నేపథ్యంలో మెగా డీఎస్సీ పేరుతో గిరిజన గురుకుల కళాశాలలు, పాఠశాలల్లో 1143 పోస్టులను నింపేసింది. అయితే గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలో శాశ్వత ప్రాతిపదికన పోస్టులను నింపేందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఎందుకంటే గిరిజన గురుకుల పాఠశాలలో కళాశాలలో పోస్టులన్నింటినీ ప్రత్యేక ప్రాతిపదికన నోటిఫికేషన్ ఇచ్చి నింపాలని నిబంధనలో ఉన్నప్పటికీ అవేమీ లేకుండా ప్రస్తుత ప్రభుత్వం ఆయా కళాశాలలో పాఠశాలల్లో ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉన్నారన్న ధ్యాసే ఏమాత్రం లేకుండా ఖాళీగా ఉన్నాయన్న ఉద్దేశంతో డీఎస్సీ నోటిఫికేషన్‌లో కలిపేసి పోస్టులు అన్నింటిని భర్తీ చేసింది. ఇదిలా ఉండగా.. 2003 వ సంవత్సరం నుంచి అరకొర జీతాలతో భార్యాబిడ్డలతో బానిసలుగా ఉపయోగించుకుని గిరిజన గురుకుల విద్యాసంస్థల అధికారులు ఈ పోస్టులన్నింటినీ నింపడం ఎంతవరకు సమంజసమని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన గురుకుల పాఠశాలల్లో తాము చాలీచాలని జీతాలతో నేటి వరకు నెట్టుకొచ్చామని మా సేవలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఎన్ని వెనుకలు సమర్పించిన వాటన్నింటినీ బుట్ట దాఖలు చేసి శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయడం సమంజసం కాదని వాపోతున్నారు. తామే లేకపోతే గిరిజన గురుకుల విద్యా వ్యవస్థ ఈపాటికి ఎలా ఉండేదో పరిపాలకులు అర్థం చేసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రంలో సుమారు 198 గిరిజన గురుకుల పాఠశాలలో కళాశాలలు ఉన్నప్పటికీ వీటిల్లో సుమారు 1643 ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీళ్ళందరూ అత్యధిక క్వాలిఫికేషన్ తో అయితే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారుల పర్యవేక్షణలో డెమోలు నిర్వహించి టెస్టులను కూడా నెగ్గి అధిక మార్కులతో ఉన్న అభ్యర్థులను అప్పట్లో ఎంపిక చేశారు. కానీ వారందరికీ ఇప్పుడు అగమ్య గోచరంగా ఉంది. నేడో,రేపో గురుకుల పాఠశాలలకు రానున్న ఉపాధ్యాయుల్లో తమ పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. తమకు కనీసం పదో, ఇరవయ్యో మార్కులు కూడా కలపకుండా డిఎస్సి ని నిర్వహించి పోస్టులను నింపడం ఎంతవరకు సమంజసం అని వాపోతున్నారు.తాము ఏళ్ల తరబడి ఇవే పోస్టులను అట్టే పెట్టుకుని భవిష్యత్తులో తమకు సిఆర్టి లుగా కన్వర్ట్ చేసి జీతాలను పెంచకపోతారా అనే అత్యాశతో ఎదురు చూసి చూసి నేడు తమ జీవితాలను పాడు చేసుకున్నామని పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఇటు డీఎస్సీలో ఎంపిక కాక, తాము పనిచేస్తున్న గిరిజన గురుకుల పాఠశాలల్లో అవుట్సోర్సింగ్ పోస్టులకు కానక తల్లడిల్లు పోతున్నామని పలువురు హాట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీలో రాసేందుకు కూడా కొంతమంది అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు వయసు కూడా దాటిపోయిందని తాము ఇప్పుడు ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లిలిలోకేష్, సంధ్యారాణి హామీలు నీటిమూటలేనా: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూడా నీటి మూటలుగా మారాయని అభ్యర్థులు అంటున్నారు. ఎన్నికల ముందు లోకేష్ పాదయాత్రలో భాగంగా కలిసిన గిరిజన గురుకుల టీచర్లు తమను సీఆర్టీలుగా చేసి, జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరగా తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకందరికీ తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ కూడా నేటికీ ఆ హామీలు నీటి మూటలుగా మారాయని అంటున్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి కూడా పలుమార్లు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కూడా కలగానే మిగిలాయని ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీకు ఉద్యోగ భద్రత కల్పించి సీఆర్టీలుగా చేసేందుకు తాను హామీ ఇస్తున్నాను అన్న సంధ్యారాణి మాటలు కూడా నేడు లేవని, తానేమీ ఈ విషయంలో చేయలేనని చేతులెత్తేశారని పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురుకులాలకు కొత్త టీచర్లు వచ్చి చేరిన వెంటనే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎరువులపై రగడ
# సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ అధికారిని నీలదీసిన సర్పంచులు, ఎంపిటిసిలు



**సీతంపేట సెప్టెంబర్ 17మేజర్ న్యూస్ :** సీతంపేట మండలపరిషత్ సర్వ సభ్య సమావేశం మంగళవారం కోరం లేక వాయిదా పడిన నేపథ్యంలో బుధవారం ఎంపిపి బి ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఐయితే మంగళవారం హాజరైన సర్పంచులు కొంత మంది రాలేదు. ఎంపిటిసిలు కోరం ఉండడంతో సమావేశం జరిపించి మమ అనిపించారు. వ్యవసాయం పై చర్చ జరిగినప్పుడు సర్పంచులు, ఎంపిటిసిలు ఎరువులు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని వ్యవసాయఅధికారిని వాహినిని నీలాదీశారు. ఇండెంట్ పంపించామని ఎరువులు వస్తే రైతులకు అందజేస్తామని ఆమె బాబులిచ్చా రు. ఎప్పుడు వస్తాయ్ ఎప్పుడు ఇస్తారు ఈ లోగా పుణ్యకాలం దాటిపోతుందని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యా శాఖపై ఎం ఈ ఓ ఆనంద్ రావు వివరిస్తుండగా కడగండి సర్పంచ్ ప్రవీణ్ తనకు తెలకుండా పాఠశాల భవనం ఎలాకడుతున్నారని నీలాదీశారు. సంబంధిత ఏ ఈ ద్వారా భవనాలు నిర్మాణం జరుగుతున్నాయని ఎం ఈ ఓ ఆనంద్ రావు బాబులిచ్చారు.

ఐయితే ఇకపై పాఠశాల భావనా లు నిర్మిస్తే సర్పంచులకు తెలియ జేస్తా మన్నారు. విధ్యుత్ స్థంబాలు మార్చమని ఇదేళ్లుగా కోరుతున్నా అధికారులు నుండి స్పందన లేదని జిల్లేడుపాడు సర్పంచ్ తిరుపతి రావు విద్యుత్ అధికారులు ను నీలాదీశారు. గృహాలు పై ఏ ఈ వెంకటేష్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పై ఈ ఈ నాగభూషణం రోడ్లు, గోశాలాలు,పై నివేదిక వివరించారు. మంజూరుఇయిన రోడ్లు, గోశాలాలు, తదితర వివరాలు సర్పంచులు, ఎంపిటిసిలకు తెలియ జేయాలని ఎంపిపి ఆదినారాయణ ఏ ఈ నాగభూషణ్ కు సూచించారు, ఐ సి డి ఎస్, పశు సమర్ధక శాఖ, వెలుగు, ఎన్ ఆర్ జి ఎస్, పథకాలు పై సంబంధిత అధికారులు శ్రీనివాసరావు సాగర్, గౌరి తదితరులు వివరించారు. అన్నిశాకలు పై చర్చ మమ అని సమావేశం ముగించారు. ఎం పిడిఓ బిబి మిశ్రా, పంచాయతీ కార్య దర్శి బి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ కోరారు.మండల పరిధి లోని చినగుడబ గ్రామంలో స్వస్త్ నారీ స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగముగా బుధ వారం గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలను అందజేశారు. ఈ సందర్భం గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా ఉచిత వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం మందులను అందజేశారు మందులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా రక్తహీనతపై అవగాహన కల్పించేందుకు పౌష్టికాహార ప్రదర్శన ను ఏర్పాటు చేశారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.మహిళల సమా జానికి పునాదులని వారి ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని పేర్కొన్నా రు.వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వ హించడంతోపాటు ఉచితంగా మందులను అందజేయడం జరుగు తుందన్నారు.స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వచ్చే నెల రెండవ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిలి దుర్గాప్రసాద్, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చింతాడ ఉదయకుమారి, బురిడి ఫకీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి - ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- కేజీబీవీలో ఉపాధ్యాయులకు ప్రతినెల జీతాలు అందించాలి - పిఆర్‌టియు అధ్యక్షులు ఓలేటి తవిటినాయుడు



**మక్కువ, సెప్టెంబర్ 17,(మేజర్ న్యూస్) :** ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఓలేటి తవిటి నాయుడు కోరారు. బుధవారం నాడు మక్కువ మండలం లో జరిగిన సభ్యత్వాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచి, ప్రభుత్వం పాఠశాలలో కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అపస్మృతంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో గల ఉన్నత పాఠశాలలో పర్యటించి ఉపాధ్యయులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. కేజీబీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యయుల జీతాలు ఆలస్యం కాకుండా ప్రతి నెల చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పని చేయించు కోవడం ఎంత ముఖ్యమో.. పనిచేసిన వారికి జీతం చెల్లించడం అంతే ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కోసం మన అందరి ఎమ్మెల్సీ డాక్టర్ గాదే శ్రీనివాసలు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధ్య సమస్యలు పరిష్కారానికై పి ఆర్ టి యు ఎప్పుడూ ముందుంటుందనీ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమము లో మండల పి ఆర్ టి యు నాయకులు చింతాడ అప్పారావు, సత్యం నారాయణ, మండల వెంకట రావు , గణేష్ , పైడిపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న రంగు నాయుడు



**మక్కువ, సెప్టెంబర్ 17,(మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు తనను నమ్ముకున్న కార్యకర్త కుటుంబం పై తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రమైన మక్కువ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కిల్లంపూడి శ్రీనివాసరావు ఇటీవలే అనారోగ్యం కారణాలవల్ల మృతి చెందారు. ఈ నేపథ్యంలో కార్యకర్త మృతికి చింతిస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో మృతిని భార్య కిల్లంపూడి భారతి కి తక్షణ ఆర్థిక సహాయంగా 15 వేల రూపాయలు నగదును అందిస్తు ఆ పేద కుటుంబాన్ని ఆదుకున్నారు.

## గరుగుబిల్లి పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత

హెచ్ఎం సింహాచలంనాయు డు,గుల్ల శంకర్రావు ఆధ్వర్యంలో కార్యక్రమం

స్వచ్ఛ విద్యాలయం కోసం నిరంతరం కృషి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గరుగుబిల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో బుధవారం ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల పరిసరాలు పరిశుభ్రం చేశారు.అదే విధంగా విద్యార్థులకు చేతులు కడగడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా నీటిని పొదుపుగా వాడటం వర్షపు నీటి సంరక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సింహా చలంనాయుడు తెలిపారు.విద్యా ర్థులను పాఠశాలలోనే కాక ఇంటిలో కూడా పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా ఫుల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుల్ల శంకర్రావు, సిఆర్ఎంటి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధలిలో మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం అర్దలి గ్రామ సచివాలయం పరిధిలో భారత ప్రధాని మంత్రివర్యులు నరేంద్ర మోడీ జన్మదిన సంద ర్భంగా స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ సూచనల మేరకు పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మలేరియా జోనల్ ఆఫీసర్ డాక్టర్ వి మోహన్ రావు , ఏం సింగ్ పురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకర్ , ఏఎన్ఎమ్స ఆశా వర్కర్లు తదితరు మెడికల్ సిబ్బంది మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా అర్దలి గ్రామ ప్రజల కు మంచి వైద్య సదుపాయం అందించినందుకు సచివాలయం కు సంబంధించినటువంటి గ్రామాల పెద్దలు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఈనెల 19న ఉపాధి హామీ ప్రజా వేదిక

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుమ్మలక్ష్మీ పురం మండలంలో ఉన్న 27 పంచాయతీలలో గత ఏడాది నిర్వహించిన ఉపాధి హామీ పనులకు గాను ఈనెల 19న ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో ఎల్.శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీవో ఎం. మహేష్ లు తెలిపారు. ఈనెల 6 నుండి 18 వ తేదీ వరకు 27 పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందాలు నిర్వహించిన మేరకు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు ఇతర శాఖ అధికారులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది హాజరుకావాలని కోరారు.

### కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ

## ఉద్యమానికి మద్దతు పలకండి

**కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు విజ్ఞప్తి**




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) :** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమం పురస్కరించుకొని చేపడుతున్న సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ, ప్రజల ఓట్లను దోచుకుని మూడోసారి గద్దెనెక్కిందన్నారు. ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడి, లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించి, ఉన్న ఓట్లను తొలగించి, బిజెపి ఓట్ చోరీకి పాల్పడిందని, దీనివల్ల నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా, వారికి నచ్చిన నాయకులను ఎన్నుకొనే అవకాశాన్ని కోల్పోయారని పేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ తమ ఓటును హక్కుగా పొందాలనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, కాగా, కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా మరియు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెడుతూ..ఓట్ చోర్-గద్దీ ఛోడ్ అంటూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సారధ్యంలో ఓటర్ల జాబితా అవకత అవకలపై దేశవ్యాప్త ఉద్యమానికి పిడికిలి బిగించిందన్నారు. ఇందుకుగాను, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ), ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపిసిసి) ల ఆదేశాల మేరకు ప్రతి పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాలలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు సంతకాల సేకరణ ఉద్యమాన్ని తలపెట్టిందని, ఇందులో భాగంగా మన కురుపాం నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించనున్న సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, తమ సంపూర్ణ మద్దతు తెలిపి సంతకాల సేకరణ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని చిన్నారావు విజ్ఞప్తి చేశారు.

## నేడు ఏరియా ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో గురువారం మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కడియం చిరంజీవి తెలిపారు. ఈ వైద్య శిబిరం లో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్, టీబీ, రక్తహీనత, సికిల్ సెల్ అనీమియా, గర్భిణీ తనిఖీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు, రక్తదాన శిబిరం, ఆరోగ్యానికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం, గర్భిణీ స్త్రీ తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం,మరియు ఆయుర్వేద వైద్యం లో సలహాలు సూచనలు చికిత్స గురించి వివరిస్తారన్నారు. ఈ వైద్య శిబిరం లో అన్ని రకముల స్పెషలిటీ సేవలు లభ్యమగును.ఈ వైద్య శిభిరంని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా ఉచిత వైద్యం





**పార్వతీపురం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా జిల్లాలోని మహిళలందరికీ ఉచిత వైద్య సేవలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రజా సామాన్య వైద్య ఆరోగ్యశాల ప్రాంగణంలో ఏర్పాటు స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నేటి నుండి అక్టోబర్ 2 వరకూ ఈ ఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. మహిళలే సమాజానికి పునాదులని, వారి ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని తెలిపారు. ప్రతీ మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే అనవసర ఖర్చులు తగ్గుతాయని, తద్వారా డబ్బులు ఆదా అవుతుందని సూచించారు. అక్టోబర్ 2 వరకూ జరిగే ఈ వైద్య సేవలలో మహిళలకు అన్ని టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మందులు కూడా ఉచితంగానే ఇస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు. ప్రతీ మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఈ స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.యశ్వంత్ రెడ్డి,సబ్ కలెక్టరు ఆర్.వైశాలి, అడిషనల్ ఎస్.పి అంకిత సురానా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.భాస్కర రావు, జి.నాగభూషణ రావు డి.సి.హెచ్ .ఎస్,రాష్ట్ర నోడల్ అధికారి డా. గీతా పద్మజ, మహిళా శిశు సంక్షేమ అధికారి డా. టి.కనకదుర్గ, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.శ్రీనివాస రావు,మున్సిపల్ చైర్మన్ జి.గౌరీశ్వరి, మండలాధ్యక్షులు మజ్జి శోభారాణి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రంలో ఘనంగా విశ్వకర్మ మహాయజ్ఞం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో శ్రీవిశ్వకర్మ జయంతి కార్యక్రమమును శ్రీ ఉమా రామలింగేశ్వర విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ ఉమారామ లింగేశ్వర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అజ్జరాపు కాశీవిశ్వేశ్వర రావు, కిరణం పల్లి తిరుపతిరావు , చింతాడ తవిటాచారి, భోగి శంక ర్రావు శంభాన కృష్ణ, అంపిలి పార్వ తీశం, కట్టోజు కుమారస్వామి, ముగడ పోలిరాజు, ఎచ్చెర్ల వీరభద్రాచారి తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఉదయం విగ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, రక్షా బంధనం, పూర్ణాహుతి, అఖండ దీపారాధన , స్వామివారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవములు, అభిషేకములు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు గ్రామ పురో హితులు సరిపల్లి రవిశాస్త్రి ఆధ్వ ర్యంలో జరిగాయి.విశ్వకర్మ జయం తి సందర్భంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరి గింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్య క్షులు కొమ్మనాపల్లి గౌరీశ్వరరావు, బాబురావు, శ్రీనివాస్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామా లకు చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నాయకులు




**గరుగుబిల్లి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పార్వతీ పురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వ హించిన రక్తదాన శిబిరంలో మండల బిజెపి నాయకులు బుధవారం పాల్గొ న్నారు.ఈసందర్భంగా పార్వతీపు రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, బిజెపి నాయకులు కలిశెట్టి నరసింగరావు, ఉద్దవోలు సత్యం, తదితరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన మండల బిజెపి నాయకులను పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయ కులు తుమ్మగుంట శంకర్రావు, కునుకు శంకరరావు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**సీతానగరం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శంకర్ ఫౌండేషన్ మరియు హిందుస్థాన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్తాలిక్ దీపిక రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత వైద్యం మందులను పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరానికి 86 మంది కంటి రోగులు వచ్చారు అందులో 51 మందికి కంటి ఆపరేషన్లు పడతాయని వారిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు మిగతా 17 మందికి ఉచిత కంటి అద్దాలు ఇవ్వబడతాయన్నారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పి ఉషారాణి సిహెచ్ఓ వెంకటరమణ, భవాని, జేఆర్ క్యాంప్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కౌలు చట్టం తీసుకురావాలి

**ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్**



**సీతానగరం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** నూతన కౌలు చట్టం తీసుకు రావాలి. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు వెంటనే కౌలు రైతులకు జమ చేయాలి ఏపీ కౌలు రైతు సంఘం పార్వతీపురం మండలం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి డిమాండ్ చేస్తారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది, పాత చట్టం దుర్మార్గమైనదని,ఆ లోపాలను సవరిస్తామని,తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. దానితోపాటు ముసాయిదా చట్టాన్ని ప్రజల ముందు పెట్టి పలు ప్రాంతాలలో రైతు, కౌలు రైతు,సంఘాల ప్రతినిధులు అధికారులతో అభిప్రాయ సేకరణ కోసం సమావేశాలు,సదస్సులు నిర్వహించింది, పాత చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటిన ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి ఇంతవరకు ఆమోదించలేదు కౌలు రైతు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాత ప్రభుత్వాలు అడుగుజాడల్లోనే నూతన ప్రభుత్వం నడుస్తుందని భూస్వాములకి భూ యజమానులకి టిడిపి కూటమి లొంగిపోయిందా?అనే అనుమానాలు కలుగుతున్నాయి,కాబట్టి ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించినట్లు వెనువెంటనే ఈ నెల 22న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అయినా ముసాయిదాపై చర్చించి ఆమోదించి కొత్త చట్టం తీసుకురావాలని, రాష్ట్రంలో ఎక్కువగా వ్యవసాయం సాగు చేస్తున్నది కౌలు రైతులు అని వీరంతా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు వీరికి అందటం లేదని కష్టకాలంలో వీరు నష్టాలు పాలవుతున్నారని,ప్రభుత్వం వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, యజమానులకు లాభం చేకూర్చే పాత చట్టాన్ని రద్దుచేసి నూతన కౌలు రైతు చట్టాన్ని అమలు చేయాలని, పై సమస్యల సాధనకై ఈనెల 22 న జరుగు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాము. శంకర్రావు, ఆర్ శ్రీనివాసరావు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపులపై అవగాహన చేస్తూ ఆర్‌బిఐ కరపత్రం విడుదల

**టెక్కలి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం కళాశాలలో బుధవారం ఎం.బి.ఏ విద్యార్థుల కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి. అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తూ, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ వర్క్‌షాప్‌కు శ్రీకాకుళం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ పేడాడ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–%"ప్రతి ఒక్కరూ డిజిటల్ చెల్లింపుల పద్ధతులను అలవాటు చేసుకోవాలి. నగదు రహిత లావాదేవీల ద్వారా పారదర్శకత పెరుగుతుంది. బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించుకోవడం ద్వారా ఆర్థిక భద్రత కలుగుతుంది. అందరూ బ్యాంకింగ్ వ్యవస్థలో భాగస్వాములై,బ్యాంకు ఉత్పత్తులు మరియు సేవలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి టి నాగరాజు, ప్రిన్సిపాల్ ఎ ఎస్ శ్రీనివాస్ రావు, డీన్ డి. విష్ణుమూర్తి, హెచ్ ఓ డీ ప్రొఫెసర్ బి. శివకుమార్,



ప్రొఫెసర్ కె. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లు ఎస్. హరిబాబు, ఎ.హరినాథ్, ట్రైనర్లు యు.రాజేష్ మరియు పి. రుద్ర విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ, డిపాజిట్ పద్ధతులు, మరియు బ్యాంకింగ్ సేవల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోడీ జన్మదిన వేడుకలు



**టెక్కలి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా సేవ పక్షోత్సవంలో భాగంగా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో దేశ సేవే పరమావధిగా మొదట దేశం తరువాతే మనం అని ఆలోచనతో తన 75 వ ఏటలో కూడా రోజుకి 16 గంటలు పనిచేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం విశ్వకర్మ పూజలో పాల్గొని.పర్యావరణమే పరిరక్షణగా వివిధ స్థలంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపు లక్ష్మీనారాయణ,టెక్కలి నియోజకవర్గం నాయకుడు అన్నెపు ఉమామహేశ్వరరావు, దూపాన రాజ కుమార్ రెడ్డి సంతబొమ్మాలి మండల అధ్యక్షు జాయి జోగారావు, కోటబొమ్మల మండల అధ్యక్షులు మెట్ట తిరుమలరావు, మండల జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, శాసనపూరి శ్రీను, ఉపాధ్యక్షులు పాటోజు నాగేంద్ర, ఒడిస బాబురావు(ఆర్మీ),పిట్ట రామ్మోహన్ రావు,దివాకర్ రావు గారు,పాలిన మహేష్, చింతాడ చిన్నారావు,చింతాడ శ్రీను,మార్పు నాగు,బొడ్డ ఉమా బాబు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాడాన రాజుకు అభినందన..

**పోలాకి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాడాన రాజు ను స్కూల్ టీచర్స్ అసోసియేషన్ తరపున అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని చందన రావు మాట్లాడుతూ పాఠశాల పట్ల అంకితభావం, వృత్తిపట్ల నిబద్ధతే రాజు కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తెచ్చి పెట్టాయని అన్నారు. సాంఘిక శాస్త్ర విషయ నిపుణులు గా, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయులకు ,విద్యా రంగానికి రాజు విశిష్ట సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. సంఘ జిల్లా నాయకులు బి.రామారావు, దాలప్పన్న మాట్లాడుతూ వినూత్న బోధన పద్ధతులతో విద్యార్థుల



ఆకట్టుకునే విధంగా బోధించగల విషయ నిపుణులు రాజు అని అన్నారు. తాను ఏ పాఠశాలలో పనిచేసినా , ఆ పాఠశాలను విద్యాపరంగా అభివృద్ధిపథంలో నిలపడం రాజు కే స్వంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు బగాతి రామారావు, డి.దాలప్పన్న, ఎస్.మురళి, చింతాడ లక్ష్మణరావు,

# ఘనంగా విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు



**పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి పలాస లో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పలాస ఆర్టిసి కాంప్లెక్స్ దరి అప్పయ్య దొర రోడ్డు లో విశ్వకర్మ శిల్పి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజలను ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాయల మల్లేశ్వరరావు,సింహాద్రి ప్రసాదరావు, సంతోష్ కుమార్ మహరాణ సహాయ కార్యదర్శి లక్కోజు తిరుపతిరావు,కోశాధికారి పొట్నూరు సదానంద ఆచారి,గౌరవ అధ్యక్షులు బూరగాపు తులసీదాస్ ఆచారి, ఎల్.రామారావు,కొండపల్లి అర్జున్, కురుమోజు కృష్ణారావు,నరేంద్ర మహరాణ, మనోజ్ మహరాణ మరియు కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. మూడు రోజులు పాటు ఈ ఉత్సవాల జరుగుతాయని శనివారం నాడు అన్న సమారాధన తదుపరి సాయంత్రం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని సంఘ అధ్యక్షుడు రాయల.మల్లేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా పలాస రైల్వే స్టేషన్ మరియు కాశీబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధిలో కామాక్షి స్వర్ణ సంక్షేమ సంఘ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ హాలు నందు స్వర్ణకారులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మను తమ ఆదిదేవునిగా,కులదైవంగా పేర్కొంటూ వేద మంత్రోచ్చారణల తో యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా అంగ రంగ వైభవంగా పూజలు నిర్వహించడంతో మున్సిపాలిటీలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ స్వామి వారి దర్శనం కోసం భక్తులు భక్తి పారవశ్యంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరసన్నపేటలో దాహం కేకలు..

**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరదిలో గత మూడు రోజులుగా త్రాగునీటి సరఫరా జరగకపోవడంతో త్రాగునీటికై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంచినీటి కోసం బుధవారం ఉదయం పెద్ద క్యూ లైన్ ఏర్పడింది. త్రాగునీటి కోసం ఇలాంటి ఇబ్బందులు గతంలో ఎన్నడూ చూడలేదని, ఒకటి





రెండు రోజులపాటు సమస్య ఏర్పడినా ప్రజల కోసం గ్రామపంచాయతీ అధికారులు ట్రాక్టర్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేవారు ప్రస్తుతం పూర్తిగా పట్టించుకోకపోవడం పట్టణ ప్రజల దురదృష్టమని, అధికారుల నిర్లక్ష్యానికి పెద్ద ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. నీటి సరఫరా ఇబ్బందులను గతంలో పత్రికా ముఖంగా తెలియజేసే వాళ్ళని ప్రస్తుతం సమాచారం అందివ్వడంలో కూడా అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# ప్రీమియం చెల్లిస్తున్నా వైద్య సేవలు సరిగా అందడం లేదు..



**పోలాకి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** ప్రీమియం చెల్లిస్తున్నా వైద్య సేవలు సరిగా అందడం లేదని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) రాష్ట్రప్రధానకార్యదర్శి తమ్మినేని చందనరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోశాధికారి డి. దాలప్పన్న ఆధ్వర్యంలోజిల్లా సలహాదారు బగాతి రామారావుతో కలిసి పోలాకి మండలం నందు సభ్యత్వ నమోదులో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ ఈదులవలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మోడల్ ప్రైమరీ స్కూల్ ఈదులవలస, పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రియాగ్రహారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,సుసరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కోడూరు హై స్కూల్ ఆవరణలో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రులలో 2017 నుంచి ఉండిపోయిన 50 వేల సీలింగ్ ను లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు, అలాగే యాప్ ల భారంతో పాటు అసెస్మెంట్ పుస్తకాల నిర్వహణ ఉపాధ్యాయులకు తలకు మించిన భారంగా తయారయిందన్నారు. వీటి వలన పాఠ్యాంశాల బోధనకు సమయం సరిపోవడం లేదన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్నారు. అప్పుడే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. 2023 జులై నుండి 12వ వేతన సవరణ అమలు చేయాల్సి వుండగా నేటికి పిఆర్సీ కమీషన్ నియమించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పన్నెండవ వేతనం సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, వెంటనే ముప్పై శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్) ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన నాలుగు పెండింగ్ డి. ఏ లు, అలాగే 11వ పిఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా కోశాధికారి దాలప్పన్న మాట్లాడుతూ బదిలీ అయి రిలీవర్ లేని కారణంగా తిరిగి పాత స్థానాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లా బదిలీలు జరిగిన తర్వాతే 2025 డిఎస్సీ ఉపాధ్యాయులకు ప్లేసులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బగాతి రామారావు, ఎస్.మురళి బి.రాజు,సి హెచ్. లక్ష్మణరావు, కళావతి ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## 2017 యాక్ట్, 1097 హెల్ప్ లైన్ నెంబర్‌పై అవగాహన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** కార్యక్రమంఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా ఈరోజు17-09-2025 తేదీన అచుతాపురం మండలం పూడి గ్రామంలో వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ కె జ్యోతి మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ హెచ్ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం ఏల్ హెచ్ పి లలిత ఆశ దేవుడమ్మ యూత్ మెంబర్స్ గ్రామ ప్రజలు, మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## భారతీయ ధర్మ పరిషత్ మహాసభ



**పాయకరావుపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట జగతా అప్పారావు కల్యాణ మండపంలో బుధవారం భారతీయ ధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు,అఖిలాంధ్ర సాధు పరిషత్ కార్యదర్శి కృష్ణ చరణానంద భారతి స్వామి ఆధ్వర్యంలో భారతీయ ధర్మ పరిషత్ మహాసభ జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ చరణానంద భారతి స్వామి మహాసభలో ప్రసంగించారు.హిందూ దేవాలయాలు మరియు గో సంరక్షణ,సనాతన ధర్మ పరిరక్షణ,భారతీయ సంస్కృతి,చరిత్ర,విశిష్టత పై విద్యార్థులకు మనో వికాస తరగతులు,గిరిజనులకు భగవద్గీత ప్రచారం,జన చైతన్య పాదయాత్రలు,హిందూ మహాసభలు భారతీయ ధర్మ పరిషత్ మహాసభ యొక్క ముఖ్య ప్రణాళిక లక్ష్యాలని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు తోట నగేష్, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు వరహాల బాబు,పేదిరెడ్డి చిట్టిబాబు,మజ్జూరి నారాయణరావు,డాక్టర్ భరత్,విశ్వహిందూ పరిషత్ శ్రీ హరి రాజు,రామాల శివ నాగేశ్వరరావు,ఆచంట శ్రీకాంత్ తదితరులు స్వామీజీ తో పాటు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రవాణా కార్యాలయం నిర్మాణ స్థలం పరిశీలించిన రెవెన్యూ ఆర్టీవో అధికారులు



**నర్సీపట్నం, సెప్టెంబరు 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో బలిగట్టం గ్రామంలో టిడ్కో గృహాల దగ్గర లో ఆర్టీవో ప్రాంతీయ రవాణా అధికారి వారి కార్యాలయం నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన సుమారు మూడు ఏకరముల స్థలమును నర్సీపట్నం తాసిల్దార్ రామారావు , పరిశీలించారు.ఆర్టివో రమేష్ ఎమ్. వి ఐ వెంకట్రావు. అప్పన్న తదితరులు పరిశీలన చేశారు. ఆర్టీవో కార్యాలయం ఎక్కడ నిర్మిస్తే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆర్టీవో అధికారులు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజవర్గం పెద్ద బొడ్డేపల్లి చెందిన శ్రీ శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పెద్ద బొడ్డేపల్లి వీరబ్రహ్మం గారి గుడి వద్ద నుండి శ్రీ కన్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రెసిడెంట్ కోసూరి సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఈ సంవత్సరం నుండి విశ్వకర్మ జయంతి వేడుకలు అధికారికంగా జరిపించడం ఎంతో ఆనందం కలిగిందని అందులో భాగంగానే ఈరోజు నియోజకవర్గ స్థాయిలో ఉన్న విశ్వబ్రాహ్మణులు అందరూ కూడా ఈ ర్యాలీ చేపట్టడం జరిగిందని అన్నారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాలు కాలంగా అధికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబాల్ని పోషించుకోలేని స్థితిలోకి వచ్చామని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. సంఘ కార్యదర్శి మీనకుర్తి వాసు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం తరపున సబ్సిడీలు అందజేసి మమ్మల్ని ఆదుకోవాల్సిందిగా కోరారు. నియోజకవర్గ స్థాయి సంఘ పెద్దలు, విశ్వబ్రాహ్మణ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పి హెచ్ సిలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు తోట నగేష్, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు,మజ్జూరి నారాయణరావు, రాష్ట్ర నాటక మండలి డైరెక్టర్ పల్లా విలియం కేరి,పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజబాబు,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరంగం రమేష్,నారపురెడ్డి పద్మావతి, ఆది,వేములపూడి అప్పారావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**మునగపాక, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకల్లో భాగంగా .బిజెపి మండల అధ్యక్షుడు మల్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో మునగపాక గ్రామంలో ఎంపీయుపి స్కూల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవ పక్షోత్సవాల్లో భాగంగా ఎంపీయుపి స్కూల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం మరియు నరేంద్ర మోడీ అమ్మగారి (హీరాబెన్ )పేరున మొక్క నాటే కార్యక్రమం జరిగినది. తదనంతరం స్కూల్ పిల్లలకి, బుక్స్ ,పెన్సిల్స్ ,స్నాక్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురాము, తెలుగుదేశం సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు బద్ధం సూర్యనారాయణ, బుద్ధ విశ్వనాథం, బోడ్డెడ భాస్కరరావు గారు, ఎల్లప్ప రాజేశ్వరరావు, దొడ్డి సత్యనారాయణ, వేగి అప్పలనాయుడు, మల్ల మల్లయ్య నాయుడు, కన్న అప్పారావు,మొల్లేటి జగదీశ్వరరావు, కాండ్రేగుల గణేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధిలోని 33 /11 కేవీ కసింకోట సబ్స్టేషన్ మరమ్మతులు, హెచ్ టి/ ఎల్ టి లైన్లు కింద ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపు కారణంగా కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో గల కొత్తూరు, సత్యనారాయణపురం, మూలపేట, వేటజంగాలపాలెం, కూండ్రం, కుంచంగి రొంగలివానిపాలెం, సంపతిపురం, పిసినికాడ గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గృహ అవసరాలు, వ్యవసాయ విద్యుత్ సరాఫరాలను నిలిపివేయడం జరుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహరించాలని ఆయన కోరారు.

## దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కమిటీ నియామకం

### - ఆలయ చైర్మన్‌గా జంప నాగేంద్రరాజు ప్రమాణ స్వీకారం





**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం దుర్గమల్లేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్ గారు దుర్గమల్లేశ్వరి అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జంప నాగేంద్రరాజు గారితో పాటు పదిమంది కమిటీ సభ్యులకు కండువాలు కప్పి పరిచయం చేశారు. అనంతరం ఈవో సాంబశివరావు కమిటీ సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయం ఎంతో మహిమగలదని అన్నారు. నర్సీపట్నం ప్రాంతంలో ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయమూ గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పద్మావతి చేతుల మీదుగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అమ్మవారి ఆలయ ప్రతిష్టను కాపాడుతూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కానీ గత ప్రభుత్వ కాలంలో నాసిరకం పదార్థాలతో అన్నదానం నిర్వహించడం, గుట్టుగా గుడి హుండీ లెక్కించడం, అమ్మవారి చీరలపై జరిగిన అక్రమాల గురించి ఒక అజ్ఞాత వ్యక్తి లేఖ ద్వారా తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాంటి తప్పులు మళ్లీ జరగకుండా అన్ని వర్గాల వారిని కలుపుకొని, భక్తి శ్రద్ధలతో సేవ చేసుకునే వారినే కమిటీ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామివారి ఆలయం, బాలవినాయక ఆలయం, నూకాంబిక ఆలయం, మరిడిమాంబ అమ్మవారి ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చామని తెలిపారు. ఇప్పుడు దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు బహిరంగంగా జరుగుతోందని చెప్పారు. ప్రతి సంవత్సరం ఆలయ ఆదాయం%-%ఖర్చుల వివరాలను కమిటీ సభ్యులు భక్తులకు తెలియజేయాలని సూచించారు. రాబోయే అమ్మవారి నవరాత్రుల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కమిటీకి ఆదేశించారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోడీ జన్మదిన వేడుకలు



**పాతపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ సభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి,ప్రధాని మోడీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ దేశ అభ్యున్నతికి ప్రతీక ఈ సందర్భంలో ఎమ్మెల్య మామిడిగోవిందరావు మాట్లాడుతూ "దేశ రాజకీయాల్లో కొత్త దిశ, కొత్త శక్తి తీసుకొచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా అవతరించింది. అభివృద్ధి, సంస్కరణలు, సాంకేతిక ప్రగతి, పేదల సంక్షేమం– ప్రతి రంగంలోనూ ఆయన చేసిన కృషి అపారమైనది. ఆయన జీవితం యువతకుస్ఫూర్తి, దేశ ప్రజలకు ఆశాకిరణం" అని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు దేశం మరింత అభివృద్ధి చెందాలని, ప్రపంచానికి మార్గదర్శకుడిగా నిలిచిన మోడీ మరింత కాలం ప్రజాసేవ చేస్తూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీజేపీ స్థానిక నేతలు, జనసేన ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీ సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బురల్లి శంకర్ బుధవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఈ రోడ్డు నిర్మాణానికి కేటాయించినట్లు సర్పంచ్ తెలియజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల మౌలిక వసతులు కల్పనకు పంచాయితీ చర్యలు చేపడుతుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నర్సింగరావు, మండల ఇంజనీర్ అచ్యుత్ రావు, రాజీవ్ నగర్ కాలనీ పెద్దలు పతివాడ గిరీశ్వరరావు, వీధివాసులు పాల్గొన్నారు..

## ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేశవానిపేట రోడ్లో ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలాకి మండలం చీడి వలస నుండి పోలాకివైపు వెళుతున్న ఆటో అధిక బరువు వల్ల పల్టీ కొట్టడంతో ఆటోలో ప్రయాణం చేస్తున్న ముగ్గురికి గాయాలైనట్లు, ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలియజేశారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న 108 వాహనంలో గాయపడిన వారిని శ్రీకాకుళం రిమ్స్ తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. అధిక బరువుతో ప్రయాణిస్తున్న ఆటోలు వల్ల ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రమాదానికి గురైన చోటే బుధవారం ఆటో బోల్తా పడడం గమనార్హం. అధిక బరువుతో ప్రయాణం చేస్తున్న వాహనాలను పోలీసులు అదుపు చేయాలని, తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు...

## స్త్రీ శక్తి పథకంతో జీవనభృతి కోల్పోయాం..

**– ప్రభుత్వం ఆదుకోవాలంటూ ఆటో డ్రైవర్ల ఆందోళన..**




**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో నాలుగు మండలాలకు చెందిన ఆటో డ్రైవర్లు బుధవారం ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం వల్ల మా జీవన భృతి నష్టపోయామని, ప్రభుత్వం ఆ నష్టాన్ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నరసన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. నిరసనలో పాల్గొనవద్దని పోలీసులు హెచ్చరించినప్పటికీ పోలీసు నిర్బంధాలు లెక్కచేయకుండా నరసన్నపేటలో ఉన్నఅన్ని ఆటో స్టాండ్లు , క్యాబ్ స్టాండ్ ల వద్ద ఆటో డ్రైవర్లు కార్మికులు నిరసన తెలియజేశారు. సిఐటియు పిలుపుమేరకు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయాలని పట్నంలో ఉన్న అన్ని ఆటో స్టాండ్ లకు క్యాబ్ స్టాండ్ లకు పోలీస్ లు వెళ్లి కార్యక్రమానికి ఎవరైనా వెళ్తే అరెస్ట్ చేస్తామని బెదిరింపులు చేస్తూ కార్మికులందరకు హెచ్చరికలు చేయడం పట్ల సిఐటియు ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ అధికారులు వాయిస్ మెసేజ్ లు కూడా పెట్టడం జరిగిందని ఈ బెదిరింపులను లెక్కచేయకుండా సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మికులు ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు చేరుకొని నిరసన తెలియజేసి తహసిల్దార్ ఆఫీసులో మెమోరాండం ఇచ్చారు. ఆటో , టాక్సీ ,క్యాబ్ నియోజకవర్గం కన్వీనర్ కాల. నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్లన ఆటో, మ్యాక్సీ, క్యాబ్ నడుపుకునే కార్మికులు ఆదాయం తగ్గిపోయిందని కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని ఒత్తిడి పెరుగుతుందని అప్పులు చెల్లించలేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు కనీసం 30,000 ఆదాయము ఇవ్వాలని థర్డ్ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ టోల్ ఫీజు 30% తగ్గించాలని జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఆటో డ్రైవర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని వాహనాల విడు భాగాలపై పన్నుల భారం తగ్గించాలని నరసన్నపేట ప్రధానరహదారిలో ఆక్రమణలు తొలగించి అన్ని రూటులకు స్టాండ్లు కేటాయించాలని వీధుల్లో మలుపులలో ఉన్న ఆక్రమణలు తొలగించి ప్రమాదాల నివారించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలు స్టాండ్ నుండి ఆటో క్యాబ్ కార్మికులు డి. ఉమా, యు శ్రీనివాసరావు, జి వెంకటేష్, డి రమేష్ , కే చిరంజీవి, కర్రి డిల్లేశ్వరరావు పూతి రాంబాబు బాల సుబ్బారావు వరకవి బాలకృష్ణ సముద్రం మోహన్ రావు డి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్య వంతమైన జీవితం

**కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి**



**పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే నే ఆరోగ్య వంతమైన జీవితం సమకూరుతుంది అని పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 19 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపీ ఆధ్వర్యంలో బుధవారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ వార్డులో శానిటేషన్ నిర్వాహణ లోపం కారణంగా రోడ్డు పక్కన చెత్త పేరుకుపోవడం, పిచ్చి మెక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో తాను పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి బుధవారం జె.సి.బి.తో పాటు శానిటేషన్ సిబ్బందిని పంపారని దీనితో వార్డులో శానిటేషన్ నిర్వహణ లోపం వల్ల ప్రజారోగ్యం ఇబ్బందికంగా మారిన ప్రాంతాలను వారికి చూపించి ఆయా ప్రాంతాలలో చెత్తను, పిచ్చిమొక్కలను తొలిగించడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ జల్లి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపితో పాటు వార్డు ప్రజలు,మున్సిపల్,సచివాలయ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన పలాస డివిజన్ క్రీడాపోటీలు



**పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలలో భాగంగా బుధవారం యోగ పోటీలు పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి రవికుమార్ ప్రారంభించారు. అథ్లెటిక్స్ జడ్పీహెచ్ఎస్ కాశీబుగ్గ లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు,పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,ఎ.ఎమ్.సి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు,బడ్డ నాగరాజు,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సాంకేతిక కమిటీ చైర్మన్ కె.హరిబాబు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు పి. తవిటయ్య,మొదటి జోన్ అధ్యక్ష కార్యదర్శులు కే పి రెడ్డి,గజేంద్ర రావు, మరియు సిహెచ్ పద్మలోచన ఎస్. రామారావు,జి లోకేష్, జె.నారాయణ,స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బి.రవికాంత్,వై కే హరినాథ్,టి.గణేష్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఆకస్మిక తనికీ చేసిన డివిఇఓ

**కళాశాల పనితీరుపై సంతృప్తి**

**కొత్తూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఇంటర్మీడియట్ విద్యా విభాగం డివిఇఓ ఆర్ సురేష్ కుమార్ ఆకస్మికంగా తనికీ చేశారు. కళాశాల పనితీరు, అధ్యాపకులు బోధన, వారి సామర్థ్యం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ,వారి చదువు పట్ల ఆసక్తి ని పరిశీలించారు. ఎపిఇఎపి సెట్ జె ఇ ఇ ,నీట్ వంటి పరీక్షలకు విద్యార్థులను ప్రత్యేక క్లాసులు నిర్వహించి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఇవే కాకుండా ఇతర కాంపిటేషన్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందికి కళాశాల నిర్వహణ పై తగు సూచనలు సలహాలు చేశారు. విద్యార్థులు అభిరుచులు బట్టి తగు చర్యలు చేపట్టాలని అన్నారు.

# ఆటో ,క్యాబ్, టాటా ఏసీ డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి: సీఐటీయూ




**అచ్యుతాపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో 60 శాతం నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కొండకర్ల, అచ్చుతాపురం ప్రాంతాల ఆటో కార్మికుల సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ . శంకర్రావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు నష్టపోతారు వీరికి వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 30000 భృతి ప్రతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని నమోదు తేదీ పెంచాలని జీవో 21 రద్దుచేసి ఇన్సూరెన్స్ ,ఫైన్ లు వంటివి రద్దు చేయాలని ఉబర్, వాలా వంటి సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని ,డీజిల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని , ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రేపు జరిగే చలో విజయవాడ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం చోడమాంబిక యూనియన్ నాయకులు దమ్ము చండీ ,రాజు ,కర్రీ నాయుడు ,శ్రీను గోవిందు చిట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవార్డు స్వీకరించిన డి జి నాథ్ సన్మానించిన పి ఆర్ టి యు కొయ్యూరు యూనిట్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పి ఆర్ టి యు నాయకులు డిజి నాద్ ను కొయ్యూరు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పిఆర్టియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీ డీజీ నాథ్ గారికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చినందుకుగాను నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గారు డాక్టర్ గాదె శ్రీనివాసల నాయుడు మాట్లాడుతూ గోపీనాథ్ గారి సేవలు అనిర్వ చనీయమని గ్రీన్ క్లబ్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు ర్యాలీలు, మొక్కల పెంపకం, సీడ్ బాల్స్ వితరణ, మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ, అలాగే మెడికల్ క్యాంపులు. సామాజిక కార్యక్రమాలు, చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు, కోవిడ్ 19 సమయంలో కూడా ఫ్రెంట్ లైన్ వారియర్స్ గా సేవలందించడం అభినందనీయమని కొనియాడారు అలాగే రక్తదాన శిబిరాలు పోటీ పరీక్షలుకు వెళ్లే వారికోసం ప్రత్యేక శిక్షణా తరగతులు మొదలైనవి నిర్వహించటం గోపీనాథ్ గారికే సాధ్యమని అందుకే ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించటం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండలం పి ఆర్ టి యు యూనిట్ సభ్యులు ఆయన చేసినటువంటి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ బాధ్యులు అప్పన్న కన్నా రావు , అధ్యక్షులు వేంపాటి తలుపులు గారు, ప్రధాన కార్యదర్శి గోరా పంతులు, గౌరవ అధ్యక్షులు కుంచే మురళీ , ఉపాధ్యక్షులు ఈదల సతీష్ ,మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్. సుభద్రమ్మ , మహిళా ప్రధాన కార్యదర్శి కె.వాసంతి , మండల ప్రతినిధులు వెంకటరమణ , గంప సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు, నారా లోకేష్‌కు పాలాభిషేకం చేసిన ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు

## పాధ్యాయులను సన్మానించిన చింతకాయల విజయ్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డీఎస్సీ లో నూతన ఉపాధ్యాయులుగా నియామక జాబితాలో ఎంపికైన ఉపాధ్యాయులు, బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చింతకాయల విజయ్ తో కలసి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ డీఎస్సీ నియామక జాబితాలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 157 రోజులలోనే 16,347 డీఎస్సీ పోస్టులను విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తి చేశారని పేర్కొన్నారు. అందులో 49 శాతం మహిళలకు కేటాయించారని అన్నారు. ఈ మెగా డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా ఉండటానికి అనేక శక్తులు సుమారు 140 కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి పూర్తి చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం కూడా తీసుకురాలేదని విమర్శించారు. నమ్మకమైన నాయకత్వంతోనే యువతకు భరోసా కలుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలను పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మన ప్రాంతానికి స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్ తీసుకురావడంలో లోకేష్ సత్తా చూపించారని ప్రశంసించారు. నర్సీపట్నం ప్రాంతం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి ఎంతో ఉందని, సంవత్సరం ఆరు నెలల కాలంలోనే నియోజకవర్గానికి 31 కోట్లు, మున్సిపాలిటీకి 22 కోట్లు తీసుకురావడంలో ఆయన పాత్ర విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎల్ పురంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

## ముఖ్యఅతిథిగా స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో 13 జిల్లాలు సంబంధించి రాష్ట్ర స్థాయి సాఫ్ట బాల్ పోటీలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్టు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఈ రోజు ఏ ఎల్ పురం హైస్కూల్ ఆట స్థలం పరిశీలించి తాగునీరు, వసతి, మరియు క్రీడాకారులకు అవసరమగు సదుపాయాలు పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్ఐ వై తారకేశ్వరరావు గొలుగొండ ఎస్ఐ పి రామారావు విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజు, హెచ్ ఎం కృష్ణప్రసాద్ పిడీ జి నర్సింగరావు జి మాధవి ఉపాధ్యాయులు లోచల రమేష్ పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కారణాలపై అన్వేషిస్తున్నాం

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు

**రావికమతం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** జిల్లాలో సాగులో ఉన్న ఆహార వాణిజ్య ఉద్యాన పంటలకు సరిపడే యూరియా సరఫరా చేస్తున్నప్పటికీ కొరత ఉందని పుకార్లపై ఆరా తీస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు తెలిపారు. మండలంలో మత్సవానిపాలెం రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణి పై ఆయన బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ఆహార వాణిజ్య ఉద్యానవన పంటలు1 లక్ష 41 వేల హెక్టార్లో సాగవుతున్నాయి అన్నారు. ఈ పంటలకు ఈ ఖరీఫ్ సీజనకు 20వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని గుర్తించమన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా రైతు సేవా కేంద్రాలు ప్రాథమిక సహకార సంఘాలకు 18 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామన్నారు. వరి పొట్ట దశకు చేరుకునే అక్టోబర్ మొదటి వారానికి మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గత ఏడాది కన్నా 10 శాతం యూరియా అధికంగా సరఫరా చేస్తున్నప్పటికీ ఇంకనూ కోరత ఉందని పుకార్లుపై క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతున్నామని తెలిపారు. పశువుల మేతకు ఉపయోగించే పచ్చిగడ్డి సాగులో కూడ యూరియా ఉపయోగించడం వలన యూరియా కొరత ఏర్పడవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. పక్క రాష్ట్రాల్లో యూరియా కొరత ఉందని వివిధ ప్రచార మాద్యాలలో



కథనాలపై కూడా రైతులు ఆందోళన చెంది పొట్ట దశలో అవసరమైన యూరియాను కూడా ముందుగా ఇప్పుడే కొనుగోలు చేసి నిల్వ చేయడం వలన కూడా కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అవసరానికి మించి యూరియా ఇళ్లలో నిల్వ చేయడం వలన నీరుగా మారి వృధాగా పోతుందని ఆయన తెలియజేశారు. ఈ విషయాన్ని రైతులు గమనించి అవసరమైన యూరియానే కొనుగోలు చేయాలని హితవు పలికారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఆమదాలవలస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్లు ఏర్పాటు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కులపేట, రామచంద్రపురం,పొన్నాం పేట చిట్టివలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

## డి.ఎల్.పి.ఓగా శైలజ బాధ్యతలు స్వీకరణ



పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: పలాస డివిజన్ డెవలప్మెంట్ అధికారిగా బి.శైలజ బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఆమె గతంలో శ్రీకాకుళం ఎంపిడిఓగా పని చేసి పదోన్నతిపై పలాస డి.ఎల్.పి.ఓ గా బాధ్యతలు స్వీకరించారు.గతంలో పలస డి.ఎల్.పి.ఓ ఇన్ చార్జీగా వజ్రపుకొత్తూరు ఎంపిడిఓ ఎన్.రమేష్ నాయుడు వ్యవహరించేవారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.శైలజకు పలాస ఇన్ చార్జీ ఎంపిడిఓ మెట్ట వైకుంఠరావు,వజ్రపుకొత్తూరు ఎంపిడిఓ ఎన్. రమేష్ నాయుడు,మండల పరిషత్ సిబ్బంది ఆమెను కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తూరు పంచాయతీలో చేపట్టిన కొళాయి పనులు



కొత్తూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: మండల కేంద్ర పంచాయితీ లో మంచినీటి సౌకర్యం లేని ప్రాంతాలకు సర్పంచి ప్రతినిధి పడాల లక్ష్మణరావు, ఎ యం సి మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల వర ప్రసాద్ కొళాయి పనులు చేపట్టారు.ఇంటింటి కొళాయి క్రింద పైప్ లైన్ వేయని వీదులకు కొళాయిలు వేసేందు కు చర్యలు చేపట్టారు.శ్రీకాకుళం రోడ్డు, పాలకొండ రోడ్డు లో పైప్ లైన్ పనులు ప్రారంభించారు. ఈ పనులు స్వయంగా పర్యవేక్షించారు.

# ఎస్సీలు అంటే వైయస్సార్సీపీకి స్టాండర్డ్ కాస్ట్

- జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్
- రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన జరగడం లేదు
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: ఎస్సీలపై దాడులు, వారి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎస్సీలు అంటే షెడ్యూలు క్యాస్ట్ కాదని, వైఎస్సార్ సీపీకి స్టాండర్డ్ కాస్ట్ అని, పార్టీకి వచ్చిన ఓట్లలో ఎస్సీలవే అధికంగా ఉన్నాయని అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్రెడ్డి స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. పార్టీకి కంచుకోటలా ఎస్సీ ఎస్టీ బీసీలు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను తన వారిగా చెప్పుకొని వారికి జగన్మోహన్రెడ్డి సాధ్యమైనంత మేలు చేశారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి నాయకులు ఆయా వర్గాలపై దాడులు చేసి భయభ్రాంతులకు రాష్ట్రంలో ఇవాళ రాజ్యాంగబద్ధంగా పాలన జరగడం లేదని వైయస్ఆర్సీపీ అన్నారు. పాలన అందరికీ అందాలి, సంపద అందరికీ అందాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లు పరిపాలించారని చెప్పారు. లక్ష కోట్లు ఒక రాజధానికి పెడితే మిగిలిన ప్రజలు ఏం కావాలి, మళ్ళీ వచ్చిన ప్రభుత్వాలు ఆ లక్ష కోట్లు అప్పు తీర్చే పనిలో ఉండాలా ? అంటూ ప్రశ్నించారు. రాజ్యాంగంలో ఇది చెప్పలేదని తప్పుపట్టారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నాయకుడికి ప్రత్యేక బాధ్యత ఉంటుందని, మీ అందరూ నాయకులుగా ఎదగాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. కష్టపడేతత్వం, చిత్తశుద్ధితో పని చేస్తే అవకాశాలు తప్పక వస్తాయన్నారు. మీ అందరి బలంతో వైయస్ఆర్సీపీ తిరుగులేని శక్తిగా మారుతుందని, పార్టీలో ఆయా బాధ్యత తీసుకున్న వారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రతి పక్షంలో ఉన్నాడే సంపూర్ణ నాయకుడుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు.

### ఇది టీడీపీ ప్రభుత్వం మాత్రమే

రాష్ట్రంలో తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చాయని, అయితే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మాత్రమే అధికారాన్ని చెలాయిస్తుందని ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లేదని, తెలుగు దేశం ప్రభుత్వం నడుస్తుందన్నారు. దిన దిన జరుగుతున్న పాలన లో బీజేపీ, జన సేన, పాత్ర ఏమి లేదన్నారు. కేవలం టీడీపీ వారు మాత్రమే కూటమి ప్రభుత్వం అంటారు, చేసిన పాపాలు ఇతర పార్టీల పై వేయాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారని చెప్పారు. రెడ్‌బుక్ పేరుతో వేరోక రాజ్యాంగాన్ని రూపొందించుకొని ప్రశ్నిస్తున్న వైయస్ఆర్సీపీ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి సమయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మనకు మంచి నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపంలో అండగా ఉన్నారని భరోసా కల్పించారు. వైయస్ఆర్సీపీ సమాజంలో ఉండే అట్టడగు వర్గాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాల కోసం పని చేస్తుందని ధర్మాన స్పష్టం చేశారు.

### చెరువులను తలపిస్తున్న రాజధాని

అమరావతి రాజధాని ప్రాంతం చిన్న వర్షానికే చెరువులను తలపిస్తోందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. చిన్న పాటి రాజధాని చెరువు అయితే, అది కనిపించకూడదని చంద్రబాబు ప్రభుత్వం మీడియా ను మేనేజ్ చేస్తుందని మండిపడ్డారు. ఇలాంటివి బయటి ప్రపంచానికి తెలియాలంటే సోషల్ మీడియా ద్వారానే సాధ్యమన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, నిజాన్ని నిర్భయంగా వెలికి తీయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ,మాజీ మంత్రివర్యులు సిదిరి అప్పలరాజు , మాజీ ఎమ్మెల్యే లు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు , రాష్ట్రఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు శిరము శెట్టి పూర్ణచంద్రరావు , రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర యూత్ ఉప అధ్యక్షులు మెంటాడ స్వరూప్, రాష్ట్ర కాపు కుల విభాగ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ , రాష్ట్ర వెలమ కుల విభాగ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ , రాష్ట్ర కళింగ వైశ్య విభాగ అధ్యక్షులు అందవరపు సూరిబాబు , రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యాములు , పొన్నాడ రుషి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణారావు , సీనియర్ నాయకులు వాసుమల్ల దేవుడుబాబు ,ఎస్సీ సెల్ జిల్లా ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొదమళ్ళ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- చంద్రమ్మ పోరాట స్ఫూర్తితో ప్రతిఘటించాలి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ప్రకాష్
- బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద కరపత్రావిష్కరణ



పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5 వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ టికేఆర్ కళ్యాణ మండపంలో సెప్టెంబరు 25 వ తేదీన ఉదయం 10 గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్,సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23 న అనారోగ్యంతో అమరత్వం చెందారని తెలిపారు.బాలల సంఘము నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మ అని తెలిపారు.13 సంవత్సరాల జైలు జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారని, విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు.కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు.శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్దతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరిలోయకి విస్తరించాయని, దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని ప్రకాష్, మాధవ్ వివరించారు.విప్లవోద్యమంలో అమరులైన అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు అంకితమవ్వడమేనని అన్నారు.మోదీ హయాంలో లక్షలాది మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని,ఈ దేశాన్ని ఫాసిస్టు పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని అన్నారు.సోమనాథన్ కమిషన్ సిఫారసులను మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు.130 వ రాజ్యాంగ సవరణను తీసుకువచ్చి నేరస్తులను శిక్షించే చట్టంలాగ పైన కనబడినా దాని అసలు లక్ష్యం రాష్ట్ర హక్కులను కాదని కేంద్రం బలంగా తయారవ్వడానికి రాష్ట్రాల హక్కులను హరించడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**- మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**
**: చింతపల్లి సర్పంచ్ పుష్పలత**

**- ఆర్వి నగర్ పిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరి**

**చింతపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచు కొని కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్ర నాథ్ చౌదరి లు అన్నారు. ఈ మేరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పక్షోత్సవాల కార్యక్రమం లో భాగంగా బుధవారం చింతపల్లి సచివాలయం-2 లో (చిన్నగెడ్డ గ్రామం) స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ( ఎస్ ఎన్ ఎస్ పి ఏ) ప్రత్యేక వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు డాక్టర్ కే సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరి లతోపాటు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు దాసరి దారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హిస్తుందన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను, వైద్యాధికారుల దృష్టికి తీసుకు వచ్చి ఆరోగ్య సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించా రు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో వివిధ రకాల అనారోగ్య పరిస్థితులపై మహిళలు అవగాహన పెంచుకో వాలని సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భాశయ సమస్యలు,అధిక రక్తపోటు మరియు డయాబెటిస్ మెల్లిటస్ కోసం స్క్రీనింగ్ పరీక్షలు, గర్భిణీ ల నమోదు, వ్యాధి నిరోధక టీకాల సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, క్షయవ్యాధి నిర్ధారణ కోసం కఫం నమూనాల సేకరణ మరియు పరీక్ష, పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అలవాట్ల పై మహిళలకు ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమం లో ఆర్ వి నగర్ యం.పి.హెచ్.ఇ.ఒ. జాన్సన్, మండల టి.బి. సూపర్వైజర్ ప్రసాద్, యస్.టి.యల్. యస్. గౌరి, యం.యల్. హెచ్.పి/సి హెచ్ ఓ లు, హెల్త్ అసిస్టెంట్ లు కే ఎన్ ఎన్ నెహ్రూ, సత్య రావు, ఏ.యన్.యం లు వరలక్ష్మి, నాగరత్నం, పద్మ, రమణమ్మ, ఆశా కార్యకర్తలు, సి.హెచ్.డబ్ల్యు లతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## దేవరాపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని రెండు సచివాలయాల పరిధిలో ఉన్న నాలుగు రేషన్ దుకాణాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. స్థానిక సచివాలయం 2లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ చేతుల మీదుగా 2754 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల వినియోగదారులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. అనంతరం వాహన మిత్ర పథకానికి అర్హత పొందిన ఆటో డ్రైవర్లకు ఈ కే వై సి పూర్తయిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రునాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు గుల్లిపల్లి అర్జున, కొల్లి ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి, అల్లు బద్దం, ఈ ఓ అనంత ఉమాదేవి, వీఆర్వోలు బి. నాగేశ్వరరావు, ఈ. అప్పారావు, రేషన్ డీలర్లు వెత్సా రమేష్ , రాజేష్, పసుమర్తి విశ్వేశ్వరరావు, పరమేశ్వరి, గాలి సూర్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజ్ పేరుతో నర్సీపట్నం మెడికల్ కాలేజ్ వద్ద నిరాశన



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** ఈ నెల 19 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్మోహనరెడ్డి అదేశలు మేరకు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా మరియు అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మరియు ఉత్తరాంధ్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం రెడ్డి అదీప్ రాజు పిలుపు మేరకు యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రవేటికరణ ఆడుకునేందుకు విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 'చలో మెడికల్ కాలేజ్' పేరుతో (మన హయాంలో నిర్మించిన) నర్సీపట్నం మెడికల్ కాలేజీల దగ్గరకు శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి నిరసన తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులను మీడియా ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమం జరుగుతుంది. కావున విశాఖ జిల్లా యువజన మరియు విద్యార్థి విభాగం లోని రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావాల్సింది గా కోరుతూ విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీలో చేరిన కొంకిపూడి రామకృష్ణ



**పాయకరావుపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కొంకిపూడి రామకృష్ణ ఆ పార్టీని వీడి బొలిశెట్టి గోవింద్ ఆధ్వర్యంలో హోం మినిస్టర్ వంగలపూడి అనిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామకృష్ణ గతంలో వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యుడిగా,వైకాపా నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేశారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావుకి అత్యంత సన్నిహితుడు.

## దసరా మహోత్సవాల శుభ ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నకు అందజేసిన ఈవో



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 22 నుండి విజయవాడ లో ప్రారంభమయ్యే దసరా మహోత్సవాల సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను స్పీకర్ కార్యాలయంలో శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కే. సీన నాయక్ గారు మర్యాదపూర్వకంగా కలిసి, అమ్మవారి దసరా మహోత్సవాల శుభ ఆహ్వాన పత్రికను అందజేశారు. వీరితో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదాన్ని స్పీకర్ కు అందజేశారు.

## వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సమస్త విశ్వ సృష్టికి మూల పురుషుడైన విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలు దేవరాపల్లి మండలంలోని అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని పెదనందిపల్లి, ఎం.అలమండ, చిననందిపల్లి, వేచలం, నాగయ్యపేట, సీతంపేట, మొదలగు గ్రామాలలో ఈ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని విశ్వబ్రాహ్మణులంతా ప్రత్యేక పూజలు జరిపి, విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని విశ్వబ్రాహ్మణులంతా పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఐదు గ్రామాల దత్తత




**ఆమదాలవలస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ కలలు కన్న పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు నినాదంతో గ్రామీణ అభివృద్ధి కై కేంద్ర ప్రభుత్వ పథకం ఉన్నత భారత్ అభియాన్ కింద తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐదు గ్రామాలను దత్తత తీసుకొని గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఉన్నత భారత్ అభియాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ బి.పావని పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం తొగరం కళాశాలలో బుధవారం ఉన్నత భారత్ అభియాన్ పథకం పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యా , వైద్యం, పర్యావరణం, హస్తకళలు మొదలగు అంశాలలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యక్షంగా పాల్గొంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నత భారత్ అభియాన్ పథక పర్యవేక్షణ కి రాష్ట్రంలో గల రెండు ప్రాంతీయ కేంద్రాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకటనీ దీనికి ప్రాంతీయ నోడల్ అధికారిగా ప్రొఫెసర్ జర్ర అప్పారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, నోడల్ రిసోర్స్ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీరాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడంలో ముందు ఉండడం దేశాభివృద్ధికి శుభ సూచకమని అభినందించారు. తొగరాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యువిఎన్ వర్మ మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ హబ్ గా తొగరాం గ్రామంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యాసంస్థలు ఉండటం ద్వారా అన్ని సంస్థలు సమన్వయంతో గ్రామీణ అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. దత్తత గ్రామాలలో సేంద్రియ పద్ధతులలో వ్యవసాయ అభివృద్ధి ద్వారా గ్రామభివృద్ధి చేద్దామని, ఈ పథకం ఈ కళాశాలకు మంజూరు కావటానికి కీలక పాత్ర డా. పైడితల్లి పోషించినట్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామారావు తెలిపారు. ఉన్నత్ భారత్ అభియాన్ కళాశాల సమన్వయకర్త డాక్టర్ డి. పైడితల్లి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమ విశిష్టత, కార్యచరణ కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసరావు, ఆర్.చంద్రశేఖ, పి .సీతారామ్, వి. అచ్యుతరావు, ఎం. హారిక, టి. శ్రీనివాస్, పి.శ్రీనివాస్, రమణమూర్తి, బి.రవిబాబు, చంద్రశేఖర్, తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం

**మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు**



**పలాస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం పని చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అన్నారు.మున్సిపాలిటీ పరిధి 30 వ వార్డులో 23 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి నిర్మాణం చేపడుతున్న రోడ్లు,కాలువ పనులకు ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు తో కలిసి బుధవారం శంకుస్థావన చేశారు.ఈ సందర్భంగా బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని జనరల్ ఫండ్ తో పాటు 15 ఆర్థిక సంఘ నిధులతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.కొన్ని వార్డులలో పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు జరగలేదని,ఆయా కాంట్రాక్టర్లుతో చర్చించి అన్ని వార్డులలో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగే విదంగా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,రవిశంకర్ గుప్తా,పైల చక్రధర్,గాలి క్రిష్ణారావు,మలిపెద్ద నరేంద్ర కుమార్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# మండల కమిటీ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు



**కొత్తూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కంప్లెక్స్ లో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి ప్రధాని మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు రహదారులు, మంచినీరు, రైతుల సంక్షేమం విద్య వైద్యం కోసం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాపల దమయంతి, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ నరసింహ మూర్తి, సీనియర్ నాయకులు ఒలురౌతు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సారవకోట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం సారవకోట గ్రామం లో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతోత్సవ తృతీయ రాత్రి సహిత వృత మహోత్సవం కార్యక్రమం శ్రీ వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ పంచ వృత్తుల సంక్షేమ సహకార సంఘం ఏర్పాటు చేయగా నరసన్నపేట ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి బుధవారం పాల్గొన్నారు తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు టిడిపి పార్టీ అధ్యక్షులు కత్తెర వెంకటరమణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు లక్కోజు రామారావు భాస్కరరావు సూర్యనారాయణ డోల గణపతి రావు గుంటముక్కల శ్రీనివాసరావు సంగం సభ్యులు పాల్గొన్నారు ఈ జయంతి వేడుకలు 17వ జయంతి వేడుకలని సంఘ నాయకులు తెలిపారు చివరి రోజు అన్న సంతర్పణ కార్యక్రమం భారీగా చేపడుతామన్నారు స్వామివారికి మేల తాళ మంగళ వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు పురోహితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ పూజల్లో అనేకమంది భక్తులు పాల్గొంటున్నారు.

# గోపాలపెంట పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ..



**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గోపాలపెంట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతరావు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ఆయన, విద్యార్థులంతా ప్రతిరోజు బడికి వచ్చి చదువును కొనసాగించాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం, సుచి శుభ్రతతో విద్యార్థులకు అందించాలని ఎంఈఓ సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్





**సంతబొమ్మాళి/ వజ్రపు కొత్తూరు, సెప్టెంబరు 17, మేజర్‌న్యూస్:** మహిళలకు మెరుగైన వైద్య సేవలు ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్త్ నారీ సశక్త్ ప్రారంభించిన సందర్భంగా బుధవారం వజ్రపకొత్తూరు మండలం గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారులు డాక్టర్ వాహిని ప్రియాంక , డాక్టర్ వినయ్ కుమార్ , సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నందిని మహిళలకు వైద్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరాల్లో రక్తహీనత నివారణ, క్షయ వ్యాధి (టీ బీ) పరీక్షలు , గర్భిణీలకు, చెవి కంటి చర్మ, వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స, మందులు అందిస్తున్నారు. గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 120 మహిళలు , 60 మంది పురుషులు, గర్భిణీలు మొత్తం 200 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. గర్భిణీలకు ప్రత్యేకంగా ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకాశలక్కవరంలో వైద్యాధికారి డాక్టర్ నందిని, ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ 18 పురుషులకు, 18 గర్భిణీలకు, 49 మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు పీహెచ్సీ పరిధిలోగల గ్రామాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి తగిన వైద్య సేవలు అందిస్తున్నామని సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో వైద్య సిబ్బంది రేజేటి సుబ్రహ్మణ్యం, ఎంవి గోవిందరావు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**- స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం**

**- 324 మందికి వైద్య పరీక్షలు**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం నిర్వహించిన మహిళల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రేడియేషన్ ఒంకలోజిస్ట్ వైద్యాధికారి ఎం. నవ్య ప్రారంభించారు. దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఈ పూజ్య మేఘన ఆధ్వర్యంలో 324 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారులు హేమలత, జయ(డమో), డి వనజ రోగులకు వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. ఇందులో బిపి, షుగర్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీలతో వివిధ రకాల రోగాలకు చెందిన వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా పోషకాహారం పై అవగాహన, ఆయుర్వేద వైద్య సేవలను అందించారు. పిహెచ్సి పరిధిలోని 10 సచివాలయాలు, పది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల స్త్రీలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎం ఆనంద్, హెల్త్ సూపర్వైజర్ జి. కె పుష్ప రాజ్, పిహెచ్ఎన్ అప్పల నరసమ్మ, హెచ్ వి లక్ష్మి, పీహెచ్సీ వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎండిఓగా మహేష్ బాధ్యతలు స్వీకరణ



**రావికమతం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండల నూతన ఎండిఓగా ఓ. మహేష్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గూడెం కొత్త వీధి మండలం డిప్యూటీ ఎండిఓ గా పనిచేస్తూన్న ఆయనకు మంగళవారం ప్రభుత్వం పదోన్నతి కల్పించి రావికమతం ఎండిఓ గా నియమించింది. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎండిఓగా పని చేసిన కే వెంకన్న బాబు జూలై 30న పదవి విరమణ గావించారు. ఆనాటి నుంచి మండల పరిషత్ పరిపాలన అధికారి సీతారామస్వామి ఇన్చార్జ్ ఎండిఓ గా వ్యవహరిస్తున్నారు. నూతనంగా నియమితులైన ఎండిఓ మహేష్ కు సీతారామస్వామి బాధ్యతలు అప్పగించారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది ఎండిఓ మహేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పి. సాగర్ టెన్నికోట్ విభాగంలో జాతీయ స్థాయి పోటీకి ఎంపిక



**సబ్బవరం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** సబ్బవరం లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం లో 10 వ తరగతి చదువుతున్న పి. సాగర్ టెన్నికోట్ విభాగంలో జాతీయ స్థాయి పోటీ కి ఎంపికైనట్టు ,కళాశాల ప్రధానాచార్యులు శ్రీ ఎన్.రామకృష్ణ తెలిపారు. సెప్టెంబర్ 12,13 తేదీలలో కోనసీమ జిల్లా, మండపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఈ పాఠశాలకు చెందిన పి.సాగర్ పాల్గొని,ఉత్తమ ప్రతిభ ప్రదర్శించడంతో, అక్టోబర్ 8నుండి 12వరకు ఉత్తరప్రదేశ్ లోని,నోయిడా లో జరుగు జాతీయ స్థాయి పోటీలో పాల్గొనుటకు వెళ్లనున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర టెన్నీ కోయిట్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ కె. ఎన్. వి.సత్యనారాయణ(పైసా) గారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి కి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి డి, పిఇటి లు సి ఎల్ ఎన్ ప్రసాద్, వి.సూర్యనారాయణలను ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ కె. చిరంజీవి ,ఉపాధ్యాయులు రాంబాబు తదితరులు విద్యార్థిని అభినందించారు.

## తోటాడ సామాజిక భవనాన్ని సందర్శించిన ఈ ఈ శారద కుమారి



**మునగపాక, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు పది లక్షలతో సామాజిక భవనాన్ని నిర్మించారు, ఈ భవనాన్ని బుధవారం పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ శారదా కుమారి, జేఈ ఎం.ఎన్ గులాబ్ పరిశీలించారు, స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవం అయ్యాక ప్రజలకు అందుబాటులోకి వస్తుందనితెలిపారు, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు, శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ నానాజీ, కూటమి నాయకులు పొలమరశెట్టి మురళి ప్రజలు పాల్గొన్నారు.

## శక్తి నారి స్వశక్తి పరివార్ అభియన్ కార్యక్రమం



**వి మాడుగుల, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శక్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం కింతలి పి ఏ సి ఎస్ అధ్యక్షులు ఉండూరు దేముడు స్థానిక సర్పంచ్ మై చర్ల భవాని స్థానిక ఎంపిటిసి సన్యాసినాయుడు కింతలి పిహెచ్ వైద్య అధికారులు రొబ్బా సోము దొర తలార శీను స్కూల్ హెచ్ఎం పంచాయతీ కార్యదర్శి స్థానిక నాయకులు ఐ సి డి ఎస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యంపై పలు సలహాలు సూచనలు ప్రజలకు తెలియజేశారు ఇందులో భాగంగా ఆరోగ్యం పై అవగాహన తో పాటు109 మందికి క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ కూడా నిర్వహించారు.

## అచ్యుతాపురంలో మోదీ జన్మదిన వేడుకలు

**మండల పార్టీ అధ్యక్షుడు కొండ్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో**



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను అచ్యుతాపురం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మోడీ జన్మదిన వేడుకలకు జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కటింగ్ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత ప్రధాన మం త్రులు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల మధ్య స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిం చుకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. నేడు నరేంద్ర మోదీ భారత ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కర్రీ వెంకటస్వామి నాయుడు, భీమిని జోగి నాయుడు,బండారు నాయుడు బాబు, చిన్ని రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి గ్రామాన్ని సందర్శించిన డి ఎల్ పి ఓ మంజులవాని



**మునగపాక, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామం ఐ వి ఆర్ ఎస్ కాల్స్ లో వెనకంజున ఉన్నందున, బుధవారం డి ఎల్ పి ఓ మంజులవాని సందర్శించారు, అలాగే ప్రతి ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణ పంచాయతీ సిబ్బంది సేకరిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు,అలాగే ప్రతి ఇంటి వద్ద మురుగునీరు నిలవ లేకుండా చూసుకోవాలని సూచించారు, తడి పొడి కేంద్రాలను సందర్శించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లా నర్సింగరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎమ్. ఎల్. సి. ఓ. కే,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఏ.కొత్తపల్లి విద్యార్థి ప్రతిభ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టి.ఉషా రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చిందని పాఠశాల హెచ్ఎం వి.ఎస్.ఆర్. కళ్యాణి బుధవారం తెలిపారు.ఇటీవలే జిల్లాస్థాయిలో క్రీడల్లో సత్తా చాటి, 2025-26, 49వ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలు మండపేటలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో జరిగాయి. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ సాధించిన ఉష ను ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ, హెచ్ఎం కళ్యాణి తో పాటు పిడి కె.సూర్య ప్రకాష్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## విశ్వకర్మ జయంతోత్సవం వేడుకలు




సారవకోట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: సారవ కోట మండలం చిన్న కిట్టాలపాడు పంచాయతీ బొంతు గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతోత్సవ వేడుకలు శ్రీ వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ పంచ వృత్తుల సంఘం సభ్యులు వారు నిర్వహించగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దర్శించుకొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ పిఏసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ మహా సింగి మాజీ సర్పంచ్ సీనియర్ టిడిపి నాయకులు పోడ్డీని రత్నాల నాయుడు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు పురోహితులచే శాస్త్రవేత్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్న సంతర్పణ కార్యక్రమం చేపడుతున్నారు.

## దేవి నవరాత్రులకు శుభపందిరిరాట



సారవకోట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: సారవకోట గ్రామం ప్రధాన రహదారి పక్కన దేవీ నవరాత్రుల లో భాగంగా బుధవారం మోటార్ ఆటో యూనియన్ సంఘం నాయకులు మరియు సభ్యులు ఆధ్వర్యంలో శుభ పందిరి రాట ముహూర్తంకార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం రగుత శ్రీనివాసరావు దంపతులు చే ప్రారంభించారు గ్రామంలో విద్యుత్ అలంకరణలతో పురోహితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు చివరి రోజు పాట ఆటలతో ఊరేగింపు కార్యక్రమం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు సారవకోట సత్యం కళింగపట్నం గణేష్, గొంటిఎర్రయ్య తెలిపారు.

## లయన్.డా.ఎం.కె.మిశ్రోకి "పి.ఎం.మోడి విజన్ ఆఫ్ భారత్ అవార్డు 2025".




ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: లక్ష్మీ నర్సు పేట గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీ సామాజిక వేత్త,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్. డా.ఎం.కె.మిశ్రో యొక్క విశిష్టమైన సామాజిక సేవలు కు గాను ఉత్తర ప్రదేశ్ కి చెందిన వర్తీ వెల్నెస్ ఫౌండేషన్ ట్రస్ట్ వారు సెప్టెంబర్ 17 న నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వర్చువల్ విధానం ద్వారా పి.ఎం.మోడి విజన్ ఆఫ్ భారత్ అవార్డు -2025 ను అందచేసారు.డా.మిశ్రో కు ఈ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు,అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు స్థానిక ప్రజా ప్రతినిధులు, మిత్రులు, దివ్యాంగులు, విద్యార్థి -విద్యార్థినులతో పాటు పలువురు హర్షం వ్యక్తంచేశారు.

# చింతపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా

### : చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ

**- పండగ వాతావరణం లో ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం - పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన - తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి**



చింతపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పట్టాభి షేక ప్రమాణ స్వీకార కార్య క్రమం చౌడుపల్లి గ్రామ సమీప వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం పండగ వాతావరణం లో జరిగింది. తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఎంసీ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్య క్రమానికి తెదేపా పాడేరు నియోజ కవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా నియమితులైన కిల్లో ఊర్మిళ, వైస్ చైర్మన్ రొబ్బా యశ్వంత్ లతో పాటు మరో 14 మంది డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో మన్య ప్రాంతం అభివృద్ధికి నోచుకో లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నిక లలో వైకాపాను నమ్మి 151 అసెంబ్లీ స్థానాలు అందిస్తే సంక్షేమం అంటూ ఆ ఐదేళ్ల వైకాపా పాలన సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. కనీసం గుంతలు పూడ్చలేని, అభి వృద్ధిని విస్మరించిన వైకాపా ప్రభుత్వానికి గడచిన (2024) సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పా రన్నారు. వై నాట్ 175 అనే నినాదా న్ని తీసుకువచ్చిన వైకాపాకు సూపర్ సిక్స్ పథకాలతో చెక్ పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాది కాలంలోనే నెరవేర్చిన ప్రభు త్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తరతరాలుగా రహదారి, రవాణా సౌకర్యాల సమస్యలతో సత మతమవు తున్న అంజలి శనివారం పంచాయతీ ప్రజల రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అభివృద్ధి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, గొప్పలు చెప్పు కునేది వైకాపా అని ఆమె ఆరోపించారు. గడచిన ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఉన్నప్పటికీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పరచడంలో ఆ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిసారిగా నియమింప బడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహో త్సవ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ఉత్సాహ భరితం గా నిర్వహించుకోవడం సంతోషక రమన్నారు. చింతపల్లి, జి కె వీధి, కొయ్యూరు మండలాలకు సంబంధం చిన ఈ పాలక మండలి తో వ్యవ సాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెదేపా బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాట్లాడుతూ మన్య ప్రాంతా అభివృద్ధికి, గిరిజన ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభు త్వం వైకాపా అన్నారు. గిరిజ నులకు శత శాతం ఉద్యోగ అవకా శాలు కల్పించాలన్న లక్ష్యంతో గతంలో తెలుగు దేశం ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ శ్రీ ని సాంకేతిక కారణాల దృష్ట్యా కోర్టు కొట్టి వేస్తే నాటి వైకాపా పాలకులు, ప్రజాప్రతినిధులు దానిని పునరు ద్ధరించేందుకు ఒత్తిడి తెచ్చిన పాపాన పోలేద న్నారు. నాడే కాకుండా నేటికీ ఈ నియోజక వర్గంలో అత్యధి కలు వైకాపా ప్రజా ప్రతినిధులే ఉన్నారని, వారు ఏనా డూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసింది లేదన్నారు. ఆ ప్రభు త్వ అసమర్థ పరిపాలన వలన మన్య ప్రాంతమే గాక రాష్ట్రం యావత్తు అభివృద్ధికి నోచుకో లేదన్నారు. ఇటువంటి పరిస్థి తులను గమనిం చిన ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల లో వైకాపాను 11 స్థానాలకు పరిమి తం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన భారత ప్రధాని నరేంద్ర మోడీ...

### డాక్టర్ సలాన శరత్ కుమార్..



పాతపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డ ప్రపంచమంతా గర్వించదగ్గ నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడి75 వ పుట్టినరోజు వేడుకను పాతపట్నం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి డాక్టర్ సలాన శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవాలయం లో నరేంద్రమోడీ పేరు మీద ప్రత్యేక పూజలు అర్చనలు చేసి, గుడి ప్రాంగణం లో ఉన్న పరిసరాలను శుభ్రం చేసారు. బిజెపి నాయకులందరు కలిసి నరేంద్రమోడీ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సలాన శరత్ మాట్లాడుతూ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్లోని వద్నగర్లో సామాన్య కుటుంబంలో జన్మించిన మోదీ, తన అసాధారణ నాయకత్వంతో దేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన దేశాన్ని అగ్ర పదంలో నడిపి అనుకున్నది అనుకున్నట్టుగు నాయకత్వంలో దేశం ఎంతో ఆలోచన చేసే మోదీ నిండు ప్రతి ఒక్కరు మన పరిసరాల వాడాలని ప్రతిజ్ఞ చేసారు. ఆ జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందుబాటులోకి రానున్న యాత్ర సదన్...




జలుమూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ ముఖలింగేశ్వర క్షేత్రంలో గతంలో పదేళ్ల క్రితం 50 లక్షలతో నిర్మించిన యాత్రికులు వసతి గృహం ప్రారంభించినప్పటికీ భక్తులకు ఉపయోగపడకుండా, పర్యాటక శాఖ, దేవాదాయ శాఖ వారు తాళాలు వేసి ఉంచడంతో నిరుపయోగంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన నాయుడుగారి రాజశేఖర్ గతంలో శ్రీకాకుళం జిల్లాలో పనిచేసిన నలుగురు కలెక్టర్లకు వినతిపత్రంలో తెలియజేసిన ఫలితం లేకపోయింది. గత కొద్ది రోజుల క్రితం శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ కు గ్రీవెన్స్ ద్వారా యాత్రి సదన్ మరమ్మత్తులు చేసి భక్తులకు, యాత్రికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేయగా స్పందించిన ఆయన పర్యాటక ,దేవాదాయశాఖ వారికి తక్షణమే యాత్రి సదన్ పునరుద్ధరించమని ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు నాలుగు రోజుల్లో యాత్రా సదన్ ముస్తాబు చేసి భక్తులకు ఉపయోగపడే విధముగా ఏర్పాటు చేశారు. త్వరలో భక్తులకు యాత్ర సదన్ ఉపయోగంలోకి రానుంది. స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధానార్చకులు యునైటెడ్ నేషన్స్ ఎగనిస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు..

## మహిళా ఆరోగ్యమే దేశానికి సౌభాగ్యం

### జిల్లా వైద్య అధికారి హైమావతి



**పరవాడ, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** స్వస్తినారి స్వశక్తి పరివార అభయాన్ భాగంగా ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక పిఎస్సి లో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. హైమావతి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ శిబిరంలో మహిళల గుండె జబ్బులు మధుమేహమ్, నోటి క్యాన్సర్, గర్భశయ క్యాన్సర్, పరీక్షలు ద్వారా తగిన వైద్య చికిత్సలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. డా. దేవి కిషోర్ బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయటం రక్తహీనత కలవారికి చికిత్స అందించనున్నామని అన్నారు.యుక్త వయసు ఉన్న బాలికలకు మెన్సెస్ పీరియడ్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రశాంతి, డా. రంజిత్. డా. శ్రావణ డా.పద్మజ,డా. కనకప్పారావు. డాక్టర్. హారిక, డాక్టర్. ఆర్. జయశ్రీ కరిష్మా, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు అంగనవాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీజీ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ పిలుపు తో బీజేపీవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పలు సేవ కార్యక్రమలు నిర్వహించారు. ఎంపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్, జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పర్యవేక్షించిన డిప్యూటీ ఎండిఓ



**రావికమతం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో గర్నికం గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు ను డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి బుధవారం పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో గర్ణికం లో పారిశుధ్య పనులు అధ్వానమని గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులు ఎందుకు జరగలేదు తెలుసుకునేందుకు పర్యటిస్తున్నామని సీతారామస్వామి తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించినప్పటికీ ఏ కారణం చేత పనులు చేయలేదని పంచాయతీ కార్యదర్శి విజయను ప్రశ్నించారు. పంచాయతీలో శివారు గ్రామం ఉన్నందున ఒకే రోజు అన్ని ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్ట లేకపోతున్నామని కార్యదర్శి విజయ సమాధానం ఇచ్చారు ప్రణాళిక బద్ధంగా వారంలో అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు.

## నూతన ఎస్సైగా కె.మధుసూదనరావు



**పాతపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల నూతన ఎస్సైగా స్వీకరించారు.ఈయన శ్రీకాకుళం సిసిఎస్ పోలీస్ స్టేషన్ నుంచి పాతపట్నం ఎస్ఐగా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మధుసూదనరావు మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ఏఓబి సరిహద్దుపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు, గుట్కా, గంజాయి, జూదం, అక్రమ మద్యం రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన బైరిశెట్టి లావణ్య బదిలీపై వెళ్ళారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదనరావును పోలీస్ సిబ్బంది, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రధాని జన్మదినం పురస్కరించుకొని

## దివ్యాంగులకు చేయూత



**పద్మనాభం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం , గురుదేవా చారిటబుల్ ట్రస్ట్, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చర్ అకాడమీ బిజెపి పద్మనాభం మండలం ఆధ్వర్యంలో స్థానిక గోస్తని హై స్కూల్ ఆవరణలో దివ్యాంగులకు కృత్రిమ అవయవములు, వీల్ చైర్లు, వినికిడి యంత్రములు, చంక కర్రలు ఉపకరణములు, మొదలగునవి పంపిణీ కార్యక్రమం ఆవరణలో జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ వయోవృద్ధులు, దివ్యాంగులు సంక్షేమ శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కె కవిత లబ్ధిదారులకు ఉపకరణములు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ గత 11 సంవత్సరాల పైగా దివ్యాంగుల అభ్యున్నతి కోసము అనేక సంక్షేమ పథకాలను కోట్లాది రూపాయలు విలువగల ఉపకరణములు అందజేస్తున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90 శాతం దివ్యాంగులుగా గుర్తించిన వారి కి, నడవలేక మంచం పట్టిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్, దివ్యాంగులకు 6, 000, పెన్షన్ అందజేస్తున్నాయని అన్నారు వయో వందన, సీనియర్ సిటిజన్ కార్డులు అర్హులైన అందరూ అందుకోవాలని తెలియజేశారు దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ మరియు పద్మనాభం మండల ఇంచార్జ్ రూపాకుల రవికుమార్, మండల బిజెపి అధ్యక్షురాలు టీ నాగమణి, బిజెపి నేతలు మచ్చ సోమేష్, సిరిపురపు వెంకట్రావు, హంస మహేష్, కలింగ పట్టపు అప్పన్న ,చొప్ప కృష్ణ, మరగడ గౌరీ రెడ్డి, ప లా భరత్ కుమార్, కే శ్రీనివాస్,, గురు దేవా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సబిత, సుకన్య, బర్ల బాలాజీ, రెల్లి గణేష్, మరగడ పవన్ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొని 150 దివ్యాంగులకు ఉపకరణములు మరియు సేవలు అందించారు . ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండు గాంధీ జయంతి వరకు పక్షం రోజులపాటు అనేక సేవా కార్యక్రమాలు మండల పరిధిలో నిర్వహిస్తామని రూపాయల రవికుమార్ తెలియజేశారు.

## సిఐటియు మహాసభలకు విద్యుత్ కార్మికుల విరాళం



**అరకులోయ, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** మరో మూడు నెలల తర్వాత నిర్వహించ తలపెట్టిన సిఐటియు అఖిలభారత మహాసభలకు విద్యుత్ కార్మికులు విరాళం ప్రకటించారు.18వ మహాసభల నిర్వహణలో తమ వంతు పాత్రగా విద్యుత్ కార్మికులు అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావుకు బుధవారం విరాళాలు అందజేశారు.డిసెంబర్ 31వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 4వ తేదీ వరకు వరుసగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలకు ఎండపల్లివలస విద్యుత్ కార్మికులు విరాళాలు ప్రకటించి మొదటి స్థానంలో నిలిచారు.విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర రావు తెలిపారు.భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు మహాసభలు దోహద పడనున్నాయన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభలకు విద్యుత్ కార్మికులు విరాళాలు అందజేయడం పట్ల ఉమామహేశ్వరరావు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు,ఆదివాసీ గిరిజన సంఘం, ట్రాన్స్కో కార్మికుల సంఘం నాయకులు కిందంగి. రామారావు,గోపాల్,ఆలీ, చందు,సాహూ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రణబేరి జాత కార్యక్రమంలో స్వాగతం పలుకుతున్న యుటిఎఫ్ నాయకులు



**అనంతగిరి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** జాతాలో భాగంగా... అల్లూరి జిల్లా, ముఖ కేంద్రం అనంతగిరి మండలం, చిలకల గడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధాన ద్వారం వద్ద రాష్ట్ర కమిటీ నాయకులైన రెడ్డి మోహన్ రావు, ఎస్ కిషోర్‌లి, పూర్వ మహిళ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి విజయ గౌరీని అనంతగిరి మండల యుటిఎఫ్ నాయకులు, మరియు జిల్లా కార్యదర్శి పి దేముడు రణభేరి జాతకు స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో... యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డీ మోహన్ రావు మాట్లాడుతూ....ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ రాష్ట్ర నాయకత్వం రణబేరి కార్యక్రమం లో భాగంగా తేది 15-09-2025 నుండి 19-09-2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5 దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమనికి సిద్ధం చేసి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలో సమస్యలపై ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందని ప్రభుత్వం ఏర్పడి15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్యకు చేప్పుకొదగ్గ పరిస్కారం లభించలేదని.మరో వైపు ఉద్యోగ ఉపాధ్యాయు ల పై ప్రభుత్వాది నేతల మాటలో కనిపించే ప్రేమ చేతలో కనిపించటలేదని. 12వ కమీషనర్ రాజీనామ చేసి15నెలలు గడిచిన మరొకరిని నియమించలేదు. ఈ కాలంలో కనీసం ఒక కూడా ఇవ్వలేదని. ఇక వేలాది కోట్లుగా పేరకుపోయిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియదు. రద్దు చేసి మార్చేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. సత్వరమే పరిష్కరించాపోతే తీవ్ర రూపం చేసి ఉద్యమిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల.. యుటిఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యకర మహిళా జీవనమే లక్ష్యం..



శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన జీవన శైలి అవలంబించి సంపూర్ణ ఆరోగ్యం పొందటానికి స్వస్త్ నారీ సశక్తీ పరివార్ అభియాన్ ఎంతో తోడ్పడుతుంది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు.. బుధవారం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ రోజు ఇండోర్ లో ప్రారంభించిన స్వస్తి నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకాన్ని శ్రీకాకుళంలో జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య భారత్ ఆవిష్కరణలో భాగంగా దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు కానుకగా ఇచ్చారని కొనియాడారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జిల్లాలో ఉన్న మహిళలు అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య నిపుణులు నేరుగా ఇళ్లకు వొచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని.. రొమ్ము క్యాన్సర్.. నోటి క్యాన్సర్.. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ .. బిపి.. షుగర్.. హిమోగ్లోబిన్ ఒబిసిటీ వంటి వ్యాధుల నివారణకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు.. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ స్థాపనకు కూటమి ప్రభుత్వం.. నడుము కట్టి పరీక్షలు చేస్తుందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరిసింగరావు ..జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మేరీ కేథరిన్.. శ్రీకాకుళం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు బి. విమల జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఎన్. కళ్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు... వివిధ శాఖల సారధ్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

### కేంద్ర పరిశీలికలు రాహుల్ కురాన



మెలియాపుట్టి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: గిరిజన ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరవడమే ఆది కర్మ యోగి కార్యక్రమ లక్ష్యమని , కేంద్ర పరిశీలికలు రాహుల్ కురాన అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని బందపల్లి గ్రామంలో ఆది కర్మ యోగి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధితో పాటు మౌలిక వసతులు కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది అన్నారు. అందులో భాగంగానే బందపల్లి గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామములో ఇంతవరకు జరిగిన అభివృద్ధి ,చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, గిరిజనులకు అవసరమైన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇంటింటికి వెళ్లి వారికి గిరిజనులకు ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేసి వారికి కావలసిన అభివృద్ధి పనులు గురించి తెలుసుకొని గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాలలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయిన తర్వాత గిరిజన గ్రామాలు లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది అన్నారు.అలాగే పిఎం జన్మన్ యోజన పథకం కింద నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. డిఆర్ డిపో, వాటర్ ట్యాంక్, అంగన్వాడి కేంద్ర భవనాన్ని , రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి చిన్నబాబు, ఏ టి డబ్ల్యు ఓ సూర్యనారాయణ, తాసిల్దార్ బి .పాపారావు, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఆర్డబ్ల్యుఎస్. ఏ ఈ.ఆనంద్,, హౌసింగ్ ఏఈ .గణేష్,ఉపాధి ఏపీఓ రవి, వైద్య అధికారి అలేఖ్య, ఎంఈఓ ఎన్. దేవేంద్రరావు,వెలుగు ఏపిఎం త్రినాధమ్మ, టిడిపి నాయకులు. బైరిసింగి దినకర్, గూడ ఎండయ్య, గ్రామ సర్పంచ్ జయమ్మ, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఉత్సవ్‌లో ప్రజలు భాగస్వామ్యం కావాలి

### - సుందర శ్రీకాకుళం సాధించుకుందాం

### - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ప్రశ్నాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఉత్సవ్ లో ప్రజలు భాగస్వామ్యం కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జెసి ఫార్మన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. నగరంలోని మునిసిపల్ కార్యాలయం నుంచి పోయా 7 రోడ్ నుంచి సూర్య మహల్ వరకు బుధవారం స్వచ్ఛ ఉత్సవ్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్టోబర్ రెండు నుంచి స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు ప్లాస్టిక్ బ్యాగులను, పాలిటీన్ కవర్లను వినియోగించవద్దని గుడ్డ సంచుల వినియోగం ఎంతో మేలు అని చెప్పారు. అందరం కలిసి స్వచ్ఛ ఉత్సవ్ ను విజయవంతం చేసి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబల అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కాలు వల్ల మరుగు లేకుండా పరిశుభ్రం చేయాలని చెప్పారు. సుందర శ్రీకాకుళం నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. మునిసిపల్ కమీషనర్, మున్సిపల్ మెప్మా అధికారులతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 21న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21వ తేదీన ఉదయం 10.30 గంటలకు ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# 562 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టెక్కలి ఉపసంచాలకులు డా. చందక నరసింహులు పర్యవేక్షణలో మండలంలోని చౌదరి కొత్తూరు గ్రామంలో ప్రత్యేకంగా టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశువైద్యాధికారులు డా. లఖినేని కిరణ్ కుమార్ మరియు డా. మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో చౌదరి కొత్తూరు, హరిశ్చంద్రపురం, దంత, వెంకన్నపేట, బడ్డిపేట, చలమయ్యపేట గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొని 562 పశువులకు ఉచిత టీకాలు వేశారు. ఈ సందర్భంగా రైతులకు ఉచిత గాలికుంటు వ్యాధి లక్షణాలను, వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు.

# జలుమూరు ఎంపీడీవోగా చిన్నమ్మడు..



జలుమూరు, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: జలుమూరు ఎంపీడీవో గా బంట్రోతు చిన్నమ్మడు బుధవారము పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈమె సారవకోట సార్ మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేసి ప్రమోషన్లపై ఎంపీడీవో గా జలుమూరు వచ్చారు. ఇంతకు మునుపు ఎంపీడీవో గా కే అప్పలనాయుడు పదవీ విరమణ సందర్భముగా ఇన్చార్జి ఎంపీడీవో గా( డిప్యూటీ ఎంపీడీవో ) ఉమామహేశ్వరరావు పనిచేశారు. ప్రస్తుత ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన బి చిన్నమ్మడుకు ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ప్రసాద్ రావు, ఎంపీడీవో సిబ్బంది, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, ఆర్డబ్ల్యూఈ ఈ చంద్రమౌళి, వ్యవసాయ అధికారి రవికుమార్ తదితరులు పుష్పగుచ్ఛముతో శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం సిబ్బందిపై అసంతృప్తి

### :పిడి బి సుధాకర్



సారవకోట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: మండలం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నుండి గత ఏడాది 2024 ఏప్రిల్ నెల నుండి ఈ ఏడాది మార్చి 2025 వరకు 35 గ్రామపంచాయతీ పరిధిగ్రామాల్లో 28,44,38,290 కోట్లు ఖర్చులతోచేయించిన పనులు పై బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించగా పథక సంచాలకులు బి సుధాకర్ హాజరై ఫీల్డ్ అసిస్టెంట్ నుండి ఏపీవో వరకు సిబ్బంది పనితీరుపై అసంతృప్తి చెంది హెచ్చరించారు పనితీరు మార్చుకోకుంటే ఉద్యోగం విడిచిపెట్టి వెళ్లి పోవాలన్నారు దస్త్రాలు నిర్వహణ నుండి అన్ని విషయాల్లో సిబ్బంది విఫలమైనారని పిడి హెచ్చరించారు 35 పంచాయితీలలో ఈ నిధులు వినియోగించగా కొన్ని రకాల పనులలో తేడాలను సామాజిక తనిఖీ బృందం లోపాలను గుర్తించి నిధులు దుర్వినియోగంపై డిఆర్పీలు చదివి వినిపించారు పనుల వివరాలు చెరువులలో పూడికతీత ఎస్ఎంసి ట్రించ్ ఫారం పాండ్స్ ఉద్యానవన మొక్కలు పెంపకం పశువుల షెడ్లు మరికొన్ని రకాల పనులు చేయించారు ఈ పనులు సామాజిక తనిఖీ బృందం గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో తనిఖీలు విచారణ లు నిర్వహించారు పనులలో జరిగిన అక్రమాలు అవకతవకలపై గుర్తించారు తేడాలున్న పనులకు నిధులు దుర్వినియోగం పై పిడి సుధాకర్ రికవరీకి ఆదేశించారు ఈ నిధులు అటవీ శాఖ పంచాయతీ రాజ్ శాఖ గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ ఈ నిధులు వినియోగించారు ఈ ప్రజావేదికకు పథకం జిల్లా విజిలెన్స్ అధికారి బి లవ రాజు ఏపీడీలు పంచాయతీ రాధా మరియు లోకేష్ డి ఆర్ డి ఏ శ్రీకాకుళం డిపిఎం శ్రీ గౌరీ ఏపీఎం నారాయణరావు ఎస్ ఆర్ పి సూర్యనారాయణటెక్నికల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లు కంప్యూటర్ ఆపరేటర్స్ మండల ఇంజనీరింగ్ అధికారి భార్గవి అటవీశాఖ అధికారులు త్రినాధ నాయుడు అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ అంతరాయం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: రేపు కోటబొమ్మాళి సబ్ స్టేషన్ పరిధిలోని కోటబొమ్మాళి, కొత్తపేట, కిష్టపురం, నీలంపేట, తాటిపర్తి, మహాసాహెబ్‌పేట, పట్టుపురం, చీపుర్లపాడు, అక్కయ్యవలస, జీయన్నపేట, తర్లిపేట, కన్నేవలస, జర్జంగి, కస్తూరిపాడు, దుప్పలపాడు తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ నరసింహ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా మరమత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

# దుర్గ గుడిలో 22 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

## 11 రోజులు 11 దివ్య అలంకారాల్లో అమ్మవారి దర్శనం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 18 ,మేజర్ న్యూస్ :** విశాఖ ఉత్తరం నియోజకవర్గం జీవీఎంసీ 47 వార్డు మధుసూదన్ నగర్ లో వేంచేసి వున్న శ్రీ లక్ష్మి గణపతి సహిత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు మధుసూదన్ నగర గ్రామ అధ్యక్షులు కలిమిరెడ్డి అప్పారావు, ఆలయ కమిటీ చైర్మన్ శీరంశెట్టి శంకర్ చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు వేడుకలు జరుగుతాయిన్నారు. అమ్మవారు 11 రోజులు 11 దివ్య అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. సెప్టెంబర్ 22వ తేదీ తొలి రోజు కలశప్రతిష్ట తో పాటు అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో, రెండో రోజు గాయత్రి దేవి అలకారంలో, మూడో రోజు అన్నపూర్ణ దేవి అలంకారంలో, నాల్గో రోజు కాత్యాయిని దేవి అలంకారంలో, ఐదో రోజు మహాలక్ష్మీ దేవి అలంకారంలో, ఆరో రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో, ఏడో రోజు మహా చండీ దేవి అలంకారంలో, ఎనిమిది రోజు సరస్వతి దేవి అలంకారంలో,తొమ్మిదో రోజు దుర్గా దేవి అలంకారంలో, 10వ రోజు మహిషాసుర మర్ధిని అలంకారంలో, 11వ రోజు రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల పూజలు జరుగుతాయిని చెప్పారు. ప్రరోజు సాయంత్రం ఐదున్నర నుంచి సామూహిక కుంకుమ పూజలు, 26తేదీ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి భక్తుల స్వహస్తాలతో అమ్మ వారికీ జల, పాల, పంచామృతాలతో అభిషేకం జరుగు తుందన్నారు. ఆనంతరం 10 ఉదయం గంటలల నుంచి ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు పూజలు జరుగు తాయిన్నారు. భక్తులు ప్రతీ రోజు అమ్మవారిని దర్శించుకుని, తీర్ధ ప్రసాదం స్వికరించాలన్నారు. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీపపు కాంతులతో అందంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు.



# లోడగలవానిపాలెంలో దుర్గాదేవి నవరాత్రుల ముహూర్త రాట

**ఆనందపురం, సెప్టెంబర్ 18 ,మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ముహూర్తపు రాట ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లోడగల రాజేశ్వరి,రమణ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దుర్గాదేవి నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముందుగా ముహూర్త రాట వేసి ఏర్పాట్లు ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడగల రమణ దంపతులు, బమ్మిడి శ్రీ తారక్, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకటరావు, గొలగాని వెంకట అప్పారావు, లోడగల సురేష్ కుమార్, లోడగల అప్పల నాయుడు, లోడగల సన్యాసిరావు, ముద్దాడ సన్యాసిరావు, అలబోయిన రమణ, గొలగాని సాయి, నమ్మి శ్రీను, పోలిపిల్లి అప్పారావు, బూరి కనకరాజు, అలబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవం

**ఉక్కు నగరం ,సెప్టెంబర్ 18 ,మేజర్ న్యూస్ :** ఉక్కు నగరం లో విరాట్ విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరిగింది . బుధవారం స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ లోనీ శ్రీ విరాట్ విశ్వ కర్మ ఆలయం లో శ్రీ విరాట్ విశ్వ కర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉక్కు జనరల్ ఆసుపత్రి విభాగాది పతి డా. జె. ఎన్ .సారంగి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు, పతాకావిష్కరణ , కలశ స్థాపన , విగ్రహావిష్కరణ , పూజాది కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం త్వరిత గతిన పూర్వ వైభవం పొందాలని ఆకాక్షించారు. ఈ వేడుక సందర్భంగా 4 వేల మంది భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రసాద వితరణ చేశారు. త్రిశక్తి భజన మండలి వారిచే భక్తి గీతాలాపన జరిగింది . ఇంకా ఈ కార్యక్రమం లో ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. ఆదినారాయణ ,ఐ. ఎన్ టి యూ. సి నాయకులు నీరుకొండ రామచంద్ర రావు ,సి.ఐ.టి.యూ నాయకులు పుల్లా



రావు , పూజా కమిటీ ప్రతినిధి ఎం. శ్రీనివాసు తో పాటు పలువురు పాల్గొన్నారు

# బాల బాలికలకు వీఏంఆర్డీఏ శిక్షణ

**మేజర్ న్యూస్, విశాఖపట్నం:** ఔత్సాహకులైన బాల బాలికలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడానికి విఎంఆర్ డిఏ శ్రీకారం చుట్టింది. ఇందుకు ఈనెల 21వ తేదీ నుంచి ప్రతి ఆదివారం వీ ఎమ్ ఆర్ డి ఏ బాలల ప్రాంగణం వేదిక కానుంది. ఈ శిక్షణ కార్యక్రమాల వివరాలను విఎంఆర్డిఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, మెట్రో పాలిటిన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ ఒక ప్రకటనలో విడుదల చేశారు. విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించడం, పబ్లిక్ స్పీకింగ్, ఓరియంటేషన్ ఆన్ మ్యూజిక్, డ్రాయింగ్ అండ్ పెయిం టింగ్స్, సైన్స్ రిలేటెడ్ టాపిక్స్, స్టోరీ టెల్లింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్విజ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోడింగ్, స్కిల్స్ రిక్వర్డ్ ఫర్ చిల్డ్రన్ ఇన్ 21 సెంచరీ, కాలిగ్రఫీ, హౌ టు ఎంజాయ్ మాథ్స్, వర్క్ షాప్ ఆన్ యాక్టింగ్, టెన్త్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, కార్టూన్ తదితర విభాగాల్లో విద్యా ర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఆసక్తి గల బాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

# 26న 3వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 18 ,మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలోని వివిధ వాణిజ్య సముదాయములలో ఖాళీగా వున్న షాపు రూములు మరియు కళ్యాణమండపము నకు సెప్టెంబరు 26న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.3వ జోన్ పరిధిలో ఖాళీగా వున్న షాపు రూములు మరియు కళ్యాణమండపము నకు 3 సంవత్సరముల కాలమునకు గుత్తకి ఇచ్చుటకు ఈ నెల 26న జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించ బడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# అండర్ 14 బేస్బాల్ సెలక్షన్స్



తగరపువలస సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :ఈ నెల 19న అండర్ 14బేస్ బాల్ సెలక్షన్స్ జరగనున్నట్టు కేథరిన్ విద్యా సంస్థల అధినేత అలీవర్ రాయి ప్రకటించారు. స్థానిక భీముని పట్నం మున్సిపల్ స్టేడియం వేదికగా ఈ సెలెక్షన్స్ జరగనున్నాయి. బాల బాలికలు ఇరువురు ఈ పోటీలలో పాల్గొన వచ్చని తెలియచేసారు.అన్ని పాఠశాల ల నుండి బాలబాలికలు పాల్గొని వారి ప్రతిభను చాటుకోవాలని తెలియచేసారు.

## ఉద్యోగులు ఉపాధ్యాయులకు పాత బకాయిలు చెల్లించాలి



**ఆనందపురం,సెప్టెంబర్ 18 ,మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మరి ముఖ్యంగా సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి డి ఏ ఏరియాస్ ఈ ఎల్ ఎస్ పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెరుగైన పిఆర్సి తో పాటు పాత బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఉపాధ్యాయుల్లో నిరాశ కలిగిందని ఉద్యోగులు న్యాయబద్ధమైన హక్కులను వాయిదా వేయడం తగదని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అన్ని బకాయిలు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .కేశవరావు డిమాండ్ చేశారు.

## తాళ్లవలస రూరల్ పీడర్ పరిధిలో ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

**తగరపువలస సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** తాళ్లవలస 33/11కేవి సబ్ స్టేషన్ పరిధిలో 11కేవి రూరల్ పిడర్ పై 19-09-2025 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తాళ్లవలస, రాయణపేట, ఎరుసు పేట, లెజెండ్ లేఔట్, ఓనుము పేట, మహిత లేఔట్, హాసిని లేఔట్, హార్మోనే లేఔట్ మరియు ఇతర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది. అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ జోన్ 3,విశాఖపట్నం బి. సింహాచలం నాయుడు తెలిపారు.

# 87 వార్డు లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కూర్మన్నపాలెం, గాజువాక సెప్టెంబర్ 17 :** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి విశ్వ బ్రాహ్మణ వీధిలో కమ్యూనిటీ హాల్లో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కులవృత్తులకే ఆరాధ్య దైవాన్ని విరాట విష్కర్మ ఆహార ప్రధాతగా అభివందించబడ్డాడు. పురుష సూక్తం లో విరాట్ పురుషుడిగా కీర్తి పొందాడు. సకల వేదాల ప్రకారం విశ్వకర్మ సృష్టికర్త.విరాట్ విశ్వకర్మ పంచముఖాల నుండి మనం ఉద్భవించారు వేరే లోక నిర్మాణ కర్తలని భూలోకంతో సహా అన్ని లోకాలను తమ కళా నైపుణ్యంతో నిర్మించాలని ప్రతీదిలోక నిర్మాణ కర్తలని భూలోకంతో సహా అన్ని లోకాలను తమ కళా



నైపుణ్యంతో నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బోడ్డా గోవిందా ,ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, దాకా సత్తిబాబు, మరియు కణితి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు యూత్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మహిళల ఆరోగ్య భద్రతే దేశ భద్రత - ముఖ్యమంత్రి చంద్రబాబు




విశాఖ సిటీ, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్: ప్రధాని వర్చువల్ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ స్వస్థ్ నారీ–సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రయోజన కారని తెలిపారు. మహిళల ఆరోగ్య భద్రతే దేశ భద్రతగా వర్ణించారు. 2047 నాటికి సుస్థిరమైన భారత్ ను తీర్చిదిద్దేలా ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కొనియాడారు. సరైన సమయంలో, సరైన నాయకుడు ప్రధాని మోదీయేనని చెప్పారు. మరో ఏడాదిలో దేశ ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుతుందన్నారు. 2038 నాటికి రెండో స్థానానికి, 2047 నాటికి భారత్ నెంబర్ 1 స్థానానికి ఎదుగుతుంది. పేదరికం లేని సమాజం నిర్మాణానికే ప్రధాని వికసిత్ భారత్ రూపొందించారు. 75 ఏళ్లుగా జరగని అభివృద్ధి ప్రస్తుత సమయంలో జరుగుతోంది. ప్రతీ ఇంటికీ బెస్ట్ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని వివరించారు.జీఎస్టీ సంస్కరణలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయి. జీఎస్టీ సంస్కరణల వల్ల వచ్చే ప్రయోజనాలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. భారత్ లో తయారైన వస్తువులే కొనుగోలు చేయాలని బాబు పిలుపిచ్చారు.ఆరోగ్య వంతమైన మహిళలే కుటుంబానికి పునాది ఆ లక్ష్యంతోనే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వెల్తీ హెల్తీ హ్యాపీ సొసైటీగా ఆంధ్రప్రదేశ్ మారాలన్నదే తన లక్ష్యం అని సిఎం పేర్కొన్నారు.టెక్నాలజీ హబ్‌గా అత్యుత్తమ నగరంగా విశాఖ కాబోతుందన్నారు.త్వరలోనే గూగుల్ లాంటి సంస్థలు విశాఖకు వస్తున్నాయి.వైద్య నిపుణులు సూచించినట్లు చక్కెర, నూనె, ఉప్పు తగ్గించుకోవాలన్నారు.ఒక్కోవ్యక్తి 750 మిల్లీ లీటర్ల లీటరు నూనె ,300 గ్రాముల చక్కెర, 150 గ్రాముల సాల్ట్ వినియోగిస్తే ఆరోగ్యంగా ఉంటారు. ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ కార్డు ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ రూ.2.5 లక్షల భీమా అందిస్తున్నాం. పేద వాళ్లందరికీ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స లభిస్తుంది. సంజీవని ద్వారా టెక్నాలజీ వినియోగించి వైద్య సేవలు అందించేలా పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయ్యింది. ఐదు కోట్ల మందికి ఆరోగ్య రికార్డులు తయారు చేస్తున్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందని చంద్రబాబు తెలిపారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేలా స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నాం.డ్వాక్రా, మెప్మా సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. కార్పోరేట్ సెక్టార్ లో కూడా లేనట్టుగా తీసుకున్న అప్పులను తిరిగి కడుతున్నది డ్వాక్రా సంఘాలే అన్నారు. లక్ష మందిని లక్షాధికారులుగా చేసే కార్యక్రమం చేపడతాం.ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లతో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

మేజర్ న్యూస్, విశాఖపట్నం: వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు జీవీఎంసీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, వ్యయ పరిశీలకులు సి.వాసుదేవరెడ్డి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీ లోని వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజ హిందువులు ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారుడే విశ్వకర్మ అని, ఆయన ప్రపంచ సృష్టికర్తగా కీర్తింపబడ్డాడని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు పరిపాలించిన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనంతో పాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశారని, ఆయనను దివ్య వర్ధంగి అని కూడా పిలుస్తారని అదనపు కమిషనర్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# భగవాన్ విశ్వకర్మ ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవాలు



మధురవాడ: మేజర్ న్యూస్: సెప్టెంబర్ 17: గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ వార్డు మారిక వలస చైతన్య టెక్నో పాఠశాల దరి భగవాన్ విశ్వకర్మ ఆలయంలో శ్రీ స్వామివారి జయంతి ఉత్సవాలు మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి.బుధవారం ఉదయం 6గంటల నుండి విఘ్నేశ్వర పూజ, విశ్వకర్మ పూజ, అభిషేకాలు, దంపతులచే సామూహిక విశ్వకర్మ వ్రతాలు వైభవంగా జరిపించబడ్డాయి. మరలా మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ పరమాత్మ విశ్వకర్మ భగవానుని హెూమం, సహస్రనామార్చన, మహా నివేదనం, మంగళహారతి, మహా మంత్రపుష్పం తదుపరి విశ్వకర్మ యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. జయాది హెూమం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనంతో సింహతళాట సన్మానితులు లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆచార్యత్వం, మనుశాస్త్ర విధానములో శ్రీ స్వామివారి యజ్ఞ పూజా మహోత్సవాలు పరిపూర్ణమయ్యాయి. అనంతరం బహిరంగ సభ, అన్నప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిళ్ళా నర్సింగరావు, దాసరి శ్రీనివాస్, మన్యాల సోంబాబు, చెట్టిపల్లి గోపి, జనసేన సీనియర్ నాయకులు శాఖరి శ్రీనివాస్, వైసీపీ సీనియర్ నాయకులు పోతిన శ్రీనివాసరావు. అతిథిలుగా ఏపీ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ శివకోటి శ్రీనివాసరావు విచ్చేసి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే మధురవాడ విశ్వకర్మ సంఘం స్టీరింగ్ సభ్యులు కురుమోజు గోవిందరావు, కొమ్మోజి చిన్నగోలి సతీష్,కేశనకుర్తి కృష్ణాచారి, కలిగిట్ల సత్యనారాయణ, తాళాబత్తుల సత్తిబాబు,రామోజి పాండురంగ,వేముల ఈశ్వరరావు,మండా రమేష్,శంబాన గౌరి, కొత్తల శ్రీనువాస్ రావు, కేశనకుర్తి అప్పలాచారి, రాయవలస అప్పలాచారి, తాడివాడ సత్తిబాబు, ఆవుపాటి శ్రీను, దమ్ము రాజు. సింహాద్రి రాజేష్ సమిష్టిగా కలిసి కార్యక్రమం జయప్రదం చేసారు. గౌరవ అధితులుగా హాజరైన శ్రీ భగవాన్ విశ్వకర్మ యజ్ఞాది మహోత్సవాలు విశ్వకర్మ సంఘం చైర్మన్ బ్రహ్మశ్రీ గెడిజాల పార్వతీశం,వైస్ చైర్మన్ బ్రహ్మశ్రీ శ్రీమంతుల వీరాచారి సూచనలతో విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహింపబడ్డాయి.




# పోర్ట్‌లో స్వచ్ఛత పఖ్వాడ

మేజర్ న్యూస్, విశాఖపట్నం

2024–25 సంవత్సరానికి స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్స్‌లో దేశంలో నంబర్ 1 పోర్ట్ గా నిలిచిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ , స్వచ్ఛ భారత మిషన్ లో భాగంగా, కేంద్ర నౌక జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, ఈ సంవత్సరం "స్వచ్ఛోత్సవ్" అనే థీమ్‌తో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు స్వచ్ఛత పఖ్వాడ 2025 ను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సంభమూర్తి ఆడిటోరియం, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ (ఏ ఓ బీ) లో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ దుర్గేష్ కుమార్ దుబే, ఉపాధ్యక్షుడు, పోర్ట్ అన్ని విభాగాధిపతులు మరియు ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, ఏ ఓ బీ పరిసరాలలో ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, వ్యర్థాల సరైన నిర్వహణ, పరిశుభ్రమైన పని వాతావరణం పై దృష్టి సారిస్తూ, ఉద్యోగులు, వాటాదారులు, స్థానిక ప్రజలలో పరిశుభ్రత అలవాట్లను పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు . ఏఓబి బర్తులు, మరియు ఇతర పని ప్రదేశాలలో అధికారులూ, సిబ్బందీ చురుకుగా పాల్గొన్నారు. అదేవిధంగా, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి, చిన్ననాటి నుంచే పరిశుభ్రత అలవాట్లను అలవరచేలా ప్రోత్సహిస్తున్నారు. స్వచ్ఛత పఖ్వాడ లో భాగంగా, సిబ్బంది, ప్రజా పరిష్కారాలు మరియు పెన్షన్స్ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన పెండెన్సీ లేఖల నివారణ ప్రత్యేక కార్యక్రమంలో కూడా పోర్ట్ కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోంది. ఇందులో, ఎంపీలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల నుండి వచ్చిన లేఖల పరిష్కారం, అంతర మంత్రిత్వ శాఖ రిఫరెన్స్‌లు, పార్లమెంటరీ హామీలు, ఆర్థిక అభ్యర్థనలు/అపీల్స్, పాత రికార్డుల తొలగింపు, కార్యాలయ స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించడం, స్క్రాప్ డిస్పోజల్ (దాని విలువతో సహా) తదితర అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తోంది.



# జీవీఎంసీ 2వ వార్డు లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



తగరపువలస సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ : భీమునిపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బుధవారం తగరపువలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 2 వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి నాయుడు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే మన ఆరోగ్యం గురించి ఆలోచించి ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కావున పిల్లలు.మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు, మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, ఆశావర్కర్లు హాజరయ్యారు.